ప్రకటనల కోసం
సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

ఆదివారం 24.08.2025 | సంపుటి :12 సంచిక : 36 | పేజీలు :12 వెల : రూ. 4/-

RNI NO.TELTEL / 2013 /50370

సామాన్యుని స్వరం
జనంసాక్షి tv
JANAMSAKSHI TV

హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

### అమిత్‌షాకు జస్టిస్ సుదర్శన్ రెడ్డి సూటి ప్రశ్న



# సుప్రీం తీర్పు నా వ్యక్తిగతం ఎట్లయితది?




## ఆ 40 పేజీలను చదివితే అమిత్‌షాకు అసలు విషయం బోధపడేది

- ప్రత్యర్థులను విమర్శించబోనని నేను ముందే ప్రకటించాను
- డిబెట్‌లో డీసెన్సీ ఉండాలి..
- ఈ అంశంపై నేరుగా చర్చకు దిగాలనుకోవడం లేదు
- ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి స్పష్టీకరణ

### ఉపరాష్ట్రపతి ఎన్నిక రెండు సిద్ధాంతాల మధ్య పోటీ.. వ్యక్తుల మధ్య కాదు

**న్యూఢిల్లీ, ఆగస్ట్23 (జనంసాక్షి) :** సుప్రీం కోర్టు జడ్జిగా ఇచ్చిన తీర్పులను వ్యక్తిగతంగా కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్‌షా ఆపాదించడంపై ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. సుప్రీం కోర్టు జడ్జిగా ఇచ్చిన తీర్పు వ్యక్తిగత హెూదాను కలిపి మాట్లాడటం పట్ల కనీస మర్యాద కాదన్నారు. డిబెట్‌లో డీసెన్సీ ఉండాలన్నారు. ప్రత్యర్థులపై తాను వ్యక్తిగత విమర్శలు చేయబోనని ముందే ప్రకటించానని ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి గుర్తుచేశారు. ఉపరాష్ట్రపతి ఎన్నికలను రెండు వ్యక్తుల మధ్య పోటీగా చూడరాదని, రెండు సిద్ధాంతాల మధ్య పోటీగానే చూడాలని సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. దేశ ప్రజాస్వామ్యంలో లోటు కనిపిస్తోందని, రాజ్యాంగం కూడా సవాళ్లు ఎదుర్కొంటోందని చెప్పారు. శుక్రవారం కేరళలో జరిగిన ఓ కార్యక్రమం సందర్భంగా అమిత్ షా చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో జస్టిస్ సుదర్శన్ రెడ్డి శనివారం న్యూఢిల్లీలో స్పందించారు. 'కేంద్ర హెూంమంత్రితో ఈ విషయంపై నేరుగా చర్చకు దిగాలని అనుకోవడం లేదు. గతంలో



ఆ తీర్పు నేనే రాశా. కానీ, అది నా తీర్పు కాదు, సుప్రీం కోర్టుది. 40 పేజీల ఆ తీర్పును అమిత్ షా చదవాలని ఆశిస్తున్నా. ఒకవేళ అది చదివి ఉంటే ఆ వ్యాఖ్యలు చేసి ఉండేవారు కాదు" అని జస్టిస్ పేర్కొన్నారు. ఇంతకుమించి దీనిపై చర్చ చేయదలచుకోలేదన్నారు. ప్రత్యర్థులనుగానీ, ఏ రాజకీయ పార్టీని తాను విమర్శించబోనని ముందే ప్రకటించినట్టు ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా విపక్షాలు ఎంపిక చేయడాన్ని గౌరవంగా భావిస్తున్నానని చెప్పిన జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి అన్నారు.

**కులగణన అవసరం : జస్టిస్ బీఎస్ రెడ్డి**

సామాజిక ఆర్థిక విధానాల రూపకల్పన కోసం కులగణన చేపట్టాల్సిన అవసరం ఉందని ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి తెలిపారు. రాజ్యాంగ వ్యవస్థలను తిరిగి గాడిలో పెట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఉపరాష్ట్రపతి ఎన్నిక అనేది ఇద్దరి అభ్యర్థుల మధ్య పోటీ కాదని,

మిగతా 2లో..



### బీఎస్ రెడ్డి విస్తృత ప్రచారం

ఇప్పటికే అరవైశాతంపైగా ఓటర్లు మద్దతు తెలిపిన ఇండియా కూటమి తరపున ఉపరాష్ట్రపతి ఎన్నిక బరిలో నిలిచిన జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని దేశవ్యాప్తంగా మేధావులు, విద్యావంతులు స్వాగతిస్తున్న విషయం విదితమే. ఈ నేపథ్యంలో తనను ఎన్నుకోవాలని అన్నిపార్టీల ఎంపీలను వినమ్రంగా విన్నవించిన ఆయన.. విస్తృత ప్రచారం చేపట్టనున్నారు. అందులో భాగంగా నేడు చెన్నై, రేపు లక్నోలో ఆయన పర్యటించనున్నారు. చెన్నైలో సీఎం ఎంకె స్టాలిన్ ఆధ్వర్యంలో డీఎంకె ఎంపీలతో భేటీ కానున్నారు. ఉపరాష్ట్రపతి ఎన్నికలో మద్దతు కోరనున్నారు. లక్నో పర్యటనలో సమాజ్‌వాది పార్టీ ఎంపీలు, ఇతర ప్రతిపక్ష నేతలతో సమావేశం కానున్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం తనను ఎన్నుకోవాలని దేశప్రజల తరపున రాజ్యసభ, లోక్‌సభ సభ్యులను కోరనున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ ఎంపీలు డా. మల్లురవి, డా. సయ్యద్ నజీర్ హుస్సేన్ తదితరులు పాల్గొననున్నారు.

# బీసీలకు 42% టికెట్లు

## స్థానిక ఎన్నికల్లో పార్టీ పరంగా అందించాలని కాంగ్రెస్ కీలక నిర్ణయం



### అంతకుముందే నామినేటెడ్ పదవుల భర్తీ

- సీఎం రేవంత్‌తో పీసీసీ కోర్ కమిటీ భేటీలో నిర్ణయం
- జస్టిస్ సుదర్శన్ రెడ్డి రాజ్యాంగ పరిరక్షణ,పౌర హక్కులను కాపాడటానికై పని చేశారు : సీఎం రేవంత్
- ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఆయన ఎంపిక పట్ల ఖర్గే,సోనియా,రాహుల్‌లకు కృతజ్ఞతలు తెలిపిన సీఎం

**ఈ అంశంపై భట్టి, ఉత్తమ్, శ్రీధర్‌బాబు, పొన్నం, సీతక్కలతో న్యాయసలహా సంప్రదింపుల కమిటీ ఏర్పాటు**

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణలోస్థానిక సంస్థల ఎన్నికల విషయంలో కాంగ్రెస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. హైకోర్టు తీర్పు నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించిన నేతలు.. పార్టీపరంగా బీసీలకు 42 శాతం టికెట్లు ఇవ్వాలని నిర్ణయించారు. ఇవాళ సాయంత్రం గాంధీ భవన్‌లో నిర్వహించిన కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో పలు అంశాలపై నేతలు చర్చించారు.ఏఐసీసీ పిలుపు మేరకు ఓట్ చోరీ, గద్దీ ఛోడ్ ఉద్యమం చేపట్టాలని నిర్ణయించారు.యూరి యా కొరతపై భారత రాష్ట్ర సమితి, భాజపా చేస్తున్న రాజకీయాలు కూడా నేతల మధ్య చర్చకు వచ్చినట్టు సమాచారం. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి, సురేఖ, పొంగులేటి, సీనియర్ నేతలు వీహెచ్, జానారెడ్డి

మిగతా 2లో..

## అధికార లాంఛనాలతో సురవరం అంత్యక్రియలు

**అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం**

**హైదరాబాద్,ఆగస్ట్23(జనంసాక్షి):** సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి అంత్యక్రియలు అధికారిక లాంఛనాలతో జరపాలని సిఎం రేవంత్ అధికారులను ఆదేశించారు. వెంటనే ఈ ఆదేశాలను అమలు చేయాలని దానికి సంబంధించిన ఏర్పాట్లు- చేయాలని సిఎస్‌ను సిఎం రేవంత్ ఆదేశించారు.

మిగతా 2లో..



## సిరిసిల్ల నేత కార్మికులను ఆదుకోండి

**రూ.35.48 కోట్ల బ్యాక్ బిల్లింగ్ బకాయిలు మాఫీ చేయండి**

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు కేటీఆర్ లేఖ**



**హైదరాబాద్(జనంసాక్షి):** సిరిసిల్లలోని పవర్ లూమ్ కార్మికులు ఎదుర్కొంటున్న తీవ్ర ఆర్థిక సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. పవర్ లూమ్ కార్మికులపై పడుతున్న రూ.35.48 కోట్ల బ్యాక్ బిల్లింగ్ బకాయిలను మాఫీ చేసి, వారికి రావాల్సిన రూ.101.77 కోట్ల విద్యుత్ సబ్సిడీని వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు లేఖ రాశారు. సిరిసిల్ల ప్రాంతం పవర్ లూమ్ పరిశ్రమకు ప్రసిద్ధి చెందిందని, ఇక్కడ సుమారు 25 వేల పవర్ లూమ్‌లు నడుస్తున్నాయని లేఖలో కేటీ-ఆర్ వివరించారు. మారిన మార్కెట్ పరిస్థితులతో బతకలేక ఆత్మహత్యలే శరణ్యం అనుకున్న సిరిసిల్ల నేతన్నల తలరాత మార్చేందుకు తమ హయాంలో బతుకమ్మ చీరల పథకం తీసుకొచ్చామన్నారు. బతుకమ్మ చీరల ఆర్డర్ తో సిరిసిల్ల నేతన్నలకు చేతినిండా

మిగతా 2లో..

## తక్షణం యూరియా సరఫరా చేయండి

**ఆర్ఎఫ్‌సిఎల్ సీఈఓ అలోక్ సింగాల్‌కు తుమ్మల వినతి**

**హైదరాబాద్(జనంసాక్షి):** రాష్ట్రానికి ఆర్ఎఫ్‌సిఎల్ నుండి రావలసిన యూరియా కోటాలో ఇంకా 62,473 మెట్రిక్ టన్నులు అందలేదని ఎండీ దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రానికి సరఫరా ఆలస్యమవ్వడంతో రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారని తెలిపారు.

మిగతా 2లో..





**బ్యాట్ దొంగతనం కోసం వెళ్లి..**

## అడ్డుకున్న బాలికను చంపేశాడు

- కూకట్‌పల్లి సహస్ర హత్యకేసులో వివరాలు వెల్లడించిన సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి
- కూకట్‌పల్లి పీఎస్ వద్ద సహస్ర తల్లిదండ్రుల ఆందోళన
- హంతక బాలుడిని ఉరితీయాలని డిమాండ్

**శేరిలింగంపల్లి/కూకట్‌పల్లి(జనంసాక్షి):** ఓటీటీలో క్రైమ్ వెబ్ సిరీస్‌లు చూసి.. పక్కాగా ప్లాన్ చేసి.. ఎనిమిదేండ్ల సహస్రను పదో తరగతి విద్యార్థి అత్యంత దారుణంగా కత్తితో పొడిచి చంపిన సంగతి తెలిసిందే. ఒక్క బ్యాట్ కోసమే ఆ బాలికను చంపినట్లు నిందితుడు పోలీసుల విచారణలో అంగీకరిం చినట్లు- సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి ఇవాళ వెల్లడించారు. అయితే సహస్ర హత్యకు కారణమైన

మిగతా 2లో..

## హాస్టల్ స్టూడెంట్స్‌పై విష ప్రయోగం

- భూపాలపల్లిలో దారుణం
- ఉపాధ్యాయుల మధ్య ఘర్షణే కారణం
- ఆసుపత్రి పాలైన 11 మంది విద్యార్థులు
- పరిస్థితిని సమీక్షించిన ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ



12లో..

# హైడ్రా రాకతో తగ్గిన ఆక్రమణలు

**దేశంలో ఎక్కడా ఇలాంటి సంస్థ లేదు: హైడ్రా కమిషనర్ రంగనాథ్**

**నాలాలను రక్షించడంతో పాటు కబ్జాలను తొలగిస్తున్నామని వెల్లడి**



**హైదరాబాద్(జనంసాక్షి):** హైదరాబాద్‌లో వరదలు, మురుగునీటి సమస్యలు, చెరువుల కబ్జాలు, పర్యావరణ సమస్యలు వంటి క్లిష్ట అంశాల పరిష్కారానికి ఒక ప్రత్యేక సంస్థ అవసరమని భావించిన ప్రభుత్వం, గత ఏడాది జూలైలో హైడ్రా అనే ప్రత్యేక సంస్థను ఏర్పాటు- చేసింది. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ మీట్ ద ప్రెస్ కార్యక్రమంలో మాట్లాడుతూ సంస్థ పనితీరు, భవిష్యత్ దిశపై కీలక వ్యాఖ్యలు చేశారు. హైడ్రా లాంటి సంస్థ దేశంలో

మిగతా 2లో..

## ధర్మస్థల వ్యవహారం అంతా ఉత్తిదే

- అబద్ధాలు చెప్పి, ప్రజలను తప్పుదోవ పట్టించాడు
- 'ధర్మస్థల' కేసులో ముసుగు వ్యక్తి భీమాను అరెస్టు చేసిన సిట్ అధికారులు



**బెంగళూరు(జనంసాక్షి):** ధర్మస్థలవ్యవహారం అంతా తూచ్.. అన్నట్లుగా తయరయ్యింది. కర్ణాటకలోని ప్రసి ద్ధ పుణ్యక్షేత్రం ధర్మస్థల సామూహిక మృతదేహాలు ఖననం కేసు కీలక మలుపు తిరిగింది. వందలాది మృ తదేహాలను స్వయంగా తన చేత్తోనే ఖననం చేశానని ఫిర్యాదు చేసిన మాస్క్ మ్యాన్ భీమా అసలు రంగు బయటపడింది. పారిశుద్ధ్య కార్మికుడు ఇన్నాళ్లూ చేసిన ఆరోపణలు బూటకమేనని సిట్ అధికారుల

మిగతా 2లో..

# ఏడాదికి 50 రాకెట్లు ప్రయోగించాలి

- ఆ దిశగా ప్రణాళికలు రూపొందించాలి
- శాస్త్రవేత్తలకు సూచించిన ప్రధాని మోదీ
- విపక్ష నేతల్లో అత్యధికులు అవినీతిపరులేనని వెల్లడి



**న్యూఢిల్లీ(జనంసాక్షి):** అంతరిక్ష రంగంలో వరుస విజయాలు భారత్‌కు అలవాటుగా మారాయని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. రెండేళ్ల క్రితం చంద్రుడి దక్షిణ ధ్రువంపై కాలు మోపిన తొలి దేశంగా భారత్ చరిత్ర సృష్టించిందన్నారు. 2040లో భారత్ సొంతంగా చేపట్టే అంతరిక్ష యాత్రలో భారత వ్యోమగామి చంద్రుడిపై అడుగుపెట్టి త్రివర్ణ పతకాన్ని ఎగురవేసి వికసిత్ భారత్ ఖ్యాతిని చాటుతారని మోదీ పునరుద్ఘాటించారు. భవిష్యత్తులో ఏడాదికి 50 రాకెట్లను ప్రయోగించే స్థితికి మనం చేరుకోగలమా అని ఆయన అంతరిక్ష శాస్త్రవేత్తలను ప్రశ్నించారు. భవిష్యత్తులో ఆవిధంగా చర్యలు తీసుకోవడానికి ప్రణాళికలు రచించాలని కోరారు. జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా మోదీ ప్రసంగిస్తూ.. ఈ వ్యాఖ్యలు చేశారు. మానవాళి భవిష్యత్తును ప్రకాశవంతం చేసే రహస్యాలను ఛేదించడానికి మరింత లోతైన అంతరిక్ష పరిశోధనలకు సిద్ధం కావాలని భారత శాస్త్రవేత్తలకు ప్రధాని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో భారత్ చేపట్టనున్న అంతరిక్ష పరిశోధనల కోసం, భవిష్యత్ మిషన్ల కోసం

మిగతా 9లో..

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
24.08.2025

# అధికార లాంఛనాలతో సురవరం అంత్యక్రియలు

అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న సురవరం సుధాకర్ రెడ్డి గచ్చిబౌలి కేర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి కన్నుమూసిన విషయం తెలిసిందే. నేడు మధ్యాహ్నం సురవరం భౌతికకాయానికి అధికారం లాంఛనాలతో గౌరవ సూచకంగా అధికారులు నివాళ్లు అర్పించనున్నారు. ఈ కార్యక్రమానికి సిఎం రేవంత్‌రెడ్డితో పాటు– మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయయుడు, వివిధ పార్టీల నాయకులు హాజరయ్యే అవకాశం ఉందని తెలిసింది.


తెలంగాణ ప్రభుత్వము
జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూసేకరణ)
యూనిట్–I, నాగర్‌కర్నూల్ జిల్లా
గెజిట్ నెం.116/2025
సంఖ్య.జి2/309/2025 తేది: 06-08-2025

భూసేకరణ, పునరావాస, పునఃస్తాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 19(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్తాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 25 ప్రకారము

ఫారం –VII
(Declaration) రూఢీ ప్రకటన

నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలములోని తోటపల్లి గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన ఎ.4.07 1/2 గుంటలు భూమి మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకం క్రింద ప్రజా ప్రయోజనార్థం అనగా డిస్ట్రిబ్యూటరి కెనాల్–61 (MIR-2) నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ॥లు 4.07 1/2 గు॥ భూమి డిస్ట్రిబ్యూటరి కెనాల్–61 (MIR-2) నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను రూఢీ ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

షెడ్యూల్
గ్రామము:తోటపల్లి మండలం:కల్వకుర్తి జిల్లా:నాగర్‌కర్నూల్


| క్ర.స. | సర్వే నెం. / ఎస్‌డి నెం. | పట్టా/ ఇనాం etc., | భూ వర్గీకరణ మెట్ట/ ఆరుతడి/ తరి | భూ సేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణం ఎ. గుంటలు | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల యితర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు | | నిర్మాణములు | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 352 | పట్టా | మెట్ట | 0.22 | పోతుగంటి నరేందర్ తండ్రి బందిగయ్య (0.15) పోతుగంటి కృష్ణయ్య తండ్రి ఎర్రయ్య (0.02) జంగం శివ తండ్రి ప్రభు (0.01) ఉంద్యాల పావని రెడ్డి భర్త శివరెడ్డి (0.01) రోడ్డు (0.03) ఏదుదొడ్ల శైలజ భర్త తిరుపతి రెడ్డి పోతుగంటి హన్మంతు [illegible] | [illegible] | 355 | [illegible] | 351 | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 2 | 351 | పట్టా | మెట్ట | 1.11 | [illegible] | [illegible] | 350 | [illegible] | 352 | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 3 | 350 | పట్టా | మెట్ట | 0.25 | [illegible] | [illegible] | 349 | [illegible] | 348 | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 4 | 348 | పట్టా | మెట్ట | 0.01 | [illegible] | [illegible] | 346 | 349 | 347 | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 5 | 347 | పట్టా | మెట్ట | 0.16 | [illegible] | [illegible] | 346 | 348 | 340 | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 6 | 340 | పట్టా | మెట్ట | 0.33 | [illegible] | [illegible] | 345 | 347 | 339 | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 7 | 339 | పట్టా | మెట్ట | [illegible] | [illegible] | [illegible] | 338 | 340 | 155 | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| | మొత్తం | | | 4.07 1/2 | | | | | | | | | |

[illegible]

DIPR RO.No.514/LA/PP/Advt/Pub/2025-26


## అమిత్ షాకు జస్టిస్ సుదర్శన్ రెడ్డి సూటిప్రశ్న

# సుప్రీం తీర్పు.. నా వ్యక్తిగతం ఎట్లయితది..?



రెండు భావజాలాల మధ్య పోటీ అని స్పష్టంచేశారు. ప్రజాస్వామ్యం అంటే పరస్పర చర్చ మాత్రమేగానీ, వ్యక్తులు, వారి ఆలోచనల మధ్య సంఘర్షణ కాదన్నారు. జాతీయ అంశాలపై గతంలో అధికార, విపక్ష పార్టీలు సమన్వయం చేసుకునేవని, దురదృష్టవశాత్తు ఇప్పుడది కనిపించడం లేదని చెప్పారు. పార్లమెంటు కార్యకలాపాలకు సభ్యులు అప్పుడప్పుడు అంతరాయం కలిగించడం కూడా ఒక విధమైన నిరసన మాత్రమే నని, అయితే ప్రజాస్వామ్య పక్రియలో అది అంతర్భాగంగా మాత్రం మారకూడదన్నారు. ఒకప్పుడు లోటు, ఆర్థిక వ్యవస్థ గురించి చర్చ జరిగేదికానీ.. ఇప్పుడు మాత్రం ప్రజాస్వామ్యంలో లోటు గురించి మాట్లాడుకుంటున్నామని వివరించారు. 'భారత్ ప్రజాస్వామ్య దేశం కాదని అనడం లేదు. ఇప్పటికీ మనది రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్యమే. అయితే, ప్రస్తుతం అది ఒత్తిడికి గురవుతోందని భావిస్తున్నా' అని జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

# బీసీలకు 42% టికెట్లు




తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ " ఉప రాష్ట్ర పతి అభ్యర్థి గా జస్టిస్ సుదర్శన్ రెడ్డి ని ఇండియా కూటమి అభ్యర్థిగా ప్రకటించి నందుకు మల్లిఖార్జున ఖర్గే,సోనియా గాంధీ,రాహుల్ గాంధీ కి ధన్యవాదాలు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి రాజ్యాంగ పరిరక్షణ కోసం,పౌర హక్కుల ను కాపాడటం కోసం పని చేశారు . రాహుల్ గాంధీ,పార్టీ ఆదేశాల ప్రకారం రాష్ట్రం లో కులగణన చేపట్టారు. బీసీ లకు విద్యా,ఉద్యోగాలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తు మంత్రి వర్గం లో ఆమోదించి అసెంబ్లీ లో బిల్ పాస్ చేసుకున్నాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తు విడిగా మరో బిల్ తీసుకొచ్చాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు 50 శాతం మించకుండా కేసీఆర్ చట్టం తెచ్చారు.ఈ అడ్డంకిని తొలగించడానికి ఆర్డినెన్స్ తెచ్చాం. కేసీఆర్ తెచ్చిన చట్టాన్ని సవరించడానికి ఆర్డినెన్సు తెచ్చాం..దాన్ని గవర్నర్ కేంద్రానికి పంపారు.బీసీ లకు మేలు జరగాల్సిందే..రాహుల్ గాంధీ మాట నిలబడాలి. కేసీఆర్ తెచ్చిన చట్టం ప్రకారం బీసీ లకు ఒక్క శాతం రిజర్వేషన్ కూడా రాదు. 90 రోజులలో రాష్ట్రపతి బిల్లులను ఆమోదించాలన్న అంశం పైన సుప్రీమ్ కోర్టు లో మన రాష్ట్ర వాదనలు వినిపించడం కోసం ఇద్దరు న్యాయవాదులను నియమించాం. అందులోనే రాష్ట్రపతి దగ్గర ఉన్న మన బీసీ బిల్లు అంశం ప్రస్తావనకు వస్తుంది.విడిగా సుప్రీం కోర్టు కు వెళ్తే కేసు లిస్ట్ కావడానికి బాగా సమయం పడుతుంది.బీహార్ లో రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న ఓట్ చోరీ పాదయాత్ర కు ఈ నెల 26 న హాజరవుతా. బీఆర్ ఎస్ ,బీజేపీ కలిసి యూరియా కొరత పైన డ్రామా లు ఆడుతున్నాయి. యూరియా ఇచ్చే పార్టీ కే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో మద్దతు ఇస్తానని కేటిఆర్ అనడం లో నే వాళ్ల తీరు అర్థం అవుతుంది.యూరియా కోసం నాలుగు సార్లు కేంద్ర మంత్రులు జేపీ నడ్డా,అనుప్రియా పటేల్ ను కలిశాను. యూరియా పంపిణీ పైన శేత్రస్థాయి లో మానిటరింగ్ ను పెంచాలి" అని అన్నారు.

## ధర్మస్థల వ్యవహారం అంతా ఉత్తిదే

దర్యాప్తులో తేలింది. తప్పుడు సమాచారం ఇచ్చి ప్రభుత్వాన్ని, ప్రజలను తప్పుదోవ పట్టించిన మాస్క్ మ్యాన్‌ను సిట్ అధికారులు అరెస్టు చేశారు. ధర్మస్థల ఆలయ పరిసరాల్లో సుమారు 100కు పైగా మృతదేహాలను ఖననం చేశానంటూ భీమా 15 రోజులుగా ఆడుతున్న నాటకానికి సిట్ బృందం తెరదించింది. మాయమాటలతో వ్యవస్థను నమ్మించి విచారణలో పదేపదే తన వాదనలు మార్చిన భీమా చివరకి ఏమీ తెలియదని చేతులు ఎత్తేశాడు. దీంతో ప్రణబ్ మహంతి నేతృత్వంలోని సిట్ బృందం పారిశుధ్య కార్మికుడు భీమాను అదుపులోకి తీసుకుంది. ఇంత డ్రామా ఆడటానికి కారణాలేంటని రాబట్టేందుకు సిట్ ప్రయత్నాలు మొదలుపెట్టింది. విచారణ అనంతరం భీమాను కోర్టులో హాజరు పరచనున్నారు. ఈ కేసులో మరో కీలక వ్యక్తి అయిన బెంగళూరుకు చెందిన సుజాత భట్‌పైనా విచారణ కొనసాగుతోంది. ఆమె, తన కుమార్తె అనన్య భట్ 2003లో ధర్మస్థలలో అదృశ్యమైందని ఫిర్యాదు చేసింది. కానీ, తాజాగా ఆమె ఆ ఆరోపణలను తిరస్కరించింది. దీంతో సుజాతను కూడా పోలీసులు అదుపులోకి తీసుకునే అవకాశాలు ఉన్నాయి. ధర్మస్థల శైవ క్షేత్రంలో పారిశుధ్య కార్మికుడిగా పనిచేసిన భీమా అనే వ్యక్తి కొన్నాళ్ల క్రితం సంచలన ఆరోపణలు చేశాడు. 1995 నుండి 2014 మధ్య లైంగిక వేధింపులకు గురై హత్య చేయబడ్డ 100కు పైగా మహిళలు, పిల్లల మృతదేహాలను తాను పూడ్చిపెట్టానని చెప్పాడు

# సిరిసిల్ల నేత కార్మికులను ఆదుకోండి

పని దొరకడంతో పాటు స్థిరమైన ఆదాయం లభించిందని తెలిపారు. అయితే ప్రస్తుతం పవర్ లూమ్ యూనిట్లు– ఎదుర్కొంటున్న సమస్యలు కార్మికులను తిరిగి ఆత్మహత్యల వైపు నెడుతున్నాయని కేటీ–ఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. కుటీర పరిశ్రమల కేటగిరీ కింద 50 శాతం విద్యుత్ టారిఫ్ సబ్సిడీ పొందుతున్న యూనిట్లు–, అవగాహన లోపంతో ఎస్‌ఎస్‌ఐ యూనిట్లుగా మారడంతో ఇండస్ట్రీ–÷–ర3 కేటగిరీ కిందకు వచ్చాయని కేటీఆర్ వివరించారు. ఈ క్రమంలో హైకోర్టు ఆదేశాల మేరకు 127 ఎస్‌ఎస్‌ఐ యూనిట్లకు, అలాగే 191 ఇతర యూనిట్లకు మొత్తం రూ.35.48 కోట్లు– బ్యాక్ బిల్లింగ్ బకాయిలు పడ్డాయని తెలిపారు. ఈ భారీ మొత్తాన్ని చెల్లించే స్థితిలో కార్మికులు లేరని, ఫలితంగా వారికి పవర్ లూమ్స్ నడపడం కష్టంగా మారిందన్నారు. పవర్ లూమ్స్‌కు ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ.101.77 కోట్ల సబ్సిడీ విడుదల కాకపోవడంతో, సిరిసిల్ల కో–ఆపరేటివ్ ఎలక్ట్రిక్ సప్లయ్ సొసైటీ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నదని కేటీఆర్ తెలిపారు. టీ–జీఎన్‌పీడీసీఎల్‌కు చెల్లించాల్సిన విద్యుత్ కొనుగోలు ఖర్చులను కూడా చెల్లించలేకపోతున్నదని వివరించారు. నేత కార్మికులను ఆదుకోవడానికి, వారి జీవనోపాధిని కాపాడటానికి ప్రభుత్వం వెంటనే స్పందించాలని కేటీ–ఆర్ కోరారు. బకాయిలను మాఫీ చేసి, సబ్సిడీలను విడుదల చేసి నేతన్నల జీవితాల్లో వెలుగులు నింపాలని డిప్యూటీ– సీఎం భట్టి విక్రమార్కకు కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.

## తక్షణం యూరియా సరఫరా చేయండి

రైతుల పంటలపై ప్రతికూల ప్రభావం పడక ముందే, రాష్ట్రానికి రావాల్సిన యూరియా సమయానికి అం దేలా చర్యలు తీసుకోవాలని మంత్రి కోరారు. రావాల్సిన యూరియా కోటా మొత్తాన్ని పూర్తిగా సరఫరా చేయాలని మంత్రి స్పష్టం చేశారు. ముందుగా కనీసం 50 శాతం యూరియాను ఈ వారంలోనే పంపేలా చూడాలని ఆయన సూచించారు. రైతులకు అసౌకర్యం కలగకుండా ఎరువుల పంపిణీ తక్షణమే జరగాలని మంత్రి స్పష్టం చేశారు. దీనికి స్పందించిన ఎఈర ఎండి, రాష్ట్రానికి కావలసిన యూరియాను త్వరలోనే సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. రైతుల అవసరాలను తీర్చడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో ప్రస్తుతం 42 వేల మెట్రిక్ టన్నులు యూరియా అందుబాటులో ఉందని, ఈ రోజు మరో 6543 మెట్రిక్ టన్నుల యూరియా రానుందని మంత్రి తెలిపారు. అలాగే ఈ నెల చివరి వరకు వివిధ తేదీలలో మరో 37,877 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చే అవకాశం ఉందని తుమ్మల అన్నారు. యూరియా సరఫరా కోసం ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఈ సందర్భంగా మంత్రి తుమ్మల పేర్కొన్నారు. సచివాలయంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆర్‌ఎఫ్‌సిఎల్ సీఈఓ అలోక్ సింగాల్ మరియు ఎన్‌ఎఫ్సిఎల్ తెలంగాణసేల్స్ మేనేజర్, రాజేశ్ తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి యూరియా కొతపై వారితో చర్చించారు.

# దేశ ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగానే మా నిర్ణయాలు

### నచ్చకపోతే మా ఉత్పత్తులు కొనకండి

### ట్రంప్‌కు జైశంకర్ కౌంటర్

### పాక్‌లోని అబోటాబాద్‌లో అమెరికా ఎవరిని గుర్తించిందో ప్రపంచానికి తెలుసని ఎద్దేవా



న్యూఢిల్లీ(జనంసాక్షి):రష్యా చమురు కొనుగోలు చేస్తోందన్న కారణంతో భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అదనపు టారిఫ్‌లు విధించిన సంగతి తెలిసిందే. ఈ అంశంపై కేంద్ర విదేశాంగశాఖ మంత్రి ఎస్.జైశంకర్ స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు.దేశ ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగానే తమ ప్రభుత్వం నిర్ణయాలు ఉంటాయని స్పష్టంచేశారు. భారత్‌తో ఏదైనా సమస్యఉంటే.. ఇక్కడి ఉత్పత్తులను కొనుగోలు చేయాల్సిన అవసరం లేదన్నారు.ప్రముఖ దినపత్రిక ఎకనామిక్ టైమ్స్ ఆధ్వర్యంలో శనివారం దిల్లీలో జరిగిన 'వరల్డ్ లీడర్స్ ఫోరం' సదస్సులో జైశంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రష్యా చమురు కొనుగోలు చేయడం వల్ల భారత్‌పై వస్తోన్న విమర్శల అంశాన్ని ప్రస్తావించారు. "భారత్–అమెరికా వాణిజ్య చర్చలు ఇంకా కొనసాగుతున్నాయి. అయితే, మాకంటూ కొన్ని ప్రయోజనాలున్నాయి. వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మాపై ఉంది. మా రైతులు, చిన్న ఉత్పత్తిదారుల ప్రయోజనాలను రక్షించడమే మాకు ప్రధానం. దీనిపై మేం రాజీపడే ప్రసక్తే లేదు. వ్యాపార అజెండాతో సాగుతున్న అమెరికా యంత్రాంగానికి మద్దతిస్తున్న కొన్ని దేశాలు ఇతరులపై నిందలు వేసే ప్రయత్నం చేయడం హాస్యాస్పదం. నిజంగా మీకు భారత్‌తో సమస్య ఉంటే.. మా చమురును, శుద్ధి చేసిన ఉత్పత్తులను కొనుగోలు చేయకండి. వాటిని కొనాలని మిమ్మల్ని ఎవరూ బలవంతం చేయట్లేదు. మీకు నచ్చకపోతే కొనకండి" అని జైశంకర్ అన్నారు. అంతేగాక, ట్రంప్ అదనపు సుంకాలు ప్రకటించడానికి ముందే.. రష్యా చమురు అంశం గురించి అమెరికాతో తాము ఎలాంటి చర్చలు జరపలేదని వెల్లడించారు. దేశ ప్రయోజనాలతో పాటు ప్రపంచ అవసరాలను దృష్టిలోఉంచుకునే తాము మాస్కో నుంచి చమురును కొనుగోలు చేస్తున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. "2022లో చమురు ధరలు భగ్గుమన్నాయి. దీంతో అంతర్జాతీయంగా ఆందోళన నెలకొంది. అప్పుడు రష్యా చమురును భారత్ కొనాలనుకుంటే అందులో ఎలాంటి అభ్యంతరం లేదని ప్రపంచవ్యాప్తంగా అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఎందుకంటే దానివల్లే చమురు ధరలు స్థిరీకరిస్తాయని అందరికీ తెలుసు" అని జైశంకర్ వివరించారు. మాస్కోతో తాము వాణిజ్యం పెంచుకోవాలని అనుకుంటున్నట్లు విదేశాంగమంత్రి తెలిపారు. అయితే ఉక్రెయిన్–రష్యా యుద్ధంపై ఇప్పటికే తమ వైఖరి స్పష్టంగా తెలియజేశామని, ఆ దేశాల మధ్య ఉద్రిక్తతలు త్వరగా చల్లారని ఆకాంక్షిస్తున్నట్లు స్పష్టంచేశారు.

జై శంకర్ ఆసక్తికర వ్యాఖ్యలు

భారత్‌తో ఘర్షణపూరిత వాతావరణాన్ని కొనసాగిస్తున్న వేళ.. పాకిస్థాన్–అమెరికా మధ్య స్నేహం ఇటీవల పెరుగుతున్నట్లు కనిపిస్తోన్న విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో ఆ రెండు దేశాల సంబంధాలపై విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ (%ూ జీువంష్ణువఅనుతీ%) ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దిల్లీలో జరిగిన 'వరల్డ్ లీడర్స్ ఫోరం' సదస్సులో మాట్లాడుతూ.. ఆ రెండు దేశాలకూ ఓ చరిత్ర ఉందని, గతాన్ని విస్మరించిన చరిత్ర కూడా వారిదేనన్నారు. ఈ సందర్భంగా ఒసామా బిన్ లాడెన్‌ను హతమార్చిన ఘటనను ఉటంకిస్తూ.. అమెరికా సైన్యం అబోటాబాద్‌లో జరిపిన ఆపరేషన్‌ను గుర్తుచేశారు."ఆ రెండు దేశాలకు పరస్పర చరిత్ర ఉంది. అంతేకాదు.. గతాన్ని విస్మరించిన చరిత్ర కూడా వారిదే. ఇటువంటివి మనం చూడటం కొత్తమీ కాదు. ఇదే అమెరికా సైన్యం అబోటాబాద్ (పాకిస్థాన్‌లోని) వెళ్లి ఎవర్ని గుర్తించిందో మనందరికీ తెలుసు" అని జైశంకర్ పేర్కొన్నారు.

## బ్యాట్ దొంగతనం కోసం వెళ్లి..

# అడ్డుకున్న బాలికను చంపేశాడు



బ్యాట్‌ను పోలీసులు మీడియా ముందు ప్రదర్శించారు. ఇక ఆ బ్యాట్‌పై రెడ్ కలర్ గుర్తులో ఎంఆర్‌ఎఫ్ అని రాసి ఉంచారు. సహస్ర తమ్ముడు రెగ్యులర్‌గా ఈ బ్యాట్‌తో క్రికెట్ ఆడేవాడని, దాన్ని చోరీ చేయాలనే ఉద్దేశంతోనే సహస్ర ఇంటికి చోరీకి వెళ్లినట్లు పోలీసుల విచారణలో తేలిందని సైబరాబాద్ సీపీ తెలిపారు. కిచెన్‌లో ఉన్న బ్యాట్‌ను చోరీ చేసే క్రమంలో చిన్న అలజడి రేగడంతో.. సహస్ర అప్రమత్తమై ఎదురించింది. దీంతో ఆమెను బెడ్‌రూంలోకి తోసేసి కత్తితో 18 సార్లు పొడిచి చంపినట్లు– నిందితుడు ఒప్పుకున్నాడు. అయితే ఈ నేరాన్ని అంగీకరించేందుకు నిందితుడు.. రకరకాల కట్టుకథలు సృష్టించినట్లు– పోలీసులు తెలిపారు. చివరకు అతని ఇంట్లో ఉన్న రక్తపు మరకలతో కూడిన బట్టలు, కత్తి అతన్ని పట్టించాయన్నారు. మొత్తంగా రాష్ట్రంలో తీవ్ర సంచలనం సృష్టించిన కూకట్‌పల్లి సహ్రస హత్య కేసు మిస్టరీ వీడింది. హత్య కేసు మిస్టరీని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి వెల్లడించారు. సహస్రను చంపింది పక్కింటి పదో తరగతి బాలుడు అని తెలిపారు. సహస్ర హత్యకు గురైన రోజే తమకు అనుమానం వచ్చి బాలుడిని విచారించామని.. కానీ తనకేమీ తెలియదని అబద్ధం చెప్పాడన్నారు. నాలుగు రోజుల పాటు– అనేక మందిని విచారించామని.. అయితే ఓ పిల్లోడు క్లూ ఇచ్చాడని.. హత్య జరిగిన రోజు ఆగస్టు 18న ఉదయం 8:30–8:40 గంటల సమయంలో సహస్ర ఇంటి సమీపంలో నిందితుడు తచ్చాడుతూ కనిపించినట్లుగా పిల్లోడు సమాచారం ఇచ్చాడని.. దీంతో తమ అనుమానం బలపడిందన్నారు. అనంతరం బాలుడిని అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించాడని చెప్పుకొచ్చారు. గత ఐదేళ్ల నుంచి నిందితుడు సరిగ్గా స్కూల్‌కు వెళ్లడం లేదని.. ఓటీ–టీ–లో –క్రై–మ్ సినిమాలు, మిస్టరీ సీన్లు చూడ్డాం. యూట్యూబ్‌లో క్రైమ్ థ్రిల్లర్ మూవీలు చూడ్డాం అలవాటు– చేసుకున్నాడని.. ఎప్పుడూ స్కూల్ ఎగ్గొట్టి క్రికెట్ ఆడుతుంటాడని తెలిపారు. హత్య జరిగిన రోజు నిందితుడి ఇంట్లో తల్లి తప్ప అందరూ ఉన్నారని.. అదే రోజు తల్లి అడిగితే తనకేమీ తెలియదని అబద్ధం చెప్పాడన్నారు. చివరికి తనకేమీ తెలియదని ఒట్టు కూడా వేశాడని ఆమె తెలియజేసినట్లుగా పేర్కొన్నారు. అయితే రెండు నెలల క్రితం చేతిలో మొబైల్ చూసి.. ఇదెక్కడిది అని అడిగితే సమాధానం ఇవ్వలేదని తల్లి చెప్పినట్లుగా పోలీసులు తెలిపారు. ఇక హత్య చేసిన తర్వాత ఇంటి బయట కత్తి కడిగి.. లోపలికి వెళ్లి ప్యాంట్, టీ షర్ట్‌తోనే స్నానం చేసి అనంతరం ఆ బట్టలను వాషింగ్ మిషన్‌లో వేసేశాడని వివరించారు. అయితే తమకు అనుమానం ఇచ్చి నిందితుడి ఇల్లు తనిఖీ చేయగా ఒక లెటర్ దొరికిందని.. అది ఈ హత్య కోసం కాదని చెప్పారు. ఇక అదే రోజు కుందేల్ కూడా చనిపోయిందని.. దాని స్టోరీ కూడా తమకు చెప్పాడని పేర్కొన్నారు. డాక్టర్ దగ్గరకు తీసుకెళ్లినా కుందేల్ బతకలేదని చెప్పినట్లుగా తెలిపారు. కేవలం సహస్ర తమ్ముడి బ్యాట్ నచ్చడంతో.. దాన్ని దొంగిలించాలని స్కెచ్ వేశాడని.. చోరీ చేస్తుండగా సహస్ర చూడడంతో చంపేశాడని పోలీసులు వివరించారు.

హతంక బాలుడిని ఉరితీయాలని డిమాండ్ కూకట్‌పల్లి సంగీత్‌నగర్‌లో పదేళ్ల బాలిక సహస్ర హత్య కేసును పోలీసులు తప్పుదోవ పట్టిస్తున్నారని ఆమె తల్లిదండ్రులు ఆరోపించారు. నిందితుడు మైనర్ అని చెప్పి కఠిన శిక్ష నుంచి తప్పించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. క్రికెట్ బ్యాట్ కోసం వచ్చి చంపాడని చెప్పడం సరికాదన్నారు. ఈ క్రమంలోనే బంధువులు, స్థానికులతో కలిసి కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ ముందు జాతీయ రహదారిపై బాలిక తల్లిదండ్రులు ఆందోళన నిర్వహించారు. తమ కుమార్తెను హత్య చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అతడిని ఎన్‌కౌంటర్ చేయాలని నినాదాలు చేశారు. బాధితుల ఆందోళనతో కూకట్‌పల్లి పీఎస్ వద్ద ఉద్రిక్తత చోటు– చేసుకుంది. సహస్ర తల్లి రేణుక స్టేషన్ ఎదుట గుండెలవిసేలా రోదించారు. కూతుర్ని హత్య చేసినట్లు– ఆ అబ్బాయిని హత్య చేయాలి. నా మీద, నా భర్త మీద ఎన్నో ఆరోపణలు చేశారు. అల్లారు ముద్దుగా పెంచుకున్న కూతుర్ని మేము చంపుకున్నామని నా మీద విమర్శలు చేశారు. నా కొడుకు ఆలోచన తీరు మారింది. ఒక్క బ్యాట్ కోసం ఇంత దారుణానికి ఒడిగడతాడా. మొబైల్ తీసుకొచ్చినప్పుడే తల్లిదండ్రులు పరిశీలించి ఉంటే ఈ రోజు నా కూతురికిలా అయ్యేది కాదు. అక్కను చంపిన వాడిని నేను చంపుతాను అంటూ నా కొడుకు మాట్లాడుతున్నాడు. ఈ విషయంలో మైనర్ అబ్బాయి తల్లిదండ్రుల పాత్ర కూడా ఉంది. మాకు న్యాయం జరగాలి.. నిందితుడిని మా ముందుకు తీసుకురావాలని సహస్ర తల్లి వాపోయింది. ఆందోళన తీవ్రతరం కావడంతో సహస్ర తల్లిదండ్రులని, కుటుంబ సభ్యుల్ని పోలీసులు మరో ప్రాంతానికి తరలిచారు నిరసనతో మూసాపేట్ నుంచి జేఎన్టీయూ వరకు భారీగా ట్రాఫిక్ జాం అయింది. సహస్ర తల్లిదండ్రులు, ఆందోళనకారులతో పోలీసులు చర్చిస్తున్నారు. కచ్చితంగా న్యాయం చేస్తామని పోలీసులు చెప్పడంతో సహస్ర కుటుంబ సభ్యులు ఆందోళన విరమించారు.

నిందితుడిని జువైనల్ హోంకు తరలింపు

కూకట్‌పల్లి బాలిక హత్య కేసులో నిందితుడైన బాలుడిని జువైనల్ హోంకు తరలించారు. అంతకుముందు అతడిని జువైనల్ జస్టిస్ బోర్డు ఎదుట హాజరుపరిచారు.

## హైడ్రా రాకతో తగ్గిన ఆక్రమణలు

ఎక్కడా లేదు. ఇది కొత్త ప్రోగ్రామ్, కాబట్టి ఇంకా చాలా తెలుసుకోవాల్సి ఉంది. సిబ్బంది తక్కువ ఉన్నప్పటికీ, మేము బాగానే పనులు చేస్తున్నాం. తప్పులు జరిగితే వాటిని సమీక్షించుకుంటాం అన్నారు. హైడ్రా ఏర్పాటు– తర్వాత ప్రభుత్వమే జిహెచ్‌ఎంసి యాక్ట్‌లో మార్పులు చేసి సంబంధిత అధికారాలు కల్పించిందని కమిషనర్ తెలిపారు. ముఖ్యమంత్రి, ప్రజా ప్రతినిధులు, అధికారులు అందరూ సహకరిస్తున్నారని చెప్పారు. వరదల్లో మురుగు నీరు సమస్యలను పరిష్కరించడం, అకాల వర్షాల సమయంలో ముందస్తు చర్యలు చేపట్టడం, పర్యావరణ పరిరక్షణ, చెరువులు–నాలాలను రక్షించడం హైడ్రా ప్రధాన లక్ష్యమని కమిషనర్ చెప్పారు. నాలాల్లో వేలాది ట్రక్కుల పూడికతీత పనులు చేశాం. సిబ్బంది చేతనే మ్యాన్‌హోల్స్, నాలాలు క్లీన్ చేయించాం. డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌లో కొన్ని ఫోర్కాస్ట్ ఇబ్బందులు ఉన్నా, ఇప్పుడే చేస్తున్న పనులు వచ్చే 100 ఏళ్లకు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. 65 శాతం చెరువులు మాయం అయ్యాయి. పొల్యూషన్ వల్ల అనేక సమస్యలు వచ్చాయి. వాటిని అడ్డుకోవాలి. ఈ÷ూ పేరుతో చెరువులు కొట్టేయాలని చూస్తే ఊరుకోం. చెరువుల మాదిరిగా నాలాలను కూడా నోటిఫై చేసి కబ్జాలను నిరోధిస్తాం అని హెచ్చరించారు.అలాగే, బతుకమ్మ కుంట, కూకట్పల్లి చెరువుల అభివృద్ధి పనులు చేపట్టిన తర్వాత స్థానికులు సంతోషంగా ఉన్నారని తెలిపారు. హైడ్రా ఏర్పడి సంవత్సరం పూర్తయిందని, ఈ కాలంలో అనేక కార్యక్రమాలు అమలు చేశామని కమిషనర్ తెలిపారు. తక్కువ మ్యాన్‌పవర్‌తో ఎక్కువ ప్రొడక్టివిటీ– సాధించాం. ఇప్పటి వరకు 500 ఎకరాలను కాపాడగలిగామని గర్వంగా చెప్పారు.

## ఉత్తరాఖండ్‌లో మళ్లీ కుంభవృష్టి..

### పలువురి గల్లంతు

డెహ్రాడూన్(జనంసాక్షి):ఉత్తరాఖండ్‌లో మరోసారి మెరుపు వరదలు సంభవించాయి. చమోలీ జిల్లాలో శుక్రవారం అర్ధరాత్రి తర్వాత కుంభవృష్టి కురిసింది. దీంతో అనేక నివాసాలను వరద నీరు ముంచెత్తింది. వాహనాలు బురదలో కూరుకుపోయాయి. సగ్వారా గ్రామంలో ఓ యువతి శిథిలాల కింద కూరుకుపోయి ప్రాణాలు కోల్పోయింది. వరదల కారణంగా పలువురు గల్లంతైనట్లు తెలుస్తోంది.ఈ సమాచారమందుకున్న ఎన్డీఆర్‌ఎఫ్, ఎస్డీఆర్‌ఎఫ్ బృందాలు వరద ప్రభావిత ప్రాంతాలకు చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి. ఇళ్లల్లో చిక్కుకుపోయిన స్థానికులను రక్షించి సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నాయి. ఈ ఘటనపై ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్‌సింగ్ ధామి ఎక్స్ వేదికగా స్పందించారు. స్థానిక యంత్రాంగంతో మాట్లాడి ఎప్పటికప్పుడు పరిస్థితిని తెలుసుకుంటున్నట్లు వెల్లడించారు.

# చెన్నూర్ ఎస్‌బీఐ బ్యాంక్‌లో రూ.13.71 కోట్లు మాయం

- 12.61 కోట్ల విలువగల బంగారం, కోటి 10 లక్షల నగదు మాయం
- బ్యాంక్ క్యాషియర్ నిర్వాకం




మంచిర్యాల ప్రతినిధి ఆగస్ట్ 23 (జనంసాక్షి) : మూడు రోజుల నుండి చెన్నూర్ ఎస్‌బీఐ బ్యాంక్ (2) లో జరిగిన అవకతవకలను గుర్తించే క్రమంలో ఆడిటింగ్ విభాగం అధికారులు ఖాతాలను క్షుణంగా పరిశీలించి 12 కోట్ల 61 లక్షల రూపాయల విలువ గల బంగారం,1 కోటి 10 లక్షల నగదు మాయం మాయమైనట్లు నిర్ధారించారు. మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణంలోని ఎస్‌బీఐ బ్యాంక్ (2) లో బుధవారం నుండి బ్యాంక్ ఆడిటింగ్ విభాగం అధికారులు ఖాతాలను క్షుణ్ణంగా పరిశీలించినా 12 కోట్ల 61 లక్షల రూపాయలు విలువ చేసే బంగారం, అలాగే 1 కోటి 10 లక్షల 27 వేల 617 రూపాయల నగదు మాయం అయినట్టు నిర్ధారించారు. ఈ నేపథ్యంలో ఎస్‌బిఐ బ్యాంక్ అధికారులు చెన్నూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. బ్యాంక్ లో బంగారం డబ్బులు మాయమైనట్లు బ్యాంక్ లో క్యాషియర్‌గా పనిచేసే రవీందర్ ఆ డబ్బులను బంగారాన్ని కాజేసినట్లు అనుమానముందని ఫిర్యాదు చేసినట్లు చెన్నూరు సీఐ దేవేందర్ రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా చెన్నూరు సీఐ మాట్లాడుతూ ఎస్‌బీఐలో క్యాషియర్ రవీందర్‌తోపాటు మరో పది మందికి కూడా బంగారం, డబ్బులు కాజేసిన దానిలో పాత్ర ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ తతంగం మొత్తం బ్యాంకు అకౌంటెంట్ రవీందర్ గత 10 నెలల నుండి చేస్తున్నట్టు గా బ్యాంక్ అధికారులు గుర్తించారని తెలిపారు . ఎస్‌బీఐ బ్యాంకుకు సంబంధించిన అన్ని లావాదేవీలు, అలాగే సీసీ టివి కెమెరాల రికార్డులు, టెక్నికల్, క్లూస్ టీం తో విచారణ చేస్తున్నట్లు తెలిపారు. ప్రధాన నిందితుడు రవీందర్‌తోపాటు మిగతా నిందితులను కూడా త్వరలో పట్టుకుంటామని పేర్కొన్నారు ఎస్‌బీఐ ఖాతాదారులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.బ్యాంక్ డబ్బులు నగలు కాజేసిన వ్యక్తులను గుర్తించామని వారిని త్వరలోనే పట్టుకుని డబ్బులు, బంగారం రికవరీ చేస్తామని పేర్కొన్నారు . చెన్నూర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# సర్కారును బదనాం చేసే కుట్రలు

- బీజేపీ, బీఆర్‌ఎస్ దొందూదొందే..
- వానాకాలానికి 3 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా లోటు
- కుట్ర పూరితంగానే మోడీ ప్రభుత్వం యూరియా సప్లై నిలిపివేత
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు ప్రధానితో మాట్లాడి యూరియా తెప్పించాలి
- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ.చిన్నారెడ్డి



హైదరాబాద్ (జనంసాక్షి) : రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి సర్కార్ ను బద్నాం చేసేందుకు బీజేపీ, బీఆర్‌ఎస్‌లు కుట్రలు పన్నుతున్నాయని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి ఆరోపించారు. ప్రస్తుత వానాకాలం సీజన్ కు మూడు లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరాలో షార్టేజ్ ఉందని, ఏప్రిల్ నుంచి ఆగస్టు ఇప్పటి వరకు 8.30 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేంద్రం నుంచి సరఫరా కావాల్సి ఉండగా, ఇప్పటి వరకు కేవలం 5.36 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే రాష్ట్రానికి సరఫరా అయిందని చిన్నారెడ్డి పేర్కొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కుట్ర పూరితంగానే రాష్ట్రానికి యూరియా సప్లై ఆపుతున్నారని అర్థం అవుతోందని చిన్నారెడ్డి ఆరోపించారు. కేంద్ర మంత్రి జీ. కిషన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎస్. రాంచందర్ రావులకు రాష్ట్ర రైతుల పట్ల ఏమాత్రం ప్రేమ, అభిమానం లేదని, ఒకవేళ ఉంటే ప్రధాని మోడీపై ఒత్తిడి పెంచి రాష్ట్ర రైతులకు మేలు జరిగేలా కృషి చేయాలని చిన్నారెడ్డి సూచించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావుకు భూమి తెల్వదు, రైతుల కష్టం తెలవదు అని, యూరియా సరఫరాపై ఏదేదో మాట్లేడేస్తున్నారని చిన్నారెడ్డి అన్నారు. బీజేపీ రాష్ట్ర నాయకులు, రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి రాష్ట్రానికి అవసరమైన యూరియాను తెప్పించేందుకు చర్యలు తీసుకోవాలని చిన్నారెడ్డి సూచించారు.

బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలోనూ 2018, 2023 సంవత్సరాలలో యూరియా షార్టేజ్ ఉండేదని.. అప్పుడు బీఆర్‌ఎస్ ప్రభుత్వ వైఫల్యంగా భావించాలా..? అని చిన్నారెడ్డి ప్రశ్నించారు. బీ ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో యూరియా కొరత ఉన్న సమయంలో నల్లగొండ జిల్లాలో రేవంత్ రెడ్డి పర్యటించి యూరియా కోసం రైతులు చెప్పులతో క్యూ కట్టిన ప్రాంతాన్ని సందర్శించారని, యూరియా కొరతకు కారణమని సాకులు చూపి బీ ఆర్ ఎస్ ప్రభుత్వం అప్పట్లో ఏడుగురు వ్యవసాయ శాఖ అధికారులను సస్పెండ్ చేసిన విషయం ప్రజలు మర్చిపోలేదని చిన్నారెడ్డి పేర్కొన్నారు. మూడేళ్లలో వానాకాలానికి రాష్ట్రానికి అవసరమైన కోటా కన్నా తక్కువగానే కేంద్ర ప్రభుత్వం యూరియా పంపిందని చిన్నారెడ్డి తెలిపారు. 2023 వానాకాలానికి ప్లాన్ 10.51 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా 8.75 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే కేంద్ర ప్రభుత్వం సప్లై చేసిందని అన్నారు. 2024 వానాకాలానికి ప్లాన్ 10.89 లక్షల మెట్రిక్ టన్నులకు బదులు కేవలం 8.14 లక్షల మెట్రిక్ టన్నులు, 2025 లో ప్లాన్ 8.3 లక్షల మెట్రిక్ టన్నులు ఉండగా కేవలం 5.42 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే కేంద్ర ప్రభుత్వం సరఫరా చేసి చేతులు దులుపుకుందని, రాష్ట్ర రైతుల ప్రయోజనాలను మోడీ ప్రభుత్వం గాలికి వదిలేసిందని చిన్నారెడ్డి అన్నారు. అయినా కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అధికారులు నిరంతరం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతూ, రవాణా కోసం రైళ్లు, ఇతరత్రా ఏర్పాట్లు చేస్తున్నారని, గత ఏడాది కన్నా ప్రస్తుతం వరి, పత్తి, మొక్కజొన్న సాగు విస్తీర్ణం భారీగా పెరిగిందని, యూరియా కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీదుకుంటోందని చిన్నారెడ్డి వివరించారు.

# నటి కరాటే కళ్యాణిపై పోలీసులకు ఫిర్యాదు



హైదరాబాద్, ఆగస్ట్ 23 (జనంసాక్షి) : ప్రముఖ నటి కరాటే కళ్యాణిపై పోలీసులకు ఫిర్యాదు అందింది. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలను కించపరిచిన కారణంగా కరాటే కళ్యాణి పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కొంతమంది ఆ గ్రూప్ మహిళలు పోలీసులను ఆశ్రయించారు. బంజారాహిల్స్ ఏసీపీ వెంకట్ రెడ్డికి ఫిర్యాదు కాపీని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఎన్‌బీటీ- నగర్ మార్కెట్‌లో గ్రూప్ మహిళలు అక్రమంగా వసూళ్లకు పాల్పడుతున్నారంటూ కరాటే కళ్యాణి సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారని వారు మండిపడ్డారు. తమ ప్రాంతానికి ఎలాంటి సంబంధం లేని ఓ మహిళ కనీసం అక్కడి పరిస్థితులపై ఎలాంటి అవగాహన లేకుండా తమపై దుష్ప్రచారం చేయడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. లాభాపేక్ష లేకుండా తమ ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచేందుకు చేస్తున్న ప్రయత్నాన్ని తప్పు పట్టడం ఏంటని ప్రశ్నించారు. లేడీ బౌన్సర్లు అంటూ ఆమె మాట్లాడిన తీరు తమను తీవ్రంగా కలిచి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలను కించపరిచిన కరాటే కళ్యాణిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు- చెప్పారు.

# రైతులకు యూరియాను సకాలంలో అందించాలి

- తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం డిమాండ్
- రేపు మండల కేంద్రాలలో ధర్నాలు

హైదరాబాద్ (జనంసాక్షి) : రైతులకు యూరియాను సకాలంలో అందించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భాగం హేమంతరావు, పశ్య పద్మ డిమాండ్ చేశారు. పలు పంటల సాగు ముమ్మరంగా కొనసాగుతున్న సమయంలో యూరియా కొరత వల్ల రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, ఎక్కడికక్కడ ఆందోళనకు దిగుతున్నారు రోజంతా క్యూలలో నిలబడి యూరియా ఒక బస్తా కోసం ఎదురుచూపులు చూడాల్సి వచ్చిందని తెలిపారు. ఏప్రిల్ ఆగస్టు మధ్యకాలంలో కేంద్ర ప్రభుత్వం కేటాయించిన యూరియా కోటాలో దాదాపు మూడు లక్షల టన్నుల యూరియా రాష్ట్రానికి అందలేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పేర్కొన్నారని, సకాలంలో పంటలకు అవసరమయ్యే యూరియా సరఫరా చేయటంలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యం పట్ల రైతాంగం తీవ్ర ఆగ్రహంతో ఉందని, యూరియా కొరతను యుద్ధ ప్రాతిపదికన తొలగించటానికి కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. యూరియా కొరతనుఅడ్డుపెట్టుకొని అనేక చోట్ల బ్లాక్ లో అమ్ముతున్నారని, ప్రైవేట్ వ్యాపారులు బస్తాకు 70% దాకా అదనంగా వసూలు చేస్తూ రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని, వీరిపై రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రామగుండం ఎరువుల కర్మాగారాన్ని సత్వరం మరమత్తు చేసి యూరియా కొరతను తొలగించడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలనుచేపట్టాలని డిమాండ్ చేశారు.

# సురవరం సుధాకర్ రెడ్డి మరణం ప్రజాస్వామిక ఉద్యమాలకు తీరని లోటు

- పాలమూరు అధ్యయన వేదిక నివాళులు..

హైదరాబాద్ (జనంసాక్షి) : సురవరం సుధాకర్ రెడ్డి మరణం ప్రజాస్వామిక ఉద్యమాలకి తీరని లోటని పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ ఎం.రాఘవాచారి అన్నారు. ఆయన మరణానికి చింతిస్తూ పాలమూరు అధ్యయన వేదిక ఆధ్వర్యంలో నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సురవరం సుధాకర్ రెడ్డితో సంభాషణ చాలా హాయిగా ఉండేదని, ఆయన ఎదుటివారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని గౌరవంగా మాట్లాడే వారని గుర్తు చేశారు. పాలమూరు ప్రచురణలు తెప్పించుకొని చదివిన తర్వాత తన అభిప్రాయాలను వ్యక్తం చేసే వారని, ఆయన రాజకీయ,తాత్విక విషయాలు ఎక్కువగా చదివే వారు. కృష్ణానది నీటి వాటా విషయంలో పాలమూరు అధ్యయన వేదిక అభిప్రాయాలను ప్రభుత్వం పట్టించుకోవడం అవసరం అని మహబూబ్ నగర్ జిల్లా కు జరిగిన నష్టాన్ని చర్చించే వారని, సురవరం సుధాకర్ రెడ్డి మరణంతో వామపక్ష ఉద్యమానికి అంది వచ్చిన సీనియర్ రాజకీయ నాయకుల లో ఒక ప్రముఖ నాయకుడిని కోల్పోయామన్నారు. దేశంలో మతోన్మాద శక్తుల విజృంభణ పట్ల ఆయన ఆందోళన చెందే వారని, ప్రజాస్వామిక ఉద్యమానికి మద్దతు ప్రకటించే వారని, 1980 లలో ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానం వల్ల ఇలాంటి పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారని తెలిపారు. పెద్ద కొత్త పల్లి సభలో ఉపాధ్యాయులు ఏమి చేయ గలరో చర్చకు తీసుకు వస్తు కందుకూరి వీరేశలింగం పంతులు మొదలుకొని వరవరరావు దాకా అనేక మంది ఉపాధ్యాయులు ఆదర్శంగా సమాజ నిర్మాణానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆయనతో సంభాషణ జ్ఞాన దాయకంగా ఉండేది. మహబూబ్ నగర్ జిల్లా కు వర్త మాన రాజకీయాలు చేసిన అన్యాయం అడ్డుకోలేక పోయా మని ఆవేదన వ్యక్తం చేశారు. సురవరం సుధాకర్ రెడ్డి వంటి వారు పాటించిన జీవన విలువలు, నైతిక విలువలు ఈ నాడు తీవ్ర సంక్షోభంలో ఉన్నాయని, ఆ విలువలను కాపాడే విధంగా, మత విద్వేషం లేని, సామ్రాజ్యవాద వ్యతిరేక సమ సమాజ నిర్మాణానికి కృషి చేయడం మాత్రమే వారికి మనం అర్పించే నిజమైన నివాళి అని తెలిపారు.

# అమెరికాకు పోస్టల్ కన్‌సైన్‌మెంట్ల నిలిపివేత

న్యూఢిల్లీ, ఆగస్ట్23 (జనంసాక్షి) : అమెరికాకు అన్నిరకాల పోస్టల్ సేవలను భారత్ నిలిపివేసింది. అయితే ఇది తాత్కాలికమేనని పోస్టల్ విభాగం వెల్లడించింది. కొన్ని మినహాయింపులతో భారత్ అమెరికాకు తమ పోస్టల్ సేవలను తాత్కాలికంగా నిలిపివేసింది. భారత్‌పై పలు రకాల సుంకాల విధింపుల ఆదేశాలను అమెరికా ఈ నెల 29వ తేదీ నుంచి అమలులోకి తీసుకువస్తోంది. ఈ క్రమంలోనే 800 డాలర్ల వరకూ విలువ చేసే సరుకులపై ఇప్పుడు ఉన్న డ్యూటీ- ఫ్రీ మినిమ్స్ రద్దుకు కూడా అమెరికా నిర్ణయించింది. ఈ క్రమంలో పోస్టల్ సర్వీసెస్‌ను భారతదేశం నిలిపివేసింది. ఈ మేరకు భారత పోస్టల్ విభాగం శనివారం అధికారిక ప్రకటన వెలువరించింది. 100 డాలర్ల వరకూ విలువచేసే లెటర్స్, డాక్యుమెంట్లు- , కానుకలు తప్పితే మిగిలినవి ఏవీ కూడా ఇక అమెరికాకు పోస్టు ద్వారా వెళ్లేందుకు వీలుండదు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల మోత మోగిస్తున్నారు. మిత్రదేశం భారత్‌ను వదల్లేదు. రష్యా చమురు కొనుగోలు చేస్తుందన్న కారణంతో భారత్‌పై అమెరికా అధ్యక్షుడు అదనపు సుంకాలు విధించిన విషయం తెలిసిందే. ఆగస్టు 27 నుంచి 50శాతం సుంకాలు అమల్లోకి రానున్న నేపథ్యంలో.. వీటి గడువును ట్రంప్ పొడిగిస్తారని తాను ఆశించడం లేదని వైట్‌హౌస్ వాణిజ్య సలహాదారు పీటర్ నరావో ఇప్పటికే పేర్కొన్నారు. గతంలో ట్రంప్ ప్రకటించినట్లు-గా వచ్చే వారం కొత్త టారిఫ్ అమల్లోకి వచ్చే అవకాశం ఉందన్నారు. అయితే ఈ సుంకాల వసూళ్లకు సంబంధించి యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ వద్ద కచ్చితమైన మార్గదర్శకాలు లేవు. ఈ అనిశ్చితి నేపథ్యంలో ఆగస్టు 25 తర్వాత అమెరికాకు వచ్చే పోస్టల్ కన్‌సైన్‌మెంట్లను స్వీకరించలేమని విమానయాన సంస్థలు పేర్కొన్నాయి. దీంతో యూఎస్‌కు పంపే పోస్టల్ పార్శిళ్ల బుకింగ్‌లను డిపార్ట్‌మెంట్ ఆఫ్ పోస్ట్ తాత్కాలికంగా నిలిపివేసింది. ఈ నెలాఖరులో అమల్లోకి వచ్చే కస్టమ్ నిబంధనల కారణంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు- తెలిపింది. ఆగస్టు 25 నుంచి ఈ సేవలు నిలిచిపోనున్నాయి.




# దాడుల్లో పాచిపోయిన ఫుడ్ పట్టివేత

విశాఖపట్నం, ఆగస్ట్23(జనంసాక్షి) : విశాఖపట్నంలో రెస్టారెంట్లు, హోటళ్ల తీరు ఇప్పటికీ మారడం లేదు. అదే పాచిపోయిన ఆహారం, అదే నిల్వ ఉంచిన నాన్ వెజ్ వంటకాలను మళ్లీ మళ్లీ వేడి చేసి కస్టమర్లకు సరఫర చేస్తున్నారు. ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్న ఈ రెస్టారెంట్లపై అధికారులు కొద్ది రోజుల క్రితం కొరడా ఝులిపించినా, వారి పద్ధతిలో ఎలాంటి మార్పు రాలేదు. గత నాలుగైదు రోజుల క్రితం వండిన చికెన్, మటన్, ఫిష్, రొయ్యలు లాంటి వంటకాలను తిరిగి వేడి చేసి ప్లేట్లలో పెట్టడం రోజువారీ పద్ధతిగా మారిపోయింది. తాజాగా విశాఖలోని ఎంవీపీలో ఉన్న 'ఆహా ఏమి రుచులు' రెస్టారెంట్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారులు సోదాలు చేశారు. ఈ తనిఖీల్లో 85 కిలోల పాచిపోయిన ఫుడ్ దొరికింది. పాచిపోయిన ఫుడ్ ను అధికారులు స్వాధీనం చేసుకుని శాంపిల్స్‌ను ల్యాబ్‌కు పంపించారు. కిచెన్ తనిఖీ చేసి పాచిన ఆహారపదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. రిపోర్టు వచ్చిన తర్వాత రెస్టారెంట్‌పై తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

# ఓట్ చోర్ ఆందోళన మూర్ఖత్వం

- అలా అయితే తెలంగాణలో ఎలా గెలిచారు
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శలు



హైదరాబాద్, ఆగస్ట్ 23 (జనంసాక్షి) : బిహార్ ఎన్నికల్లో మంచి వాతావరణం ఉందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. మీడియాతో చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్, ఆర్జేడీకి ఒక ఎజెండా అంటూ ఏమీ లేదని విమర్శించారు. రాహుల్‌గాంధీ ఏం మాట్లాడుతున్నారో ఆయనకే తెలియదని ఎద్దేవా చేశారు. ఆయన ఎందుకు ఆందోళన చేస్తున్నారో తెలియరకాంగ్రెస్ వారే గదరగోళానికి గురవుతున్నారని అన్నారు. ఓట్ చోరీ అయితే తెలంగాణ, కర్నాటకల్లో ఎలా విజయం సాధించారని అన్నారు. బిహార్‌లో ఇల్లీగల్ ఓట్లు- ఎక్కువ ఉన్నాయి. హైదరాబాద్‌లో డబుల్ ఓట్లు ఉన్నాయి.. ఇది దేశవ్యాప్తంగా ఉన్న సమస్య. హిమాచల్ ప్రదేశ్, తెలంగాణలో కాంగ్రెస్ ఎలా గెలిచింది.. దొంగ ఓట్లతోనా? తీవ్రమైన నేరాల్లో ఉన్న సీఎం, మంత్రులు, కేంద్ర మంత్రులు రాజీనామా చేయాల్సిందే. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల అంశాన్ని సీరియస్‌గా తీసుకున్నాం. కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణ జరగాల్సిందే. గతంలో దీనిపై కాంగ్రెస్ లేఖ రాసింది.. ఇప్పుడు మౌనంగా ఉందని కిషన్‌రెడ్డి తెలిపారు. బిఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వాడుతున్న భాష పట్ల కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తనను సైంధవుడు అని అన్నారని ఆయన తెలిపారు. కళ్ళు పీకి గోలీలు ఆడుకుంటానని, తొండలు పెడతామని, పేగులు తీసి మెడలో వేసుకుంటానని, హవులగా.. ఇలా రకరకాలుగా పరస్పర విమర్శలు చేయడం భావ్యం కాదన్నారు. తాను ఆర్‌ఎస్‌ఎస్ స్క్రిప్ట్ చదువుతున్నానని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి వ్యాఖ్యానించడాన్ని ఆయన ప్రస్తావిస్తూ తాను ఆర్‌ఎస్‌ఎస్ కాబట్టి చదువుతానని అన్నారు. ఇది తెలంగాణ భాష కాదన్నారు. రాజకీయాల్లో శతృవులు ఉండరాదని, ప్రత్యర్థులు మాత్రమే ఉండాలని కిషన్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

# మీకు సమస్య ఉంటే మా ఉత్పత్తులు కొనకండి

- పాక్, అమెరికాల బంధంపైనా కామెంట్స్
- ట్రంప్ సుంకాలపై జైశంకర్ ఘాటు వ్యాఖ్యలు
- ఢిల్లీలో జరిగిన సదస్సులో పాల్గొన్న జైశంకర్



న్యూఢిల్లీ, ఆగస్ట్23 (జనంసాక్షి) : రష్యా నుంచి చమురు కొనుగోలు చేయొద్దంటూ భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అదనపు సుంకాలు విధించడంపై భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ ఘాటుగా స్పందించారు. భారత్ నుంచి చమురు, రిఫైన్డ్ ఉత్పత్తులు కొనుగోలుపై ఏదైనా సమస్యలు ఉంటే ఇక్కడి ఉత్పత్తులు కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని అన్నారు. వ్యాపార అజెండాతో సాగుతున్న అమెరికా యంత్రాంగానికి మద్దతిస్తున్న కొన్ని దేశాలు ఇతరులపై నిందలు వేసే ప్రయత్నాలు చేయడం హాస్యాస్పదమని అన్నారు. ప్రస్తుత అమెరికా అధ్యక్షుడిలా విదేశాంగ విధానాన్ని ఇంత బహిరంగంగా నిర్వహించిన ఏ అధ్యక్షుడిని గతంలో చూడలేదన్నారు. వాణిజ్య అంశాలతో పాటు- వాణిజ్యేతర వ్యవహారాలకు టారిఫ్‌లు వినియోగిస్తుండటం కొత్తగా ఉందని ఉన్నారు. ఒక్క భారత్‌తోనే కాకుండా ప్రపంచంలోని చాలా దేశాలతో ఆయన డీల్ చేస్తున్న విధానం ఇలాగే ఉందన్నారు. వాణిజ్య సుంకాలను 50 శాతానికి పెంచుతున్నట్టు- ట్రంప్ ప్రకటించడానికి ముందు రష్యా చమురు అంశం గురించి అమెరికాతో తామెలాంటి చర్చలు జరపలేదని ఎకనామిక్ -టైమ్ ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన వరల్డ్ లీడర్స్ ఫోరం సదస్సులో జైశంకర్ తెలిపారు. భారత్-అమెరికా మధ్య వాణిజ్య చర్చలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని చెప్పారు. భారత్‌తో ఘర్షణపూరిత వాతావరణాన్ని కొనసాగిస్తున్న వేళ.. పాకిస్థాన్-అమెరికా మధ్య స్నేహం ఇటీవల పెరుగుతున్నట్లు- కనిపిస్తోన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ రెండు దేశాల సంబంధాలపై విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆ రెండు దేశాలకూ ఓ చరిత్ర ఉందని, గతాన్ని విస్మరించిన చరిత్ర కూడా వారిదేనన్నారు. ఈ సందర్భంగా ఒసామా బిన్ లాడెన్‌ను హతమార్చిన ఘటనను ఉటంకిస్తూ.. అమెరికా సైన్యం అబోటాబాద్‌లో జరిపిన ఆపరేషన్‌ను గుర్తుచేశారు. ఆ రెండు దేశాలకు పరస్పర చరిత్ర ఉంది. అంతేకాదు.. గతాన్ని విస్మరించిన చరిత్ర కూడా వారిదే. ఇటువంటివి మనం చూడటం కొత్తమీ కాదు. ఇదే అమెరికా సైన్యం అబోటాబాద్ వెళ్లి ఎవర్ని గుర్తించిందో మనందరికీ తెలుసు' అని జైశంకర్ పేర్కొన్నారు. వరల్డ్ ట్రేడ్ సెంటర్‌పై సెప్టెంబర్ 11నాటి దాడికి సూత్రధారి బిన్ లాడెన్‌ను అమెరికా మట్టుపెట్టిన విషయాన్ని పరోక్షంగా ప్రస్తావిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. పలు దేశాల సైన్యాలు ఏవిధంగా పని చేస్తున్నాయనే విషయంపై జై శంకర్ మాట్లాడుతూ.. కొన్ని దేశాలు అవకాశవాద రాజకీయాలపై దృష్టి పెట్టినప్పుడు.. అవి అలా చేస్తూనే ఉంటాయి. అందులో కొన్ని వ్యూహాత్మకంగా లేదా ఇతర ప్రయోజనాల కోసం ఉండవచ్చని అన్నారు. ఇలాంటివి చూస్తున్నప్పుడు అమెరికాతో మనకు ఉన్న బలమైన సంబంధాలు ఏంటీ- ఏవి ముఖ్యమైనవనే అంశాలపైనా భారత్ దృష్టి సారిస్తుందన్నారు. మరోవైపు అమెరికా కోసమే తాము ఉగ్రవాదులను పెంచి పోషించామంటూ పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ ఇటీవల అంగీకరించిన విషయం తెలిసిందే. పహల్గాం దాడి తర్వాత భారత్‌తో నెలకొన్న ఉద్రిక్తతలపై ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన.. పశ్చిమదేశాల కోసమే మూడు దశాబ్దాల పాటు- తాము చెత్త పనులన్నీ చేస్తున్నామని అన్నారు. దానివల్ల చాలా ఇబ్బందులు పడ్డామని, చివరకు అది పొరబాటు- అని అర్థమైందన్నారు. ఈ క్రమంలోనే పాక్ సైన్యాధికారి ఇటీ-వల రెండుసార్లు వాషింగ్టన్‌లో పర్యటించడం, తదనంతరం ట్రంప్ యంత్రాంగం పాక్‌పై సానుకూల ధోరణి అవలంబించడం ఆ రెండు దేశాల సాన్నిహిత్యాన్ని స్పష్టం చేస్తోంది.

## ఖబడ్దార్

ఈ నేలలో పుట్టలేదు.. ఈ నేల రాజు పిలవంగా
ఈ నేలలో అడుగుబెట్టినావు.. నీవొక పెట్టుబడి విష పుత్రికవి!

మా ఎర్రజెండోళ్లు ఎగిరి ఎగిరి పంచమనే ధనం నీ చెంత
ఆ ధనమెక్కడిది
మా రక్తమాంసాలు పిండి సంపాదించినావు
వ్యాపారం చేయమంటే దో మాల్ దందా నెరపుతున్నావు
హవాలా మూలాలు నీ బజార్ల నిండా
అయినా రాజ్యం నీకండా దండా

తెలంగాణ సంస్కృతిలో కలిసి.. వ్యాపారం చేయమన్నాడు
నువ్వేమో కుదురుగా ఉన్నట్లు నటించి
దివాణంలో తిష్ట వేసి
అప్పనంగా భూములు కొట్టేసావ్

పశ్చిమం నుండి బెంగాల్‌దాకా.. అటునుండి మద్రాస్ దాకా
మదరాసీ అంటూ హేళన చేస్తూనే దక్షిణాన దోపిడీకి తెరలు
తీసారు

గిన్నె తపేలా.. గొలుసు కడియం తాకట్టు పెట్టుకుని
మిత్తి మీద మిత్తి గట్టి
మావోడి ఇల్లూ జాగా కాజేసావు

మా బతుకమ్మలు నీవు ఆడవు
మా కోలాటాలు నీకు నచ్చవు
మీ దాండియా ను మా మీద రుద్దుతావ్
నీ ఇలాకాలో నీ భాషే మాట్లాడతావు
గణేష్ పండగలకు నీ పూజారులే
నీ భాషలోనే పాటలు హెూరెత్తు
నీ ఆహార్యం మా వీధుల్లో చిర్రెత్తు
ఇది సాంస్కృతిక విధ్వంసం కాదా వలస జీవి!

నడి రోడ్డు మీద కారెట్టి.. తీయమని హారన్ కొడితే
దాడి చేసి పొట్టు పొట్టు కొట్టే ధైర్యం
మమ్మల్ని కొల్లగొట్టి ఆర్జించిన ఆర్థిక బలమేగా!

**నీవొచ్చిందే గాక..**
నీ ఖాన్ దాన్ మొత్తాన్ని వూరూరా దించేస్తున్నావ్
కల్తీ సరుకును అమ్ముతున్నావ్
అమ్యామ్యా వెదజల్లి బతుకుతున్నావ్
నీ కొట్లనిండా మీ వాళ్ళ ఉత్పత్తులే
నాసిరకం సరుకుతో పడగలెత్తుతున్నావ్

నీ దగ్గర పని చేసేటోడిని మనిషిగా కూడా చూడలేవు
శుభ కార్యాల్లో మీ జాతి తిన్నంకనే తినమంటావ్
ఎందుకు పిలుస్తావ్ రా! కించపర్చటానికే గా!
ఏళ్ళ కొద్ది వెట్టి చాకిరి చేసుకుని మీ వాడు రాగానే
తరుముతావ్!

చాప కింద నీరులా నీవు పాకుతున్నావ్
పసిగట్టి నిన్ను తరమక పోతే మా నేలలోమమ్మల్నే తరిమేస్తావ్
ఈ నేలన నీ పాదం కానరాకుండా చేసే మహెూద్యమ
నిర్మాణం అవశ్యం

**గిరి ప్రసాద్ చెలమల్లు**
**9493388201**

# వానాకాలం ప్రయాణాల్లో జాగ్రత్తలు

మన దేశంలో జరిగే రోడ్డు ప్రమాదాల్లో 75శాతం ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో నేజరుగు తున్నాయని, అందులో47శాతం వర్షాకాలంలోనే జరుగుతున్నాయని గుర్తించారు. అంతేకాదు దేశవ్యాప్తంగాఏటా జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో5-10 శాతం హైవే బ్లైండ్ నెస్ వల్లే చోటు చేసు కుంటున్నాయని వాహన రంగ నిపుణులు చెప్తున్నారు. జాతీయ రహదారులపై జరుగుతున్న ప్రమాదాలకు ప్రధాన కారణాల్లో ఈ హైవే బ్లైండ్ నెస్ ఒకటని గుర్తించారు.ఇది డ్రైవర్లలో తరచూ వచ్చే ఈ మానసిక స్థితి చాలా ప్రమాదకరమని నిపుణులు అంటున్నారు. డ్రైవర్ కళ్ళు చూస్తుంటాయి కానీ, మెదడు వాస్తవ పరిస్థితిని విశ్లేషించదు.ఈ స్థితిలో వెనక, ముందున్న వాహనాలను, వాటి వేగాన్ని గుర్తించలేరు. అకస్మాత్తుగా ఎదురయ్యే ప్రమాదాలను అంచనా వేయడంలో డ్రైవర్లు విఫలమవుతారు. అలాగే రోడ్డుపై వెళ్తున్న జంతువులు, ఇతర వాహనాలు ట్రాఫిక్ హెచ్చరికలను గ్రహించలేరు. దీంతో తీవ్రమైన ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది.రాత్రి వేళల్లో అవిశ్రాంతంగా వాహనాలు నడిపినప్పుడు ఈ ఘటనలు ఎక్కువగా జరుగుతుంటాయి. డ్రైవర్లకు పని గంటలు పెరగటం, తగినంత విశ్రాంతి లేకపోవడం వల్ల హైవే అప్నోసిస్, హైవే బ్లైండ్ నెస్ వస్తాయి. అందుకే రోజు ఆరు గంటలకు మించి డ్రైవింగ్ చేయకూడదు. ప్రతి మూడు గంటల తర్వాత కనీసం 10 నిమిషాలు పాటు విశ్రాంతి తీసుకోవడం అవసరం. డ్రైవింగ్ లో ఏమాత్రం అసౌకర్యం అనిపించిన వెంటనే వాహనాన్ని పక్కకు తీసి కాసేపు విశ్రాంతి తీసుకోవాలి. అలాగే హైవే(వాన)ల్లో వాహనాల డ్రైవింగ్ ఎంత ప్రమాదకరమో ఈ గణాకాలే రుజువు చేస్తున్నాయి.

వానాకాలం రోడ్లు జారుడుగా ఉంటాయి,వేగం తగ్గించి నడపాలి. ముందు వెళ్లే వాహనాలకు మధ్య దూరం పాటించాలి. వైపర్ ట్యాంకులో లిక్విడ్ కలిపి వాష్ చేయడం వల్ల గ్లాస్స్ క్లీనింగ్ కనబడుతుంది.కారు లోపల వైపు అద్దానికి వచ్చే చెమ్మను ఏసీలోనే ఆప్షన్స్ ద్వారా తగ్గించుకోవాలి. టైర్లు నాలుగేళ్లకోసారి లేదా 35 నుంచి 40 వేల కిలోమీటర్లు తిరిగిన తర్వాత మార్చుకుంటే మంచిది. అధిక వేగంతో వాహనాలు ప్రయాణించే సమయంలో వాటి నుంచి వెలువడే పొగ,ఆయిల్ మరకలు, టైర్ల ఒత్తిడి కారణంగా రోడ్డుపై సన్నటి పొర ఏర్పడుతుంది. వర్షం కురవడం ప్రారంభమైన సమయంలోనే ఇది జారుడు స్వభావాన్ని కలిగి ఉంటుంది. అందుకే వర్షం మొదలైందని తొందరలో వేగంగా వాహనం నడపకూడదు.ఈ కాలంలో రోడ్లు, వంతెనలు, బ్రిడ్జిలు ఎక్కడ తెగిపోయి ఉంటాయో!,మనకు తెలియదు కాబట్టి ముందు రోడ్డును చూస్తు జాగ్రత్తలు పాటిస్తూ నడపాల్సిన అవసరం ఎంతైనా ఉంది.వరద ప్రవహించే మార్గాలలో ప్రయాణాన్ని నివారించాలి. తప్పనిసరిగా వెళ్లాల్సి వస్తే, వాహనం వేడింగ్ డెప్త్ (సురక్షితంగా దాటగలిగే గరిష్ట నీటిలోతు) తెలుసు కోవాలి. కారు మాన్యువల్ లేదా కంపెనీ వెబ్సైట్లో ఈ వివరాలు ఉంటాయి. నీటి లోతు ఎక్కువ ఉంటే ప్రత్యామ్నాయ మార్గాలు ఎంచుకోవాలి. నీరున్న మార్గాలో ప్రయాణించడం తప్పనిసరి అయితే మొదటి గేరులో స్థిరంగా నడపాలి. వేగం పెంచడం, తగ్గించడం చేయవద్దు.అలా చేస్తే నియంత్రణ కోల్పోయే ప్రమాదం ఉంది. అకస్మాత్తుగా యాక్సిలేటర్ తొక్కడం, బ్రేక్ వేయడం చేయవద్దు. నీటి మధ్యలో వాహనాన్ని ఆగిపోతే ఆందోళన చెందవద్దు. వెంటనే స్టార్ట్ చేసేందుకు ప్రయత్నించవద్దు. ఇంజన్ పట్టుకుపోయి (హైడ్రోలాక్)ప్రమాదం ఉంది. ఇంజన్ పై ఒత్తిడి తగ్గించేందుకు ఎయిర్ కండిషన్ ఆపాలి. దారి సరిగా కనిపించక పోతే.హజార్డు,ఫాగ్ లైట్లు ఉపయోగించాలి. నీటి ప్రవాహం నుంచి బయటకు వచ్చాక బ్రేకులు సున్నితంగా వాడాలి. వీలుంటే ఎత్తుగా ఉన్న ప్రదేశాల్లోకి తీసుకెళ్లి బ్యాటరీ డిస్కనెక్ట్ చేయాలి. మెకానిక్ ను సంప్రదించాలి. బీమా సంస్థలు ప్రతినిధికి సమాచార ఇవ్వాలి. అత్యవసర పరిస్థితుల్లో జాతీయ రహదారులైన సహాయ కేంద్రాలు టోల్ ఫ్రీ నెంబర్లకు ఫోన్ చేసి సహాయం కోరాలి. భారీ వర్షం కురుస్తున్న సమయంలో వైపర్ ఉపయోగించినా ముందు వెళ్తున్న వాహనాలు సరిగా కనిపించకుంటే కొద్దిసేపు ఆగడం ఉత్తమం.అలాగని వాహనాన్ని రోడ్డు పక్కనే నిలప కూడదు.అధిక వేగంతోప్రయాణించే వాహనాలు అదుపుతప్పితే, దూసుకొచ్చే ప్రమాదం ఉంది.ముందు వేగంగా వెళుతున్న చోదకుడు (డ్రైవర్) బ్రేక్ వేస్తే, వెనుక వచ్చేవారు గమనించేలోగనే ప్రమాదం జరిగిపోతుంది. అందుకే సెడన్ బ్రేక్ వేయకూడదు. జారే రోడ్లపై సాధారణం కంటే తక్కువ వేగంతో ప్రయాణించాలి.

ముందున్న వాహనానికి సురక్షిత దూరం పాటించాలి. రహదారిలో ఒకే లేన్ లోని ప్రయాణించాలి. ఎక్స్ ప్రెస్ అయితే మధ్యలో ఉండాలి. ముందేళ్లే వాహనాలనుఅధిగమించే ప్రయత్నం చేయవద్దు.డ్రైవింగ్ లో మొబైల్ ఫోన్ వాడడం, భారీ శబ్దాలతో మ్యూజిక్ వినడం ఆపేయాలి.అవి ఏకాగ్రత దెబ్బతిస్తాయి. వర్షం కురిసే సమయంలో డిఫార్గ్,ఎయిర్ కండిషనింగ్ ఉపయోగిస్తే అద్దాలపై పొగ మంచు ఏర్పడకుండా ఉంటుంది.ఉష్ణోగ్రతను సౌకర్య వంతమైన స్థాయిలో ఉంచాలి. ప్రయాణానికి ముందే టైర్లు మన్నిక, గాలి తనిఖీ చేసుకోవాలి. గాలి ఒత్తడి ఎక్కువ ఉన్న, తక్కువ ఉన్న ప్రమాదాలకు ఆస్కారం ఉంటుంది. వర్షం ఉన్నా, లేకున్నా వాహనం బయటకు తీసే సమయంలో అన్నీ సరిగా పనిచేస్తున్నాయో లేదా చెక్ చేసుకోవాలి. విండ్ షీల్డ్ వైపర్స్ ఆన్ చేసి చూడాలి. బ్లేడ్స్ దెబ్బతింటే మార్చుకోవాలి. వై ఫర్ కు నీరు పంప్ అవుతుందా? నాజిల్స్ పనిచేస్తున్నాయా! కనెక్షన్స్ ఎలా ఉన్నాయి? ట్యాంకులో సరిపడా నీరు ఉందా చూడాలి. హెడ్ లైట్స్ ,టెయిల్ లైట్స్ ,బ్రేక్ లైట్స్, టర్న్ ఇండికేటర్లు అత్యవసర పార్కింగ్ లైట్లు ఆన్ చేసి చూసుకోవాలి. బ్యాటరీ కండిషన్ నిర్ధారించుకోవాలి. బ్రేకులను తప్పనిసరిగా తనిఖీ చేసుకోవాలి. వర్షాకాలంలో ప్రయాణాలు చేయక తప్పని పరిస్థితుల్లో ఇలాంటి జాగ్రత్తలు పాటించి,రోడ్డుప్రమాదాల నివారణకు మన వంతు కర్తవ్యాన్ని నిర్వహించాలి.ఇలా వాహనాలు ఉన్న ప్రతి ఒక్కరి కనీస బాధ్యతగా భావించి, సురక్షిత ప్రయాణానికి వాతావరణ శాఖ ముందస్తు సూచనలు పాటిస్తే మంచిది. కొన్నిసార్లు వాతావరణ సూచనలు అంచనాలు కూడా తప్పితే,వ్యక్తిగత జాగ్రత్తలు చాలా అవసరం. ప్రయాణాలు ఎంత ముఖ్యమో.. ప్రమాదాలు జరగని ప్రయాణం అంతే ముఖ్యమని భావించండి.



**మేకిరి దామోదర్,**
**సోషల్ అనలిస్ట్,**
**జిల్లా: వరంగల్**
**ఫోన్:9573666650.**

# అధికార పక్షం దుర్వినియోగం చేసే అవకాశం

భారత పార్లమెంట్‌లో 20 ఆగస్టు 2025లో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ప్రవేశపెట్టిన 130వ సవరణ చట్టం ప్రకారం ప్రధానమంత్రి ముఖ్యమంత్రి కేంద్ర మంత్రులు 30 రోజులు తీవ్రమైన నేర ఆరోపణలతో జైలు శిక్ష అనుభవిస్తే వారు రాజీనామా చేయాలి లేదా రాష్ట్రపతి రాష్ట్రాలలో గవర్నర్లు వారిని 10 నుంచి తొలగించాలి ఆర్టికల్ 74, 164,239 AA ప్రకారం కేంద్ర రాష్ట్రాలతో పాటు ఢిల్లీలోని మంత్రులకు ఆటోమేటిక్ పద్ధతిలో పదవుల నుంచి తొలగించడం ఇదే నిబంధన కేంద్రపాలిత ప్రాంతాలకు వర్తించడం చేయడం జరిగింది. ప్రతిపక్షా లు తీవ్రస్థాయిలో విమర్శలు చేయడం ఏ ఒక ప్రతిపక్ష పార్టీ కూడా అనుకూలంగా దీనిపై మాట్లాడకపోవడం జరిగింది తీవ్ర నిరసనలో పార్లమెంట్ ఆమోదం పొందిన ఈ బిల్లు అభ్యంతరాలు ఉంటే జైంట్ పార్లమెంటరీ కమిటీకి నివేదిక పంపి మార్పులు చేర్పులు చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది ప్రతిపక్షాల అభ్యంతరాలు కూడా సమంజసమైనవి కారణం ఈరోజు స్వతంత్రంగా పనిచేస్తున్న అని చెప్పుకుంటున్న సిబిఐ ఈడి ఎన్నికల సంఘం స్వతంత్రత ఏ పటిదో అర్థం అయ్యే ఉంటుంది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జగన్,చంద్రబాబు లు ఇద్దరు ఒకరిని ఒక్కరు సి.ఐ.డి విచారణ పేరుతో అరెస్ట్ చేయడం,,దీన్ని ఆయుధంగా మలుచుకొని జగన్ పై కేసులు పెట్టడం,రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు, కేంద్ర ప్రభుత్వ సంస్థలు అధికార పార్టీ చేతుల్లో ఉండడం వాటి కనుసన్నుల్లోనే పనిచేయడం జగద్వితీతం ప్రత్యర్థులను రాజకీయ సమాధి చేయడానికి ఇది ఒక సాధనం అవినీతి నిర్మూలన పేరుతో 30 రోజుల నిబంధన దుర్వినియోగం కాదని మనం ఎట్లా చెప్పగలం న్యాయస్థానాలు కూడా సత్వర న్యాయాన్ని అందిస్తాయి అని చెప్పడానికి వీలు లేదు కొన్ని సంవత్సరాల తరబడి ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులు శిక్షలు ఖరారు కాక రాజకీయాల్లోనూ అధికారంలోను కొనసాగుతున్నారు ఉద్దేశపూర్వ కంగా పెట్టే కేసులు నుండి బెయిల్ పొందడానికి సత్వరం వీలు కాకపో వచ్చు దీనివల్ల రాజకీయ ప్రత్యర్థులను అణిచివేయడాని కి ఒక సాధనంగా ఉపయోగపడుతుంది ఆంధ్రప్రదేశ్ ప్రత్యర్థి ప్రత్యర్థి పార్టీల అణిచివేయ డానికి వేయడానికి కనీస నిబంధనలు కూడా పోలీసు వారు పాటించడం లేదు పోలీసు వారు కూడా అధికార ఒత్తిడికి లొంగి వారు పనిచేస్తున్నారు కనుక ఈ చట్టం దుర్వినియోగం అయ్యే అవకాశం ఎక్కువ అయితే రాజ్యాంగ నిపుణులతో కూడిన ఏ పార్టీకి సంబంధం లేని నిబద్ధత కలిగిన వ్యక్తుల కమిటీ నియమించి వీటిని పరిశీలించడానికి స్వతంత్ర అధికా రాలు గల వ్యవస్థ రూపొందించాలి ముఖ్యంగా అరిస్టాటిల్ చెప్పినట్టు మంచి పౌరులు మంచి రాజ్యాన్ని సృష్టిస్తారు చెడ్డ పౌరులు చెడ్డ రాజ్యాన్ని సృష్టిస్తారు ప్రజల్లో చైతన్యం పెరిగి నిజాయితీపరులను ఎన్నుకోవాలి అవినీతి పరులను ఏ పార్టీలో ఉన్న ప్రజలు గుర్తించి తగిన శాస్తి చేయాలి అందుకే చైతన్యవంతమైన సమాజమే అవినీతి నిర్మూలనలో అవసరం.

ఉమాశేషారావు వైద్య

**లెక్చరర్ ఇన్ పాలిటిక్స్**
**కామారెడ్డి**
**9440408080**

# సాహితీ వనంలో విహరించాలని..

నా మనసులో పిడికెడు అక్షరాలు నింపుకున్న
నేలపై విస్తారంగా చల్లుకొనేందుకు
బ్రతుకు పంటను పండిస్తూ
ఆ సంపదతో శాశ్వత ఆనందం పొందాలని...

మది పలకరించే భావాలను
కాగితపు క్షేత్రంలో విసురు తున్నా
అలసట లేని అక్షర సేద్యములో తిరుగుతూ
కవితా ఫలాలను సృజిస్తున్నా...

కనురెప్పలో దాచుకున్న దృశ్యాన్ని
కళ్ళముందు వర్ణ చిత్రలంలా చూపేందుకు
ప్రకృతి వనములో విహరిస్తూ
అక్షర వర్ణాన్ని అద్దుకుంటున్నాను..

నా ఊహలకు రెక్కలు తొడుక్కొని
విశాల ప్రపంచముపై వాలిపోవాలని
అక్షరాల ఆలంబనలో ఎగురుతూ
విశ్వశాంతికి గీతాలు వినిపించాలని..

మనసు గర్భములో పుడుతున్నాయి
శూన్యము నుంచి వెలుగులోకి వచ్చేందుకు
నాణ్యమైన చరిత్ర సాక్షీభూతంగా
కాలము నిండా ప్రవహించి
సాగేందుకు..

నా జీవితపు తనువు చెట్టుకు
అక్షర సువాసనలు అద్దుకుంటూ
వీలున్నంతవరకు వ్యాపించుకుంటూ
సాహితీ వనములో విహరించాలని...

**కొప్పుల ప్రసాద్**
**నంద్యాల**
**9885066235**

# పఠనం, రచన, ఉద్యమ నడకలలో అదే ఉత్సాహం

**(నిన్నటి తరువాయిభాగం)** ఆయా రాష్ట్రాల బీసీ కమిషన్ నివేదికల అనువాదాలను పంచి, ఉచితంగా వచ్చే సౌకర్యాలను వివరించడం జరిగింది. అన్ని విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్స్లర్లను బీసీ కమిషన్ కార్యాలయానికి పిలిచి విద్యార్థులలో బీసీలు, ఉద్యోగులలో బీసీలు, ఖాళీలు, ఉపాధికల్పనకు సంబంధించిన విషయాలను చర్చించడం జరిగింది. బీసి రిజర్వేషన్ కోటాను పాటించని వారికి నోటీసులు ఇవ్వడం జరిగింది. రాష్ట్రంలో బీసీల చైతన్యం పెంచడంలో కమిషన్ చైర్మన్‌గా బిఎస్ రాములు తన విధులను మించి కృషి చేశారు.

భారత రాజ్యాంగాన్ని క్షుణ్ణంగా పరిశీలించి దాని ప్రాముఖ్యతను విప్పి చెప్పారు. రాజ్యంగంలో ఏముందో తెలుసుకోవలసిన అవసరం ప్రతి ఒక్కరికి ఉందన్నారు. అప్పుడే మన హక్కులను అడిగే వీలుంటుంది. రాజ్యంగంలో పొందుపర్చుకోవడం మాత్రమే కాకుండా వాటిని ఆచరణలోకి తెచ్చుకోవడమే అసలు కర్తవ్యమని తెలిపారు. ఆర్టికల్ 17లో అంటరానితనాన్ని నిషేధించినా ఆది సమాజంలోంచి పూర్తిగా తొలగించుకోలేక పోయాం. ఆ వైపు సమాజం, ప్రభుత్వం కృషి చేయాలన్నారు. ఓబీసీలకు, మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లకోసం ఉద్యమించే అవసరం నొక్కి చెప్పారు. ఈ అంశాలను వివరిస్తూ 'బీసీ నోట్‌బుక్' అనే పుస్తకం రాశారు. దీని ప్రతిని ఫిబ్రవరిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అందజేశారు. దీనిని 64 పేజీల్లో 'భారత రాజ్యాంగం ముఖ్యాంశాలు పేరుతో తీసుకొచ్చారు. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా రాజ్యాంగం ప్రతిని అందజేస్తోంది. ఇలా దేశమంతా చేస్తే చిన్ననాటి నుండే ప్రజాస్వామ్య విలువలు, ఓటు హక్కు, వివిధ ఆర్టికల్స్ విశేషాలు తెలిసే అవకాశముంది. దాంతో పౌరులుగా తమ హక్కులు, బాధ్యత బాల్యం నుండే అలవడుతుంది. ప్రభుత్వాలు చేయని పనిని తానే భుజాలపై వేసుకొని రాజ్యాంగంలోని ప్రధాన ఘట్టాలను సంక్షిప్తంగా బిఎస్ పుస్తకాల రూపంలో అందిస్తున్నారు.

7. కుటుంబ జీవితం : ఒక ఉద్యమకారుడు, అంకితభావం కల రచయిత, కళాకారుడు తన జీవన పయనంలో కుటుంబానికి ఏమి ఇచ్చాడో, ఆయనవల్ల కుటుంబం ఏమి కోల్పోయిందో చెప్పాలంటే దానికి ఆ వ్యక్తి భార్య, పిల్లలను మించినవారెవరూ ఉండరు. ప్రసిద్ధ హిందీ రచయిత మున్షి ప్రేమ్ చంద్ భార్య శివరాణీదేవి ఆయన గురించి 'ఇంట్లో ప్రేమ్‌చంద్' అనే పుస్తకం రాసింది. ఏమి రాయని రోజు తనకు తిండి తినే హక్కు లేదని ప్రేమ్‌చంద్ అనేవాడని ఆ పుస్తకంలో రాశారు. ప్రముఖ నక్సలైట్ నాయకుడు కొండపల్లి సీతారామయ్యతో తన జీవితం గడిచిన తీరును 'నిర్జన వారధి' అనే పుస్తకంలో కోటేశ్వరమ్మ ఉన్నదున్నట్లు రాశారు. బిఎస్ రాములు ఉద్యమ, ఉద్యోగ, తాత్విక జీవితంలో ఎదురైనా ఆటుపోట్లు ఆయన భార్య, పిల్లలకే అనుభవపూర్వకంగా తెలుసు. కుటుంబ సభ్యుల ద్వారా ఇలాంటి ఘటనలు పుస్తకరూపంలో రావడం సాహిత్యానికి అరుదైన చేర్పుగా చెప్పవచ్చు. బిఎస్ రాములు జీవితంలోని ఎత్తుపల్లాల్లో, చీకటి వెలుగుల్లో, కష్టసుఖాల్లో భార్యా పిల్లలు సమంగా తోడున్నారు. ఇంకా చెప్పాలంటే ఆయన కన్నా ఎక్కువగానే ఇబ్బంది పడ్డారనవచ్చు. రహస్య జీవితం గడిపే కామ్రేడ్లకన్నా సమాజంలో ఉండే కుటుంబ సభ్యులే ఎక్కువ క్షోభ అనుభవించవలసి వస్తుంది. వారి ఇళ్లపై రాత్రనక, పగలనక పోలీసుల తనిఖీలు, స్టేషన్‌కు రప్పించడాలు, సంబంధీకులను మానసిక, శారీరక హింసల పాల్జేయడం నిత్యకృత్యమవుతుంది. ఆ రోజుల్లో నక్సలైట్ కుటుంబాల బతుకుల్ని పోలీసులు దుర్భరం చేసేవారు. ఇళ్లలోని తిండి గింజలను పారబోసేవారు. చేదబావుల్లో కిరోసిన్ పోసేవారు. ఇళ్లను కూల్చేసేవారు. వీటికెవరు అతీతులు కారు.

1973లో ఆయన జీవితంలోకి వచ్చిన శ్యామల మధ్యతరగతి కుటుంబానికి చెందిన బీడీ కార్మికురాలే. 1975లో బిఎస్ రాములు సర్కారు కొలువులో చేరినా ఆయన విప్లవ సాహిత్య రచన, పార్టీ కార్యాకలాపాలోనే బిజీగా ఉండేవారు. అప్పటికే కథా రచయితగా గుర్తింపు వచ్చింది. విరసం, రాడికల్, పౌరహక్కుల సంఘాల్లో బాధ్యుడిగా క్షణం తీరిక లేకుండా ఉన్న బిఎస్ కుటుంబానికి కేటాయించిన సమయం తక్కువే. స్థిర ఉద్యోగం వచ్చాక సొంత ఇంటి కోసం జగిత్యాలలో మిషన్ కాంపౌండ్‌లో స్థలం కొనుక్కొని నిర్మాణం చేపట్టారు. అది పూర్తి కాకుండానే ఆయన రహస్య జీవితంలోకి



వెళ్ళవలసి వచ్చింది. ఇంటికింకా తలుపులు బిగించలేదు. గోడలకు సిమెంట్ పూత కాలేదు. నేలపై రాళ్ళు పరవలేదు. అలాంటి ఇంట్లో కూడా ఉండనీయకుండా పోలీసులు ఇబ్బంది పెట్టారు. దాంతో టాకా పక్క సందులోని పాత ఇంటికి మారడం జరిగింది. బి.ఎస్. తల్లి లక్ష్మీరాజుతోపాటు శ్యామల బీడీలు చుడుతూ నలుగురు కొడుకులతో అయిదేళ్ల పాటు ఒంటరిగా బతుకు బండిని లాగింది. పిల్లల చదువుకు స్కూల్లో ఫీజు చెల్లించలేని పరిస్థితి. అప్పటికే బిఎస్ మిత్రుడైన ధరన్‌బాబు ఆ పిల్లల బడిలో పనిచేస్తున్నందువల్ల కరస్పాండెంట్ ఇట్టె ప్రభాకర్‌ను ఒప్పించి ఖర్చు లేకుండానే చదువు సాగేందుకు తోడ్పడ్డారు.

పిల్లల పేర్లు పాణిగ్రాహి, శ్రీకాంత్, కిరణ్, నరేష్. బిఎస్ రహస్య జీవితంనుండి బయటికి వచ్చిన 1990 నాటికి పాణిగ్రాహి ఇంటర్ పూర్తి చేసి ఎంసెట్ పరీక్ష రాశాడు. బిటెక్, ఎంటెక్ తరవాత ఉద్యోగంలో చేరి కంపెనీ తరఫున అమెరికా వెళ్ళాడు. 'పాణిగ్రాహి 1998లో అమెరికాలో కాలు మోపిన తరువాత మా అందరి జీవితాలలో ఒక మలుపు, ఒక ధైర్యం, ఒక ఆత్మ విశ్వాసం, ఆశలతో ఊహలలో మరింత ఉన్నత శిఖరాలకు నిచ్చెనలు వేయడం మొదలైంది. తమ్ముళ్ల చక్కగా చదువుకోవాలని డబ్బు పంపుతూ సలహాలు ఇస్తూ మార్గదర్శనం చేశాడు పాణి. అలా ఒకరిని మించి ఒకరు ఎదిగారు. పాణి ఇలా మా ఇంట ప్రపంచీకరణ యుగంలో నూతన తరానికి వారధి 'అని రాసుకొని బి ఎస్ తమ సంతృప్తిని వ్యక్తపరిచారు. ప్రస్తుతం పాణిగ్రాహి, శ్రీకాంత్ ఇద్దరు అమెరికాలో, కిరణ్ ఆస్ట్రేలియాలో, నరేష్ ఐర్లాండ్ లో ఉంటున్నారు. పిల్ల పాపలతో హాయిగా ఉన్న వారితో గడిపేందుకు బి ఎస్, శ్యామల విదేశీ యాత్రలు చేస్తుంటారు. వెనక్కి తిరిగి చూసుకుంటే ఊహకందని మార్పులు వీరి జీవితాల్లో కనబడతాయి. ఇంతకన్నా జీవనసాఫల్యం ఇంకేముంది అనిపిస్తుంది. ముళ్ల బాటలోంచి పూలపై వారి అడుగులు సాగే అవకాశం కొడుకులు ఆ దంపతులకు అందించారు. జీవితాలు సగం దాకా కష్టాల్లో గడిచాక బిఎస్ రాములు, శ్యామల ఇరువురికి ఊహించని మెరుగైన, చింతలు లేని, ఉన్నతమైన జీవితం లభించింది. 2003 లో హైదరాబాద్‌కు వచ్చేసాక తన రచన, ఉద్యమ బాటను మరింత ఉత్సాహంగా కొనసాగిస్తున్నారు.


యాభయవ ఏట నుండి పుట్టిన రోజులు జరుపుకోవడం బిఎస్‌కు అలవాటుగా మారింది. వాటిని కూడా సాహితీ కార్యక్రమాలుగా మార్చడం మరో ప్రత్యేకత. ఆ వేడుకలో పలువురు ప్రసిద్ధ రచయితలను ఆహ్వానించి, వారిని సత్కరించడం, ఇంకా యువ రచయితలను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో పురస్కారాల ప్రధాన చేయడం జరుగుతోంది. 50వ జన్మదిన వేడుకలు జగిత్యాలలో జరిగాయి. ఆ సాహితీ సమావేశానికి జ్వాలాముఖి, శీలా వీర్రాజు, అంపశయ్య నవీన్, ఆడెపు లక్ష్మీపతి లాంటి దిగ్గజ రచయితలు పాల్గొన్నారు. ఆ తర్వాత సంవత్సరం డా॥ సి. నారాయణరెడ్డి, ఎన్.గోపి తదితరులతో విశాలసాహితీ పురస్కారాల సభ ఒక పెద్ద సినిమా హాలులో జరిగింది. 53 వ జన్మ దిన సందర్భంగా 2001లో బిఎస్ రాములు కథా పురస్కార సత్కారం విజేతలకు దాశరథి రంగాచార్య చేతుల మీదుగా జరిగింది. ఈ పురస్కారాన్ని ద్వా. నా. శాస్త్రి, బోయ జంగయ్య, అంబల్ల జనార్దన్, పి. చంద్, కుప్పిలి పద్మ, కాలువ మల్లయ్య అందుకున్నారు. 2004లో తెలుగు యూనివర్శిటీ ఆడిటోరియంలో నాలుగు రోజులపాటు నిర్వహించిన కథావర్కుషాపులో సి. నారాయణరెడ్డి, గూడూరి సీతారాం, రవ్వా శ్రీహరి, కొలకలూరి ఇనాక్, ఎస్వీ సత్యనారాయణ, తెల్కపల్లి రవి తదితర ఉద్దండ పండితులు 70 మంది రిసోర్స్ పర్సన్స్‌గా క్లాసులు చెప్పారు. 2008లో జరిగిన షష్టిపూర్తి సభలో సి నారాయణరెడ్డి గౌరవ అతిథిగా వచ్చారు. ఆయన ద్వారా గూడూరి సీతారాం, సింహప్రసాద్ తదితరులు సత్కారం అందుకున్నారు. 70 వ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఖైరతాబాద్ తరఫున నిదానకవి నీరజ ఆధ్వర్యంలో బి.ఎస్. సాహిత్యంపై జాతీయ సదస్సుతోసహా ఐదు రోజులపాటు రవీంద్రభారతిలో సాహిత్య సమావేశాలు నిర్వహించారు. అదే బాటలో వీరి 75వ జన్మదిన వజ్రోత్సవం 23 ఆగస్టు 2023నాడు లాంఛనంగా మొదలయింది. వారి గృహంలో జరిగిన ఈ కార్యక్రమానికి సమీప మిత్రులు, కొందరు సాహితీవేత్తలు హాజరయ్యారు. ఈ 23వ తేదీతో బిఎస్ అమృతోత్సవ పతాక సన్నివేశం. ఆయన జీవితంలో ఇదొక అపూర్వఘట్టం. ఇప్పటికీ పఠనం, రచన, ఉద్యమ నడకలలో అదే ఉత్సాహాన్ని బి ఎస్ రాములు కొనసాగుతున్నారు. ఆయన సామాజిక చింతన ఏమాత్రం తగ్గలేదు. ఇలాంటి ఎన్నో జన్మదినాలను ఫలవంతంగా, మరింత స్ఫూర్తివంతంగా మలుస్తూ, జాతిని జాగృతం చేస్తూ ఆయన జీవనం మున్ముందుకు సాగాలి

**– బద్రి నర్సన్**
**ఫోన్: 9440128169**

## సామాజిక స్పృహతో...
# రేపటి కాలం కవిత్వం

Poets are the unacknowledged legislators of the world అంటారు షెల్లీ. ఎదిరెపల్లి కాశన్న కొన్ని సందర్భాల్లో రాసిన కొన్ని కవితలు చదివితే మనకు షెల్లీ మాటలు గుర్తుకు వస్తాయి. మూల చుక్క, తిరుగబడే నిషిద్ధన్ని తర్వాత ముచ్చటగా మూడోసారి తనదైన శైలి కవనాలతో సమాజాన్ని ప్రభావితం చేయడానికి "రేపటి కాలం" పేరుతో మన ముందుకు వచ్చారు కాశన్న."ఆకలి, అవమానం, అంటరానితనం, పేదరికం నన్ను వెంటాడినవి.

ఆ గాయాల బాధలు అధిగమించి సామాన్య ప్రజలకు జరుగుతున్న అన్యాయాలపై గొంతెత్తుతూ, ఎన్నో ప్రజా ఉద్యమాల్లో పాల్గొంటూ 'అస్తిత్వ చైతన్యం' కోసం కవిత్వం ద్వారా సమాజ పోకడలో ప్రశ్నిస్తూనే ఉంటానంటారు" కవి. "పుట్టలా పెరిగిన ఆస్తులుంటే/ పెద్దల సభ కు అర్హులు/త్యాగం సేవ/సామాజిక న్యాయం దండగ"అంటూ పుస్తకంలోని మొదటి కవితలోనే నేటి రాజకీయాలపై 'అందరిదీ అదే దారంటూ 'వ్యంగ్యాస్త్రాలు సంధించారు. మాట్లాడాల్సిన సమయంలో మౌనంగా ఉన్నవాళ్లు పోట్లాడాల్సిన సమరంలో వెనకడుగు వేసిన వాళ్ళు పదవుల పందెంలో విజేతలైంద్రు! అంటూ తన అసహనాన్ని



అక్షరాలుగా వ్యక్త పరుస్తున్నారు. విజయం అనేది తొలిమెట్టు, రేపటి కాలానికి ఆమె విజయపతాకమనీ, నికత్ విజయాన్ని,స్వర్ణ పతాకాన్ని తెలంగాణ కీర్తిగా అభివర్ణించారు. ఓ కవితలో కులం కంపుతో నిండిన కడుపులను చూడండి/దేశం వెనుకబడడానికి మీలాంటి అజ్ఞానులే /అంటూ తన అక్షరావేశాన్ని ప్రదర్శిస్తారు.


వీరుల త్యాగాన్ని పడమరలో ఉరితీస్తే/తూర్పున ఉదయిస్తుంది!! అంటూనే శాంతి మార్గంలో మబ్బులెన్నో కమ్మినా / విప్లవ తోవన చైతన్యపు పోరుతో నిరంతర గానం చేస్తున్నారు. చిన్న మొక్కను చూసి ఆకాశానికి జ్వరం మొదలైంది! కళ్ళు మూసుకొని పిల్లి పాలు తాగుతుంది/అబద్ధం ఏనాటికీ నిజం కాదంటూ... ఇంకా యుద్ధం మొదలవ్వలేదని ఇప్పుడిప్పుడే కాస్త భూమి వేడెక్కుతుందని ముందస్తుగా హెచ్చరిస్తున్నారు. ఎదుగుతున్న కొద్దీ/కాలం ఆత్మవంచనకు గురి చేసిందని, ప్రలోభాల ఉచ్చులో పడి పతనం దరికి చేరితే, వాళ్ళు చేసే తప్పుడు పనులకు శిక్ష మనం అనుభవించాలంటూ క్షమించరాని నేరాన్ని లెక్కించారు. అధికారాలు మీకు/అవమానాలు మాకు/ నీటిమీద రాతల/గాలి మాటల, బూటకాలే నీదంతా/ శూన్య హస్తాల స్వాతంత్ర్యం! మాకెందుకంటూ మేము మనుషులమే/ఈ దేశ మూలవాసుల బతుకుల గురించి గట్టిగానే ప్రశ్నించారు. పనికిరాని పాఠాలు చెప్పే కన్నా/ జాతీయవాదం నూరి పోయండి/మనకు, దేశానికి మంచిదే పంతుళ్లూ/ ఇకనుండైనా దేశభక్తి పాఠాలు బోధించండంటూ దేశాన్ని రక్షించడం కోసం... ఉపాధ్యాయులు నేటి నవభారత నిర్మాణంలో విద్యార్థుల్ని కీలక భాగస్వాములుగా మార్చమని ఓ కవితలో చెప్పారు.

దేశ స్వాతంత్రం కోసం ఉరికంబాన్ని ముద్దాడిన భగత్ సింగ్, ప్రపంచం మెచ్చిన లౌకిక,దృఢ రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్, శాంతి,అహింస మార్గాలతో మన దేశ స్వాతంత్ర్యానికి బాటలు వేసిన మహాత్మా గాంధీజీ వంటి మహానుభావుల త్యాగ పరిమళాలను తన అక్షరాల గుండా ప్రసరింప జేశారు.

అతని పాట రోదన/రోదనే మంచి పాట/కన్నీటి చుక్క ఒక దృశ్యం/ ఒక్కటొక్కటిగా రాలి సముద్రమైతది/దాహంతో దేపరిల్లుతున్న పెదాలు/ వినసొంపైన పాటను/చెవులు రెక్కించి వింటున్నాయి/ఒకడు పుడతాడు/సమాజంకై జీవిస్తాడు!! వంటి బలమైన వాక్యాలు పుస్తకంలోని చాలా కవితల్లో పాఠకుల్ని ప్రభావితం చేస్తూనే ఉంటాయి. మనలోని ప్రశ్నల్ని మనమే ప్రశ్నించుకొని, జవాబు వెతుక్కోమంటూ కొంచెం ఘాటుగానే చెప్తుంటాయి.

ఇవి చౌకీదారు మాటలా/ చౌకబారు మాటలా/చావు నోట్లో తలపెట్టి ప్రజలు మింగలేక కక్కలేక చస్తున్నారు/ ఆకలి చావుల్లో,అత్యాచారాల్లో, హత్యల్లో నా దేశం ప్రపంచంలోనే నెంబర్ వన్! అంటూ ఆవేదన తడిసిన అక్షరాలతో తన వ్యక్తిగత అభిప్రాయాన్ని వెల్లడించారు రచయిత. జీవన పోరాటంలో ఆమె రాల్చిన కన్నీటి చుక్కలు మేఘమై,ఒక రాగమై వెళ్ళిపోయిందని, నువ్వు నా కళ్ళ ముందు లేని వేళ/నిన్ను ప్రపంచానికి పరిచయం చేస్తున్న/కన్నీటి సిరానై రాస్తున్న..! అమ్మా ...అంటూ రచయిత తన అమ్మ గురించి నీ ముద్దుల కొడుకుగా నన్ను గారాబంగా పెంచావు కదా..! అందుకే నువ్వంటే నాకు చాలా ఇష్టం అమ్మ..! నీకు వందనం అంటూ అమ్మ జ్ఞాపకాలలో... కొన్ని కన్నీటి చుక్కలను రాలుస్తారు. పాఠకుల గుండెల్ని తన కన్నీటి అక్షర తడిలో తడిసిపోయేలా చేశారు. ఎర్ర బస్సుగా పురుడు పోసుకుని పల్లె వెలుగై వికసించి పొద్దుతో పోటీపడుతున్న ఆర్టీసీ జీవితాంతం పోరాటమంటూ ఆర్టీసీ కార్మికుల గురించి, ప్రయాణికుల గురించి తనదైనశైలిలో ఓ కవితలో పేర్కొన్నారు.

ఇలా పుస్తకం నిండా అన్ని కవితల్లో సామాజిక అంశాలను ముడిపెట్టి,ప్రజా సమస్యలపై కొంచెం వ్యంగంగా, కొన్ని సందర్భాల్లో సూటిగా కాశన్న తన ఆలోచనలను అక్షరాగ్నులుగా మలిచారు. ఎవరు అవునన్నా కాదన్నా రేపటి కాలం నలుపుదే!! అంటూ ఒక కవితలో తన ఆత్మవిశ్వాసాన్ని ప్రకటించారు. కాశన్న ఆలోచనలతో,భావాలతో మనం ఏకీభవించిన, ఏకీభవించకపోయినా సరే..! ఆయన రచనలు చదివి మనం విశ్లేషించవచ్చు. ఆయన నమ్ముకున్న సిద్ధాంతం,ఆయన జీవన విధానం ఏదైనాప్పటికీ ప్రజాస్వామ్య బద్ధంగా కాశన్న రచనలను మనం స్వాగతించి ఓ కరచాలనం అందిద్దాం. అంతిమంగా ఏం గెలుస్తుందో.. "రేపటి కాలం" మనుగడకు,సత్యానికి వదిలేసి వారి కలం నుంచి ఇంకా ఎన్నో కవిత్వ సంపుటాలు రావాలనీ, అభినందిస్తూ... మనఃస్ఫూర్తిగా ఆహ్వానిద్దాం.



**ఫిజిక్స్ అరుణ్ కుమార్**
**9394749536**

# ఇందిరమ్మ రాజ్యంలో అన్ని గ్రామాలు అభివృద్ధి



**వనపర్తి బ్యూరో, ఆగస్టు 23 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో నేడు పనుల జాతర కార్యక్రమం కొనసాగుతుందని అందులో భాగంగానే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు నిర్వహిస్తున్నామని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శనివారం నియోజకవర్గ పరిధిలోని పెద్దమందడి, వనపర్తి, శ్రీరంగాపురం మండలాల్లో పర్యటించిన ఆయన గ్రామపంచాయతీ కార్యాలయాలను ప్రారంభించి, అంగన్వాడి నూతన భవన నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు. ముందుగా పెద్దమందడి మండల బుగ్గపల్లి తండాలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. నేడు తండాలను గ్రామపంచాయతీలుగా గుర్తించి వాటి పరిపాలన సౌలభ్యం కోసం నూతన గ్రామపంచాయతీ భవనాలను ఏర్పాటు చేయించామన్నారు. అనంతరం వెల్టూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్వాడీ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడే ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని అడ్డాకల్ మండల పరిధిలో బలిజిపల్లి, కన్మనూర్, చిన్న మునగాళ్ చేడు, పెద్ద మునగాలచేడ్, మూసాపేట్, మండలంలోని మహమ్మద్దుసేన్ పల్లి గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు రేషన్ కార్డులు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , వనపర్తి నియోజకవర్గాన్ని దత్తత తీసుకున్నారని ఈ క్రమంలోనే వనపర్తి నియోజకవర్గానికి అదనంగా మరో 3500 ఇండ్లు అదనంగా కావాలని కోరగా అందుకు ఆయన సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం స్కూల్ తాండ లో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయ భవనాన్ని ఆయన ప్రారంభించారు. అమ్మపల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. వనపర్తి మండలం పెద్దగూడెం గ్రామంలో ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం పెద్దగూడెం తండాలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం నాచహళ్లి గ్రామంలో నూతన అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. శ్రీరంగాపురం మండలం నాగసాని పల్లి గ్రామంలో నూతన ఇందిరమ్మ ఇంటిని నిర్మించు కొన్న గొల్లవాల గోవిందమ్మ గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే దంపతులిద్దరికీ నూతన వస్త్రాలను అందించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇంటి యజమాని కురుమూర్తి మాట్లాడుతూ సొంత ఇంటిని నిర్మించుకోవాలని ఏళ్ల తెరపడి ఎదురుచూసిన నిర్మించుకోలేకపోయామని నేడు ఇందిరమ్మ రాజ్యంలో మా సొంత ఇంటి కల నెరవేరిందని ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శాసనసభ్యులు మేఘా రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దమందడి మండలం వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసిలు వెంకటస్వామి,రమేష్ గౌడ్, వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్, మణిగిళ్ల తిరుపతిరెడ్డి, నాయకులు సాయి చరణ్ రెడ్డి , వెంకటేశ్వర్ రెడ్డి, రమేష్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, గట్టు యాదవ్, గోపాల్ నాయక్,ఆంజనేయులు,నాయక్, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు,వనపర్తి మండల మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, శంకర్ నాయక్, వాల్య నాయక్, చంద్రశేఖర్ రెడ్డి, పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి, ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, శ్రీహరి రాజు, దయాకర్ రెడ్డి, రంజిత్ కుమార్, యుగేందర్ రెడ్డి, బీరం రాజశేఖర్ రెడ్డి, వెంకటయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్టర్ అశోక్ కుమార్ సస్పెండ్



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 23 (జనం సాక్షి) :** కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్టర్ అశోక్ కుమార్ సస్పెండ్ కు గురయ్యారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లిలో నిషేధిత జాబితాలో ఉన్న ప్రభుత్వ భూమిని నిబంధనల విరుద్ధంగా ఓ వ్యక్తిపై రిజిస్ట్రేషన్ చేయడంతో అధికారులు ఆయనపై సస్పెండ్ వేటు వేశారు. బాచుపల్లి లోని సర్వే నెంబర్ 83 లో ఈ వివాదాస్పద భూమి ఉంది. ఇట్టి భూమిని నిబంధనల విరుద్ధంగా వ్యక్తిగత ప్రయోజనాలను ఆశించి రిజిస్ట్రేషన్ చేపించినట్లు పై అధికారులకు ఫిర్యాదు అందడంతో సమగ్ర విచారణ జరిపిన అధికారులు ఆయనకు సస్పెండ్ ఆర్డర్ జారీ చేసినట్లు ప్రాథమిక సమాచారం.

## ఏటీసీలో జాయిన్ అయిన అభ్యర్థులను అభినందించిన అదనపు కలెక్టర్



**గద్వాల నడిగడ్డ, ఆగస్టు 23 (జనం సాక్షి) :** అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు బి. నర్సింగ్ రావు తన ఛాంబర్, లో ఐడిఓసి టి-గేట్ టీం, గద్వాల, ఏటిసిలో జాయిన్ అయిన విద్యార్థులతో జరిగిన సమావేశం నిర్వహించి విద్యార్థులను అభినందించారు. తెలంగాణ ప్రభుత్వం ఏ టి సి సెంటర్ లను నిర్మించి యువత కు అడ్వాన్సడ్ టెక్నాలజీ లో శిక్షణ ఇస్తూ, నిరుద్యోగ యువత కు ఉపాధి అవకాశాలు కల్పిస్తుంది అని, ఈ అవకాశన్ని యువత ఉపయోగించుకోవాలని కోరారు. ఏటీసీ లో మొత్తం 172 సీట్లు ఉండగా 110 సీట్లు ఫిల్ అప్ అయ్యాయి అని తెలిపారు. ఈ సందర్భంగా ఏటీసీ పాట ను కూడ విని టి గేట్ టీం ని అభినందించారు. ఈ సమావేశంలో టి గేట్ కమిటీ చైర్మన్ పి. జె. మహేష్ కుమార్, సభ్యులు, ప్రిన్స్ ఆర్గనైజషన్ గిరి, నిర్మాన్ ఆర్గనైజషన్ శరత్ పాల్గొన్నారు.

## సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి



**మానవపాడు, ఆగస్టు 23 (జనం సాక్షి) :** ఉద్యోగుల పాలిట శాపంగా మారిన సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని స్థానిక మానవపాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో.. ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు. వీరితోపాటు తహసిల్దార్ కార్యాలయంలో, జడ్.పి.హెచ్.ఎస మానవ-పాడు, జల్లాపురం, చెన్నిపాడు మరియు ప్రాథమిక పాఠశాలలో కూడా ఉద్యోగ ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. టీఎస్ సిపిఎస్ ఈ యు గద్వాల జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ద అందాలపాడు ప్రధానోపాధ్యాయుడు పి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ ను రద్దు త్వరగా చేయాలని జీవో నెంబర్ 28ను వెంటనే రద్దుచేసి దాదాపు రెండు లక్షల 50 వేల మంది ఉద్యోగ ఉపాధ్యాయులకు మేలు చేయాలని శనివారం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాఘవ, నరేందర్ రెడ్డి, సరళమ్మ, జయమ్మ, శ్రీధర్ రెడ్డి, నిరంజన్, ప్రవీణ్, నాగరాజు, శంకర్, అరుణ, మహేష్, మేరీ, ఓబులమ్మ, సుబ్రహ్మణ్యేశ్వర్ రెడ్డి, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహాస్వామి కృప ప్రజలందరిపై ఉండాలి

- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**కేశంపేట్, ఆగస్టు 23 (జనం సాక్షి) :** శ్రీ పానకాల లక్ష్మీనరసింహా స్వామి కృప ప్రజలందరిపై ఉండాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మండల పరిధిలోని సంతాపూర్ గ్రామంలోని అటవీ ప్రాంతంలో కొండపై వెలసిన శ్రీ పానకాల లక్ష్మీ నరసింహా స్వామి ఉత్సవాలను గ్రామస్తులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉత్సవాలలో భాగంగా స్వామి సన్నిధిలో భక్తులు భక్తిశ్రద్ధలతో సామూహిక వ్రతాలు చేశారు. ఆఖరి కొండపై వెలసిన స్వామిని దర్శించుకొన్నారు. ఉత్సవాలకు ఎమ్మెల్యే హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ దైవచింతనను కలిగి ఉండాలని అన్నారు. అటవీ ప్రాంతంలో వెలసిన లక్ష్మీ నరసింహా స్వామి సన్నిధిలో భక్తులకు సదుపాయాలు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. గ్రామస్తుల కోరిక మేరకు త్వరలో ఈ ప్రాంతానికి విద్యుత్ సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చారు. గ్రామానికి చెందిన గాండ్ల అంజయ్య భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ఎమ్మెల్యేను స్థానిక నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ



జెడ్పిటిసి తాంద్ర విశాలా శ్రావణ్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పట్లూరి జగదీశ్వర్, కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు రాణి, నాయకులు పల్లె ఆనంద్, కరుణాకర్ రెడ్డి, సురేష్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, బీజారపు అంజయ్య, గిరి యాదవ్, రాజు, కోదూరు రాములు, రూప్లా నాయక్, పర్వతాలు, సుదర్శన్, నరసింహారెడ్డి, రాజేందర్ రెడ్డి , హరీశ్వర్ రెడ్డి, వెంకటేష్, జంగయ్య, సురేష్, మనోహర్ గౌడ్, ప్రకాష్ గౌడ్, మఠం చంద్రశేఖర్, అంజయ్య గౌడ్, భీమయ్య, నవీన్ , రమేష్, రాజశేఖర్, అఖిల్, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించాలి



**రేవల్లి, ఆగస్టు 23 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల జాతర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాత్రి ఏదుల మండలంలోని చెన్నారం గ్రామంలో నూతన అంగన్వాడి భవనం శంకుస్థాపనకు విచ్చేసిన వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డికి ప్రజా సమస్యలపై డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. చెన్నారం నుంచి మాచుపల్లి మీదుగా సింగోటం వరకు డబుల్ రోడ్డు పనులు సంవత్సరాలు గడుస్తున్న ఇంకా నత్త నడకగా నడుస్తున్నాయి త్వరలో పూర్తి చేయాలి. ప్రైమరీ స్కూల్ నిర్మాణం సంవత్సరాలు గడుస్తున్న నిర్మాణంలోనే ఉంది పూర్తి చేయాలి. హెల్త్ సెంటర్ బిల్డింగ్ పూర్తి చేయాలి. గ్రామంలోని డ్రైనేజీ సమస్యలు డ్రైనేజీ నిర్మాణాలు చేయాలి. డబుల్ బెడ్ రూమ్ కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు వేశారు కానీ, బయటికి డ్రైనేజీ పోవడం లేదు. కావున నీరు పోవడానికి డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలి. ఎస్సీ కాలనీలోని ఐమాక్స్ లైట్ల దగ్గర కరెంటు స్తంభం ప్రమాదకరంగా ఉంది అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు రాజశేఖర్, నరసింహ, రమేష్, శివ, భూషణ, శంకర్, శ్రీకాంత్ నాయకులు పాల్గొన్నారు.

## బీసీల రాజ్యాధికారం లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 23 (జనం సాక్షి) :** ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని వైష్ణవి గార్డెన్లో మన ఆలోచన సమితి (మాస్) ఆధ్వర్యంలో బీసీల సమావేశం సభాధ్యక్షులు మారోజు రాజు చారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మాస్ రాష్ట్ర అధ్యక్షులు కటకం నర్సింగ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లడుతూ మనకోసం మన పిల్లల భవిష్యత్తు కోసం మన అందరి విముక్తి కోసం బీసీల చైతన్యమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని అన్నారు. 9 నెలల క్రితం మన ఆలోచన సమితిగా మన ముందుకు వచ్చిందని అనేకమంది ఆలోచనపరులు మేధావులు కార్మిక సంఘాల నాయకులు విద్యార్థి యువజన మరియు ఉద్యోగ మహిళా సంఘాలు అనేకమంది జత కలిశారని గుర్తు చేశారు. నేడు వందలాది మంది క్రియాశీలక సభ్యులతో ఈ సంస్థ అనతి కాలంలోనే వందలాది మండలాల లో కార్యక్రమాలు నిర్వహించే స్థాయికి ఎదిగిందని జనవరిలో ఈ యాదగిరిగుట్టలో రెండు



రోజుల శిక్షణ శిబిరాలు నిర్వహించుకున్న ఘనత ఈ సంస్థ దేనిని అన్నారు. బీసీల రాజ్యాధికారమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గడ్డం నరసింహ గౌడ్, దొంత ఆనందం,పూస నరసింహ బెస్త, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బచ్చన్నబోయిన శ్రీనివాస్ యాదవ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాష్ట్ర ప్రచార కార్యదర్శి కొంపోజు నరహరి చారి,బిసి నాయకులు అశ్వాల బాలరాజు, ఓరిగంటి శ్రీనివాస్ గౌడ్,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పల్లె గోపాల్ గౌడ్, తాళ్ల మహేష్ గౌడ్,ఆడాల గణేష్,ఇందిరాల రమేష్, మాజీ ఎంపీపీ జయమ్మ, పాల్గొన్నారు.

## నడుస్తున్న కారులో మంటలు

### ప్రాణాలతో బయటపడ్డ వ్యక్తి



**వెల్దండ, ఆగస్టు 23 (జనంసాక్షి) :** హైదరాబాద్ - శ్రీశైలం జాతీయ రహదారిపై ప్రమాదం జరిగింది. నడుస్తున్న కారులో అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో కారు దగ్ధం అయ్యింది. అంతేకాక అందులో ప్రయాణిస్తున్న వ్యక్తి సురక్షితంగా బయటపడ్డాడు. వివరాల్లోకెళ్తే వెల్దండ మండల కేంద్రానికి చెందిన పీట్ల సుధాకర్ తన సొంత పనుల నిమిత్తం ఈరోజు ఉదయం కల్వకుర్తికి వెళ్తుండగా మండల పరిధిలోని కుట్ర తాండ సమీపంలో కారులో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. కారు డోర్ లాక్ కావడంతో సుధాకర్ కారులో ఉండిపోయాడు. స్థానికులు గమనించి కారు డోరును పగలగొట్టగా అతను ప్రాణాలతో బయటపడ్డాడు. క్షణాల అవధిలోని మంటలు పెద్ద ఎత్తున ఎగిసిపడ్డాయి. కల్వకుర్తి అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. అప్పటికే కారు పూర్తిగా దగ్ధం కావడం జరిగింది.

## సీజన్ వ్యాధులు పట్ల జాగ్రత్తగా ఉండాలి

- తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి



**తూప్రాన్, ఆగస్టు 23 (జనం సాక్షి) :** సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని తగు జాగ్రత్తలు పాటించాలని తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి తెలిపారు. తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు పడాల పల్లి గ్రామంలో తాజా మాజీ వార్డు కౌన్సిలర్ బొంది అరుణ వెంకట్ గౌడ్ గారి ఆధ్వర్యంలో సీఎంఆర్ ఇన్స్టిట్యూషన్స్ ఐటి అగస్త్యా బ్యాచ్ స్టూడెంట్స్ వర్షాకాలం సందర్భంగా వచ్చే సీజనల్ వ్యాధుల గురించి గ్రామ ప్రజలకు హెల్త్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించిన సందర్భంగా మాట్లాడారు. ఉచిత వైద్య సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా సిఎంఆర్ ,మెడికల్ సిబ్బంది గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వైద్య సేవలను వినియోగించుకున్నారు. మరింత మెరుగైన చికిత్స కోసం అవసరమైతే సీఎంఆర్ హాస్పిటల్‌కి రావాల్సిందిగా సిఎమ్ఆర్ మెడికల్ సిబ్బంది సూచించినట్లు వెంకట్ గౌడ్ తెలిపారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి




**సంగారెడ్డి టౌన్, ఆగస్టు 23 (జనం సాక్షి) :** పెండింగ్‌ల ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం సంగారెడ్డి పట్టణం నుండి కొత్త బస్టాండ్ ఎదురుగా విద్యార్థులచే దీక్షా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్, ,టీ.రాజేష్ లు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా ప్రధానంగా 8158 కోట్ల రూపాయలు విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న పరిస్థితి నేడు ఉంది అని వారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి విద్యార్థులపై చిత్తశుద్ధి ఉంటే విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సందీప్, రిషి, రాఘవేంద్ర, వరుణ్, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు

- నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి
- వికారాబాద్ ఎస్పీ నారాయణరెడ్డి

**వికారాబాద్ జిల్లా బ్యూరో, ఆగస్టు 23 (జనం సాక్షి) :** జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ . నేరాల నియంత్రణపై వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి, ఈరోజు జిల్లా పోలీసు అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో నేరాల నియంత్రణకు అవసరమైన మార్గదర్శకాలు ఇచ్చారు. ఎస్పీ నారాయణ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలలో ఆత్మహత్యలు, రోడ్డు ప్రమాదాలు, పోక్సో, రేప్ కేసుల పట్ల అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా, పాఠశాలలకు వెళ్లి బాలికలకు 'గుడ్ టచ్, బ్యాడ్ టచ్' గురించి వివరించాలని సూచించారు. ఇది పిల్లలను లైంగిక నేరాల నుంచి రక్షించడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. అధికారులు తమ సిబ్బందితో నిరంతరం సమావేశాలు నిర్వహించుకొని, పెండింగ్‌లో ఉన్న కేసులను వేగవంతంగా పరిష్కరించాలని ఎస్పీ సూచించారు. కేసుల ఇన్వెస్టిగేషన్ నాణ్యతను పెంచి, నిందితులకు త్వరగా శిక్ష పడేలా 'కన్విక్షన్ రేట్' (నేరస్తులకు శిక్ష పడే శాతం) పెంచాలని కోరారు. పోలీస్ స్టేషన్‌కు



వచ్చే ప్రతి ఫిర్యాదు పట్ల ఎలాంటి నిర్లక్ష్యం చేయవద్దని, ప్రతి ఫిర్యాదుదారునికి న్యాయం అందేలా చూడాలని స్పష్టం చేశారు. ఏహెచ్‌టియు (ఏ హెచ్ టి యు) , షీ టీమ్స్, మరియు భరోసా సెంటర్ల సిబ్బంది ప్రజలు, పాఠశాలల విద్యార్థులలో అవగాహన కల్పించాలని ఎస్పీ తెలిపారు. బాల్య వివాహాలు మరియు పోక్సో కేసుల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చని చెప్పారు. డీఎస్పీ స్థాయి అధికారులు తమ పరిధిలో ప్రతి నెల 'కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్స్' నిర్వహించి, ప్రజలకు మరింత దగ్గర కావాలని సూచించారు. జిల్లాలో గ్యాంగ్ నేరాల పైన దృష్టి పెంచాలని ఎస్పీ అన్నారు. జిల్లాను గంజాయి, డ్రగ్స్ రహితంగా మార్చడానికి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. అక్రమంగా మత్తు పదార్థాలను రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే, నంబర్ ప్లేట్ లేని వాహనాలను తనిఖీ చేసి, వాటిని స్వాధీనం చేసుకోవాలని ఆదేశించారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు జిల్లాలో శాంతియుతంగా జరిగేలా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని ఎస్పీ శ్రీ నారాయణ రెడ్డి గారు అధికారులను ఆదేశించారు. ఉత్సవ మండపాలు, నిమజ్జన ఊరేగింపు మార్గాల్లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిఘా పెంచాలని కోరారు. ఉత్సవ కమిటీలతో సమావేశాలు నిర్వహించి, నిబంధనలను పాటించాలని సూచించారు. ఉత్సవాల్లో డీజేలను నిషేధించామని స్పష్టం చేశారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులు, డీఎస్పీలు, మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కాశపోగు సుధారాణికి డాక్టరేట్



**గద్వాల నడిగడ్డ, ఆగస్టు 23 (జనం సాక్షి) :** ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన 84 స్నాతకోత్సవం లో కే.సుధారాణి గవర్నర్ సమక్షంలో ఇస్రో చైర్మన్ డాక్టర్ నారాయణన్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్ట అందుకున్నారు. గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలం యక్తాపూర్ గ్రామంకు చెందిన కె .సుధారాణి ఎం.యేసుపు, భాగ్యమ్మల మూడో కూతురు, ఆమె మేలచెరువు గ్రామంలో ప్రాథమిక విద్య, గద్వాల జిల్లా కేంద్రంలో పదవ తరగతి పూర్తి చేసి రాయలసీమ యూనివర్సిటీ లో డిగ్రీ, ఉస్మానియా యూనివర్సిటీ లయోలా కాలేజీలో పీజీ పూర్తి చేశారు. జెనెటిక్స్, బయోటెక్నాలజీ విభాగంలో ప్రొఫెసర్ ఏ రోజా రాణి పర్యవేక్షణలో "క్యారెక్టరైజేషన్ ఆఫ్ ఫైటో ఎక్స్ట్రాక్ట్ ఫర్ యాంటీ ఎపిలెప్సీ యాక్టివిటీ ఆఫ్ ఆకలిఫా ఇండికా" అనే పరిశోధన అంశంపై పరిశోధనలు చేశారు. ఈ సందర్భంగా కె. సుధరాణి మాట్లాడుతు ఎపిలెప్సీ వ్యాధిని తగ్గించడానికి భారతదేశంలో ఉండే ఔషధ మొక్కలు ఎంతగానో దోహద పడతాయని తెలిపారు భవిష్యత్ లో ఇంకా ఎపిలెప్సీ వ్యాధిపై పరిశోధనలు చేస్తూ ప్రభుత్వ ఉద్యోగంలో స్థిరపడాలని తన లక్ష్యం అని డాక్టర్ కె .సుధరాణి అన్నారు. డాక్టరేట్ సాధించడానికి తన తల్లిదండ్రులు కృషి మరువలేనిది అని డాక్టర్ కె.సుధరాణి తెలిపారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు సుధారాణిని అభినందించారు.

# సమాచార హక్కు చట్టం ప్రజలకు విశ్వాసాన్ని కల్పించాలి

**• సమాచార కమిషనర్ పీవీ శ్రీనివాసరావు**

**వనపర్తి బ్యూరో, ఆగస్టు 23 (జనంసాక్షి) :** ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసాన్ని కల్పించి, పారదర్శక పాలన అందించేలా చేయడమే సమాచార హక్కు చట్టం ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర సమాచార కమిషనర్ పీవీ శ్రీనివాసరావు అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సమాచార హక్కు చట్టం-2005పై పిఐఓలు, ఏపీఐఓలకు నిర్వహించిన అవగాహన సదస్సుకు రాష్ట్ర సమాచార కమిషనర్లు పీవీ శ్రీనివాసరావు, బోరెడ్డి అయోధ్య రెడ్డి, వైష్ణవి మేర్ల హాజరయ్యారు. జిల్లా కలెక్టరేట్ కు చేరుకున్న సమాచార కమిషనర్లకు అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య పూల మొక్కలను బహుకరించి స్వాగతం పలికారు. అనంతరం వారు పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా అవగాహన సదస్సులో కమిషనర్ పీవీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసాన్ని కల్పించి, పారదర్శక పాలన అందించేలా చేయడమే సమాచార హక్కు చట్టం ముఖ్య ఉద్దేశమని అన్నారు. పౌర సమాజంలో అనేక వ్యక్తుల ఆలోచనల నుంచి పుట్టిందే ఈ సమాచార హక్కు చట్టం అని తెలిపారు. పి ఐ ఓ లు, ఏపీఐవోలు సమాచార హక్కు చట్టం అంటే తప్పించుకునే ధోరణిని వదిలేసి, ఈ చట్టాన్ని అర్థం చేసుకొని నిర్దిష్టంగా అమలు చేసి దేశంలోనే ఆర్టిఐ దరఖాస్తుల పరిష్కారంలో రాష్ట్రాన్ని నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టేలా చేయాలని సూచించారు. పిఐఓ స్థాయిలో దరఖాస్తులను



పరిష్కరిస్తే పై స్థాయికి వచ్చే అవకాశం ఉండదని, తద్వారా పెండింగ్ దరఖాస్తులు ఉండే అవకాశం కూడా ఉండదని చెప్పారు. గత మూడున్నర ఎళ్ళుగా సమాచార కమిషనర్ల నియామకం లేకపోవడంతో చాలా అప్లికేషన్లు పెండింగ్ లో ఉన్నాయని వాటిని ఈ జిల్లాల పర్యటన ద్వారా అందరికీ అవగాహన కల్పించి, పరిష్కరించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. బోరెడ్డి అయోధ్య రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పథకాలను సక్రమంగా అమలు చేసి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావడంలో సమాచార హక్కు చట్టం పాత్ర కీలకమని తెలిపారు. సమాచార హక్కు చట్టం ప్రజలకు ప్రభుత్వం మీద విశ్వాసాన్ని కలుగజేస్తుందని, ప్రజలు కోరిన సమాచారాన్ని వారికి తెలియజేసే బాధ్యత అధికారులపై ఉందని గుర్తు చేశారు. ప్రతి కార్యాలయంలో సమాచార హక్కు చట్టం బోర్డు, అందులో పిఐఓ, ఏపీఐవో వివరాలు, అదేవిధంగా ప్రభుత్వ అధికారుల బాధ్యతలను తెలియజేసే 4(1) (b) తప్పనిసరిగా ఉండాలని చెప్పారు. గత మూడున్నర ఏళ్లుగా రాష్ట్రంలో సమాచార కమిషన్ కు కమిషనర్ల నియామకం లేకపోవడంతో 18 వేల అప్పీళ్లు పెండింగ్ లో ఉన్నాయని, జిల్లాల పర్యటన ద్వారా వాటిలో ఇప్పటివరకు 3500 దరఖాస్తులు పరిష్కరించినట్లు తెలిపారు. ప్రజలు కోరిన సమాచారాన్ని వారికి తెలియజేస్తే వారికి మీ పట్ల ప్రభుత్వం పట్ల విశ్వాసం పెరుగుతుందని తెలియజేశారు. వైష్ణవి మెర్ల మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తుదారు కోరిన సమాచారాన్ని సకాలంలో అందజేయాల్సిన బాధ్యత పిఐఓల పైన ఉందని గుర్తు చేశారు. మొదటి 30 రోజుల్లో వారికి తప్పనిసరిగా రిప్లై ఇవ్వాలని ఆమె గుర్తు చేశారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పెండింగ్లో ఉన్న ప్రతి సమాచార హక్కు దరఖాస్తును పరిష్కరించాలని సూచించారు. దరఖాస్తులకు సమాచారం ఇవ్వగలిగేలా ఉన్నప్పటికీ కొందరు ఇతరులకు బదిలీ చేస్తున్నారని, అలా అనవసరంగా బదిలీ చేయవద్దని సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ సమాచార హక్కు చట్టానికి సంబంధించి వస్తున్న దరఖాస్తులను పరిష్కరించడంలో కమిషనర్లు సూచించిన ప్రకారం అనుసరించి దరఖాస్తులను పిఐఓ స్థాయిలోనే పరిష్కారమయ్యేలా కృషి చేస్తామని అన్నారు. రాబోయే రోజుల్లో జిల్లాలో పెండింగ్ దరఖాస్తులు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో అన్ని జిల్లా శాఖల అధికారులు, పిఐఓలు ఏపీఐవోలు తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎస్‌ను రద్దు చేసి పాత పింఛన్ వర్తింపజేయాలి



**ఉప్పునుంతల, ఆగస్టు 23 (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగుల సీపీఎస్ అమలుకు సంబంధించిన జీవో 28ని తీసుకొచ్చిన రోజును పురస్కరించుకొని పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ సూచన మేరకు ఉప్పునుంతల మండల తహశీల్దార్ వినతి పత్రం సమర్పించడం జరిగిందని తపస్ మండల అధ్యక్షులు రాజేశ్ అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా తెలంగాణలోని ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ సిపిస్ రద్దుచేసి, పాత పెన్షన్ వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ జిల్లా కార్యదర్శి జగదీశ్వర్, జిల్లా నాయకులు ప్రభాకరరెడ్డి, మల్లారెడ్డి మరియు తపస్ సంగం సభ్యులు మహేశ్, బుచ్చయ్య, రాజు, హనుమంతు, శంకర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను వెంటనే అమలుపరచాలి

**మిడ్జిల్, ఆగస్టు 23 (జనం సాక్షి) :** ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలుపరచాలని బిజెపి పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో తాసిల్దార్ కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ రాజేశ్వర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో సమయంలో మాయ మాటలు చెప్పి అడ్డగోలుగా హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి ఇప్పుడు నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పల్లె తిరుపతి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలలో భాగంగా రైతుకు రెండు లక్షల రుణమాఫీ, వడ్లకు 500 బోనస్, పెన్షన్లు, నిరుద్యోగ భృతి, మహిళలకు 2500, కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ లో తులం బంగారం, చదువుకునే ఆడపిల్లలకు స్కూటీలు, ఆటో డ్రైవర్లకు జీవన భృతి, బీసీ సబ్ ప్లాన్ లాంటి ఎన్నో సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక అమలు చేయడం లేదని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు పరచకపోతే బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని తెలిపారు. ఈ



కార్యక్రమంలో జిల్లా బిజెపి కౌన్సిల్ మెంబర్ వెంకట్ రెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు నరేందర్, ప్రధాన కార్యదర్శిలు వాసుదేవ్, శేఖర్, నరేష్, మావిళ్ళ వెంకటయ్య కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు చిర్రా వెంకటరెడ్డి, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు అంజి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు శేఖర్, ఎల్లయ్య, దామోదర్ రెడ్డి, భీమయ్య, విష్ణు, బుచ్చయ్య, భీమయ్య, హుస్సేన్, ఆంజనేయులు, శేఖర్, విష్ణు, నరేష్, లింగం, సతీష్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వ హయాంలో గ్రామాల అభివృద్ధి

**• ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి**

**బిజినేపల్లి, ఆగస్టు 23 (జనం సాక్షి) :** రాష్ట్రంలో రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు. మండలంలోని వెల్గొండలో నూతన అంగన్వాడీ భవనం నిర్మాణానికి భూమి పూజ, నూతన గ్రామ పంచాయతీ భవనం, పల్లె దవఖాన భవనాన్ని రిబ్బన్ కట్ చేసి శనివారం ప్రారంబించారు. అలాగే బిజినేపల్లిలోని ప్రాథమిక పాఠశాల ప్రహారి, ఆనందగిరి గుట్టపై నిర్మించిన నూతన కమ్యూనిటి హల్ భవనాలను ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నిరుపేద కుటుంబానికి రేషన్ కార్డులు ఇస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి నిర్మాణాలు చేస్తున్న లబ్దిదారులకు విడతల వారీగా బిల్లులు వారి ఖాతాల్లోకి నేరుగా అందిస్తున్నట్లు తెలిపారు. రైతుభరోసా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.5 వందలకు గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను అమలు చేసి ప్రజా పాలన సాగిస్తున్నామని అన్నారు. రాబోయ్యే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులను ఎన్నికల్లో గెలిపించి మరింత అభివృద్ధి, సంక్షేమ ఫలాలను పొందాలని కోరారు. వెల్గొండలో సురవరం సుధాకర్ రెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు ఆర్పించారు.



కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ రమణ రావు, స్థలదాత లగిశెట్టి వెంకటస్వామి, నగేష్, మల్లేష్, తిరుపతయ్య గౌడ్, ఈర్ల శ్రీకాంత్, మోహన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ మండల నాయకులు మిద్దె రాములు, రాంచందర్, అమృత్ రెడ్డి, కర్నాటి తీర పతయ్య, వెంకటేష్ గౌడ్ , నజీర్, పండ్లపాష, వెంకట్ స్వామి, పరుశరాములు ఉన్నారు.

## నర్సాపూర్‌లోని సభను విజయవంతం చేయండి



**చిన్నశంకరంపేట, ఆగస్టు 23 (జనం సాక్షి) :** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ వికలాంగులు వృద్ధులు వితంతులు ఆసరా పెంచెం దారుల పింఛన్ పెంపుదల కొరకు ఈనెల 24 ఆదివారం రోజున మెదక్ జిల్లా నర్సాపూర్ కేంద్రానికి గౌరవ పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ వస్తున్న సందర్భంగా చిన్నశంకరంపేట మండలంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వికలాంగులు వృద్ధులు ఆసర పించేన్ దారులు అన్ని రకాల పింఛన్దారులు అధిక సంఖ్యలో పాల్గొని నర్సాపూర్లో జరిగే సన్నాహక సదస్సును విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జాతీయ ప్రధాన కార్యదర్శి మెదక్ జిల్లా ఇన్చార్జి బొజ్జ సైదులు మాదిగ, మెదక్ జిల్లా అధ్యక్షులు చెట్లపల్లి యాదగిరి మాదిగ పాల్గొన్నారు విహెచ్పిఎస్ మెదక్ జిల్లా అధ్యక్షులు బాచుపల్లి పాండు మాదిగ ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అస్త్ర గళ్ళ బాలరాజ్ మాదిగ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు పల్లె పాటి మాధవి మాదిగనరాల లక్ష్మణ్ మాదిగ సీనియర్ నాయకులు రావెల్లి కృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా అధికార ప్రతినిధి ఎమ్మెల్యే సుధాకర్ మాదిగ ఉపాధ్యక్షులు శివన్న గారి ఎల్లేష్ మాదిగఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు ఏర్పుల పరమేష్ మాదిగ పెన్షన్ దారులు అధిక సంఖ్యలో పాల్గొని రేపు జరగబోయే నర్సాపూర్ సన్నాక సదస్సుకు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ విహెచ్పిఎస్ అనుబంధ సంఘాల మండల సీనియర్ నాయకులు జిల్లా కమిటీ బాధ్యతలు తదితరులు పాల్గొన్నారు.

## యూరియాకు సమానంగా నానో యూరియా

**తూప్రాన్, ఆగస్టు 23 (జనం సాక్షి) :** యూరియా వద్దు నానో యూరియా వాడాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ తెలిపారు. మండలంలోని వెంకటరత్నాపూర్ గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలకు వచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడారు వరి పొలంలో నానో యూరియా స్ప్రే చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియా మార్కెట్లో దొరకడం లేదని ఆందోళన చెందవద్దని యూరియాతో సమానంగా పనిచేస్తుందని ఒక ఎకరా పొలానికి ఒక లీటర్ నానో ఎరువు అవసరమని స్ప్రే చేస్తే యూరియాతో సమానంగా పనిచేస్తుందని చెప్పారు ప్రతి ఒక్క రైతు తప్పనిసరిగ వాడాలని నానో యూరియా అన్ని కంపెనీలు ఉత్పత్తి చేస్తున్నాయని మార్కెట్లో పుష్కలంగా



లభిస్తుందని చెప్పారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గంగ మల్లు విస్తరణ అధికారి సింధు తదితరులు పాల్గొన్నారు.

## ధర్నాను విజయవంతం చేయండి

**మక్తల్, ఆగస్టు 23 (జనంసాక్షి) :** ప్రభుత్వ జూనియర్ కళాశాల సమస్యల పరిష్కారానికై ఈ నెల 25వ తేదీన జరిగే ధర్నాను విజయవంతం చేయాలని ఏబీవీపీ రాష్ట్ర నాయకులు వినయ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మఖ్తల్ శాఖ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. అనంతరం ఏబీవీపీ రాష్ట్ర నాయకులు వినయ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాల సమస్యల గురించి గత మూడు నెలలుగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోయిన్న ఇప్పటివరకు కళాశాల వైపు ఏ ఒక్క అధికారి కూడా చూడలేదు సమస్యలు పరిష్కరించలేదు. ప్రభుత్వ కళాశాల పాత భవనంలో తరగతులు ఉండడం వలన ఆ పురాతనమైన భవనం పెచ్చులు ఊడి పడి విద్యార్థులకు, అధ్యాపకుల పైన పడే అవకాశం ఉంది కావున మరమ్మత్తులు చేపట్టాలి లేదా కొత్త భవనం నిర్మించాలని అన్నారు. ప్రధానమైన సమస్య మహిళా విద్యార్థులకు సరియైన మరుగుదొడ్లు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పురుష విద్యార్థులకు ఒక్క మూత్రశాల, మరుగుదొడ్లు కూడా లేవు కావున పాత వాటిని వెంటనే మరమ్మత్తులు చేసి వినియోగంలోకి తీసుకొని రావాలని సూచించారు. ఉర్దు మీడియం, ఒకేషనల్ విద్యార్థులకు తరగతి



గదిలో కూర్చోడానికి బెంచీలు కూడా లేకపోవడం వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని తదితర సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కళాశాల లో ల్యాబ్స్ కు విశాలమైన గదులను ఏర్పాటు చేసి ప్రయోగ పరికరాలను ఏర్పరచాలి. మరియు తాళం వేసిన లైబ్రరీ గదిని వినియోగం లోకి తీసుకురావాలనే సమస్యల పరిష్కారం కోసం కళాశాల విద్యార్థులు ఏబీవీపీ విద్యార్థి సంఘం కలిసి ధర్నాకు పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర నాయకులు వినయ్ కుమార్, కళాశాల అధ్యక్షురాలు ఇందు, ఉపాధ్యక్షులు విజయలక్ష్మి, సంయుక్త కార్యదర్శి అభి, సభ్యులు శివ, రాకేష్, నవీన్, పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వ హయాంలో గ్రామాల అభివృద్ధి



**బిజినేపల్లి, ఆగస్టు 23 (జనం సాక్షి) :** రాష్ట్రంలో రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు. మండలంలోని వెల్గొండలో నూతన అంగన్వాడీ భవనం నిర్మాణానికి భూమి పూజ, నూతన గ్రామ పంచాయతీ భవనం, పల్లె దవఖాన భవనాన్ని రిబ్బన్ కట్ చేసి శనివారం ప్రారంబించారు. అలాగే బిజినేపల్లిలోని ప్రాథమిక పాఠశాల ప్రహారి, ఆనందగిరి గుట్టపై నిర్మించిన నూతన కమ్యూనిటి హల్ భవనాలను ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నిరుపేద కుటుంబానికి రేషన్ కార్డులు ఇస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి నిర్మాణాలు చేస్తున్న లబ్దిదారులకు విడతల వారీగా బిల్లులు వారి ఖాతాల్లోకి నేరుగా అందిస్తున్నట్లు తెలిపారు. రైతుభరోసా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.5 వందలకు గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను అమలు చేసి ప్రజా పాలన సాగిస్తున్నామని అన్నారు. రాబోయ్యే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులను ఎన్నికల్లో గెలిపించి మరింత అభివృద్ధి, సంక్షేమ ఫలాలను పొందాలని కోరారు. వెల్గొండలో సురవరం సుధాకర్ రెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు ఆర్పించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ రమణ రావు, స్థలదాత లగిశెట్టి వెంకటస్వామి, నగేష్, మల్లేష్, తిరుపతయ్య గౌడ్, ఈర్ల శ్రీకాంత్, మోహన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ మండల నాయకులు మిద్దె రాములు, రాంచందర్, అమృత్ రెడ్డి, కర్నాటి తీర పతయ్య, వెంకటేష్ గౌడ్ , నజీర్, పండ్లపాష, వెంకట్ స్వామి, పరుశరాములు, ఉన్నారు.

# ఎరువుల విక్రయాలపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**ఉప్పునుంతల, ఆగస్టు 23 (జనం సాక్షి) :** రైతులు రసాయన ఎరువులు అధికంగా వాడితే అనర్థమేనని వ్యవసాయ శాఖాధికారుల సూచనలను పరిగణంలోకి తీసుకొని తమ పంట పొలాల్లో ఎరువులను మోతాదులోనే వాడాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ రైతులకు సూచించారు. శనివారం జిల్లా కలెక్టర్ ఉప్పునుంతల మండల కేంద్రంలోని ఆగ్రో రైతు సేవా కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువుల విక్రయాలను రైతులకు అవసరమైన మేరకు అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు యూరియా తీసుకున్న రైతుల వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేశారా లేదా అని పరిశీలించారు. ఎన్ని ఎకరాలు ఉన్న రైతు ఎన్ని బస్తాల యూరియా తీసుకున్నారు. వారి వివరాలను నమోదు చేసారా లేదా అని రిజిస్టర్‌లను చెక్ చేసారు. అలాగే గోదాంలో ఉన్న స్టాక్‌ని కూడా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం



కలెక్టర్ మాట్లాడుతూ రైతులు రసాయన ఎరువులను అధికంగా వాడితే పంట దిగుబడులు తగ్గుతాయని, నేల దెబ్బతింటుందని హెచ్చరించారు. వ్యవసాయ శాఖ అధికారుల సూచనలను పరిగణలోకి తీసుకుని, భూమి స్వభావం, పంట అవసరాలకు తగ్గట్టుగానే ఎరువులను మోతాదులో వాడాలి అని రైతులకు సూచించారు. సరిపడా యూరియా ఉన్నప్పటికీ కొరత సృష్టించాలని ప్రయత్నిస్తే చర్యలు తప్పవన్నారు. రైతులను ఎక్కువ సేపు వెయిటింగ్ చేపించకుండా యూరియా అమ్మకాలు త్వరగా కావాలన్నా రైతులకు అవసరమైన మేరకు జిల్లాలో ఎరువులు అందుబాటులో ఉన్నాయని రైతులు ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులు తమ పంట పొలాలకు అవసరమైన మేరకు మాత్రమే యూరియాను కొనుగోలు చేయాలని కలెక్టర్ సూచించారు. రైతులు శాస్త్రీయ పద్ధతులు పాటించేలా వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని, రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు.

## కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డికి నివాళి



**మద్దూరు, ఆగస్టు 23 (జనంసాక్షి) :** భారత కమ్యూనిస్టు పార్టీ(సి.పి.ఐ) అగ్ర నేత ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ ఎంపీ కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి హైదరాబాద్‌లో కామినేని హాస్పిటల్‌లో తుది శ్వాస విడిచారు. ఆయన మరణం పట్ల సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, మద్దూరు మండల కేంద్రంలో ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి చెన్నప్ప, మద్దూరు మండల సహాయ కార్యదర్శి వెంకటయ్య, మండల నాయకులు చింతల్ దీన్నే ఎన్ అంజిలప్ప, నందిపాడు కే. సాయిలు, చంద్రప్ప కేశవులు లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సంక్షేమంలో ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు

- జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** విద్యార్థుల సంక్షేమంలో ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హెచ్చరించారు. శనివారం క్యాంపు కార్యాలయం నుండి సంక్షేమ వసతి గృహాలలో ఆహారం, తాగునీటి నాణ్యత, సౌకర్యాల కల్పన తదితర అంశాలపై క్లస్టర్ అధికారులు, హాస్టల్ పర్యవేక్షణ ప్రత్యేక అధికారులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, కెజిబివి సంక్షేమ అధికారులు, జిల్లా కో ఆర్డినేటర్లు, ప్రిన్సిపాళ్లు, ప్రధానోపాధ్యాయులు, వార్డెన్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల అభ్యున్నతికి నాణ్యమైన భోజనం, విద్యను అందిస్తుంటే కొంతమంది ఉపాధ్యాయులు, సిబ్బంది సమన్వయ లోపం వల్ల విద్యార్థులను ఇబ్బందులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక ముందు హెచ్చరికలు ఉండవని, సస్పెండ్ చేయడమే ఉంటుందని, నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. సంక్షేమ హాస్టళ్లలో ఉండి విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రభుత్వం నాణ్యమైన భోజనం, విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నదని తెలిపారు. ఈ క్రమంలో నూతన ఆహార మెనూను సైతం విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చిందని తెలిపారు. వసతి గృహాల్లో ఆహారం, సౌకర్యాల కల్పన పర్యవేక్షణకు ఇప్పటికే ప్రత్యేక అధికారులను నియమించామని, సోమవారం నుండి క్లస్టర్, పోలీస్ అధికారులు ప్రతి హాస్టల్ తనిఖీ చేయాలని పేర్కొన్నారు. విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తే సస్పెండ్ చేసేందుకు వెనుకాడబోమని విధుల నుండి తొలగించడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. తల్లిదండ్రులకు దూరంగా హాస్టళ్లలో ఉంటూ విద్యార్థులు చదువుకుంటున్నారని వారిని మంచిగా చూడాల్సిన బాధ్యత మనపై ఉందని తెలిపారు. పర్యవేక్షణకు నియమించిన క్లస్టర్, ప్రత్యేక, పోలీసు అధికారులు సంయుక్తంగా ప్రతి సంక్షేమ పాఠశాలల్లో సౌకర్యాల కల్పన, వంటగది, సామాన్ల భద్రపరచు స్టోర్ రూము, కూరగాయలు, పాలు, ఇతర సామాగ్రిని నిశితంగా పరిశీలించాలని తెలిపారు. విద్యార్థులతో మాట్లాడి ఎప్పటికప్పుడు వారి సమస్యలు తెలుసుకోవాలని ఏదేని సమస్య ఉంటే ఉపాధ్యాయులతో మాట్లాడి సమన్వయ లోపాలను గుర్తించాలని తెలిపారు. గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు స్నేహ పూరిత వాతావరణం కల్పించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల స్థాయిలో మధ్యాహ్న భోజనం పరిశీలించాలని, మండల విద్యాశాఖ అధికారులు తనిఖీలు చేయాలని విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. జిల్లాలో ఎక్కడైనా ఇబ్బందులు పడే అర్బన్ రెసిడెన్షియల్, కెజిబివి కొరికిశాల లాంటి ఘటనలు పునరావృతం అయితే కఠిన చర్యలతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హెచ్చరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ రవి, డిఈఓ రాజేందర్, ఇంటర్మీడియట్ అధికారి వెంకన్న, ఆయా సంక్షేమ హాస్టళ్ల ప్రత్యేక అధికారులు, ఆయా సంక్షేమ శాఖల అధికారులు, కో ఆర్డినేటర్లు, ప్రధానోపాధ్యాయులు, ఎస్వోలు, వార్డెన్లు పాల్గొన్నారు.

## అమృత్ పనులు వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**బెల్లంపల్లి, ఆగస్టు 23, (జనంసాక్షి) :** ప్రజలకు త్రాగునీటిని అందించేందుకు చేపట్టిన అమృత్ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశించారు. శనివారం బెల్లంపల్లి పట్టణంలో కొనసాగుతున్న అమృత్ పనులను తహసిల్దార్ కృష్ణ, మున్సిపల్ కమిషనర్ రమేష్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథ పథకంలో నల్లా కనెక్షన్ల ద్వారా నివాసాలకు త్రాగునీరు అందించడంతో పాటు, అమృత్ పథకంలో నిర్మిస్తున్న నీటి ట్యాంకుల ద్వారా త్రాగునీటిని సరఫరా చేసేందుకు పనులు వేగవంతం చేసి త్వరితగతిన పూర్తికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం పట్టణంలోని వంద పడకల ఆసుపత్రిను సబ్ కలెక్టర్ మనోజ్ తో కలిసి తనిఖీ చేశారు. వార్డులు, ల్యాబ్, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, జ్వర పీడితులకు ప్రత్యేక వార్డు ఏర్పాటు చేసి చికిత్స అందించాలని ఆదేశించారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలన్నారు. అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, వార్డులు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, ప్రజలకు అందించే ఆహారంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. ఆసుపత్రికి ప్రహరీ గోడ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. డయాలసిస్ సెంటర్ ను పరిశీలించి కిడ్నీ బాధితులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు

- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్
- ఫెర్టిలైజర్ షాపును, పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**స్టేషన్ ఘన్పూర్, జూలై 23 ( జనం సాక్షి) :** కృత్తిమ యూరియా కొరత సృష్టిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ స్పష్టం చేశారు. శనివారం ఘనపూర్ పట్టణ కేంద్రంలోని ఆగ్రో కేంద్రాన్ని, చాగల్ లో జడ్పీ హైస్కూల్ ను జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. ముందుగా ఆగ్రోస్ కేంద్రం ని కలెక్టర్ సందర్శించి యూరియా అమ్మకాల కు సంబందించిన రిజిస్టర్ ను పరిశీలించారు. జిల్లాల్లో సాగుకు సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని, అందుకు తగ్గట్టుగా అమ్మకా లు జరగాలన్నారు. సన్న, చిన్న కారు రైతులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రతి బస్తా అమ్మకం కి సంబందించిన పూర్తి వివరాలు నమోదు కావాలన్నారు. అనంతరం చాగల్లు లోని జడ్పీ హై స్కూల్ కి వెళ్లిన కలెక్టర్ ముందుగా ఉపాధ్యాయుల అటెండెన్స్ రిజిస్టర్ ని పరిశీలంచి, అనుమతి లేకుండా ఎ టీచర్ గైర్హాజరు కారాద న్నారు. 10 వ తరగతి క్లాస్ రూమ్ లోకి వెళ్లి విద్యార్థులతో కలెక్టర్ పలు అంశాల మీద మాట్లాడారు. మెనూ ప్రకారం భోజనం పెడుతు న్నారా, పరిశుభ్రంగా వంట తయారీ ఉంటుం దా అని అడిగి తెలుసుకున్నా రు. క్లాస్ లు ఎలా జరుగుతున్నాయి,ఎ విద్యార్థి ఎ సబ్జెక్ట్ లో వీక్ గా ఉన్నారు, అలాంటి వారిపైన టీచర్ లు ఎలా ప్రత్యేక దృష్టి పెడుతున్నారని కలెక్టర్ అడిగా రు. ఫైనల్ ఎగ్జామ్స్ కి ఇప్పటి నుండే ఒక ప్రణాళిక రూపొందించుకోవాలని, రోజూ ఉదయాన్నే లేవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మంచి మార్కులు సాదిస్తే, ముందు ముందు చదువులకు ఉత్సాహాన్ని నింపుతా యన్నారు. ఆ దిశగా విద్యార్థులు ఉన్నత ఫలితాలు వచ్చేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ, విద్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

## నృసింహుడిని దర్శించుకున్న మాజీ డీజీపీ గోపినాథ్ రెడ్డి



**మంగపేట ఆగస్ట్ 23(జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో రెండవ యాదగిరిగుట్టగా సుప్రసిద్ధి చెందిన స్వయంభువు క్షేత్రం శ్రీలక్ష్మి నరసింహుడి సన్నిధి లో మాజీ డిజిపి గోపీనాథ్ రెడ్డి దంపతులు శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి రాక సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి రెవెల్లి మహేష్, దేవస్థానం మాజీ రెన్యువేషన్ కమిటీ చైర్మన్ యర్రంగారి సురేష్ లు స్వాగతం తెలిపారు. అనంతరం ఆలయ అర్చకులు స్వామి వారి గర్భాలయంలో స్వామివారికి గోపీనాథ్ దంపతుల పేరు మీద అర్చన చేసి స్వామివారి విశిష్టత వివరించి శేష వస్త్రాలను, తీర్థ ప్రసాదాలను వారి దంపతులకు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ముక్కామల రాజశేఖర్ శర్మ అర్చకులు కారంపూడి పవనా కుమారాచార్యులు, ఏడునూతన ఈశ్వరచంద్ రామానుజన్ శర్మ, ముక్కామల వెంకటనారాయణ శర్మ, అనిపెద్ది రాజీవ్ నాగశర్మ, ఆలయ సిబ్బంది సీతారాములు, లక్ష్మీనారాయణ, శేషు, అజయ్, గణేష్ తో పాటు స్థానిక ఎస్పైలు సురేష్ కుమార్, శ్రీకాంత్ లు పాల్గొన్నారు.

## 25న ఆశావర్కర్ల ధర్నా



- డిఎంహెచ్ఓ కార్యాలయంలో ముందస్తు వినతి


**మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 23 (జనంసాక్షి) :** ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఆశా వర్కర్ల సమస్య పరిష్కరించాలని ఆగస్టు 25 సోమవారం రోజున మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమం ఉంటుందని, శనివారం డీఎంహెచ్వో కార్యాలయం సూపరిండెంట్ కు వినతి పత్రం సమర్పించామని ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సమ్మక్క, శోభ పేర్కొన్నారు. సోమవారం జరిగే జిల్లా కలెక్టరేట్ ధర్నాలో జిల్లాలో ఉన్న ఆశ వర్కర్లు పెద్ద ఎత్తున ధర్నాలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్, కవిత లీలావతి, ఆశా యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## కులం పేరుతో దూషించిన వ్యక్తిపై ఎస్సీ, ఎస్టీ కేసు

**శాయంపేట, ఆగస్టు 23 (జనం సాక్షి) :** శాయంపేట మండలంలోని పెద్ద కోడెపాక గ్రామానికి చెందిన సవాసి రమేష్ పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసినట్లు ఎస్సై పరమేశ్వర తెలిపారు. ఎస్సై పరమేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం పరకాల గ్రామానికి చెందిన ఓంటేరు సారయ్య పెద్దకొడపాక గ్రామ శివారులో తనకున్న భూమిని, సవాసి రమేష్ తనకున్న ట్రాక్టర్ తో గత మూడు సంవత్సరాలుగా దున్నిస్తున్న క్రమంలో, అందరి ట్రాక్టర్ డ్రైవర్ల కన్నా సవాసి రమేష్ తన దగ్గర అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నాడని తెలుసుకొని ,అతని డబ్బులు చెల్లించి ,అనంతరం వేరే వ్యక్తిని పొలం దున్నడానికి పిలిస్తే ఆ వ్యక్తికి ఫోన్ చేసి బెదిరింపులకు గురి చేసినాడు. ఒంటేరు సారయ్య ఏదైనా ఉంటే ట్రాక్టర్ డ్రైవర్లతో కాదు తనతో మాట్లాడమని తెలుపగా, తన కులము పేరుతో (మాదిగ) ఇష్టం వచ్చినట్లు ఫోన్లోతిట్టాడని తెలిపాడు. సవాసి రమేష్ కలవగా ఫోన్లో ఎందుకు బెదిరిస్తున్నావని ఒంటేరు సారయ్య అడగగా తనను ఇష్టం వచ్చినట్టు కులం పేరుతో తిట్టి అందరి ముందు కొట్టాడని ఒంటేరు సారయ్య దరఖాస్తు ఇవ్వగా సాక్షులను విచారించి రమేష్ పై ఎస్సీ ,ఎస్టీ కేసు నమోదు చేసినట్లు ఎస్సై పరమేశ్వర్ తెలిపారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లిస్తాం

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు




**గణపురం, ఆగస్టు 23( జనం సాక్షి):** నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని, అర్హులందరికీ విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్లనిస్తామని, పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఒక్కటంటే ఒక్కటీ కూడా ఇళ్లను ఇవ్వలేదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శనివారం అన్నారు. గణపురం మండలం బుద్దారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మొత్తం 90 మందికి మంజూరీ పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభా వేదికపై ఎమ్మెల్యే మాట్లాడుతూ పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని, రెండేళ్లలో సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే పిచ్చిపచ్చినట్లు అబద్ధాలు మాట్లాడుతున్నారన్నారు. మా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లకు ఉచితంగా ఇసుక అందిస్తుంటే చూసి ఓర్వలేకే తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. దొంగే, దొంగ.. దొంగ.. అన్న చందంగా ఉందన్నారు. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు గుండు సున్నా వేశారని, ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా పెద్ద గుండు సున్నా వేయడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి,ఎంపీడీవో ఎల్ భాస్కర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, మాజీ వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్ మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## నిరక్షరాస్యులైన వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి

- నవభారత సాక్షరత కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
- జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య




**మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 23 (జనంసాక్షి) :** జిల్లాలో నిరక్షరాస్యులైన వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని , నవభారత సాక్షరత కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా వయోజన విద్య కార్యక్రమంలో జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య లతో కలిసి మండల విద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో నవభారత సాక్షరత కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. నిరక్షరాస్యులైన వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం కొరకు ఉల్లాస్ కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని, నిరక్షరాస్యతను పూర్తిగా తగ్గించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని, వయోజనులైన ప్రతి ఒక్కరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఉల్లాస్- నవభారత్ సాక్షరత కార్యక్రమం ద్వారా 15 సంవత్సరాలు ఆ పైబడిన నిరక్షరాస్యులను గుర్తించి వారికి ప్రాథమిక అక్షరాస్యత, ప్రాథమిక విద్యతో పాటు కీలక జీవన నైపుణ్యాలు, ఆర్థిక అక్షరాస్యత అందించడం జరుగుతుందని తెలిపారు. ఉల్లాస్ కార్యక్రమాన్ని మండల స్థాయిలో విజయవంతం చేసే విధంగా మండల విద్యాధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్టోరల్ అధికారులు చౌదరి, సత్యనారాయణ, డి.ఆర్.పి.లు జనార్ధన్, సుమన్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు సాంకేతికతను వినియోగించుకోవాలి

- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**పరకాల, ఆగస్టు 23 (జనం సాక్షి):** రైతులు సాంకేతికతను వినియోగించుకోవాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. పరకాల నియోజకవర్గం గీసుగోండ మండలం మరియాపురం గ్రామంలో పొలాల్లో డ్రోన్ స్ప్రే పని తీరును పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "రైతుల కష్టాన్ని తగ్గించడంతో పాటు పంటలపై సమర్థవంతంగా మందులు, ఎరువులు పిచికారీ చేయడానికి డ్రోన్ టెక్నాలజీ ఎంతో సహాయపడుతుంది అన్నారు.ఆధునిక సాంకేతికతను వినియోగించి రైతుల శ్రమను తగ్గించే దిశగా డ్రోన్ స్ప్రే ఎంతో ఉపయోగకరమని అన్నారు.తక్కువ సమయంలో ఎక్కువ భూభాగం కవర్ చేయగలగడం, ఖర్చులు తగ్గడం, పంటలకు సమానంగా మందులు పడేలా చేయడం వంటి అనేక ప్రయోజనాలు ఉన్నాయి" అని తెలిపారు.రైతులు ఆధునిక సాంకేతికతను స్వీకరించి, పంటల దిగుబడిని పెంచుకోవాలని పిలుపునిచ్చారు.

## 30 మందికి జరిమానా విధింపు

- మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి




**మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 23(జనం సాక్షి):** మహబూబాబాద్ టౌన్ పిఎస్ పరిధిలో మద్యం తాగి వాహనాలు నడిపిన 30 మందిని జిల్లా కోర్టులో 2వ క్లాస్ మెజిస్ట్రేట్ రవికుమార్ ముందు హాజరుపరచగా, మొదటి సారి పట్టుబడిన కారణంగా ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ఇలా వరుసగా మూడు సార్లు పట్టుబడితే వారి డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులో మోతాదుకు మించి పరీక్షలో తేలితే కేసు తీవ్రతను బట్టి జరిమానాతో పాటు రెండు రోజుల నుండి వారం రోజుల పాటు జైలు శిక్ష విధిస్తారని తెలిపారు. పట్టుబడిన వారిని కోర్టుకు పిలిపించి మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచిన కానిస్టేబుల్స్ రమేష్, భాస్కర్ లను ఇన్స్పెక్టర్ అభినందించినారు.

## కాళేశ్వరంలో ఘనంగా పొలాల ఎడ్ల పండుగ



**కాళేశ్వరం, ఆగస్టు 24 (జనం సాక్షి) :** భూపాలపల్లి జిల్లా లోని ప్రముఖ పుణ్యక్షేత్రం కాళేశ్వరం లో పొలాల అమావాస్య సందర్భంగా ఎడ్లను తయారు చేసి ఆలయంలో పూజలు చేసి ఊరంతా ఊరేగించారు. వ్యవసాయ పనులకు రైతులకు నేస్తాలు గా ఉండే ఎడ్ల కోసం ఈ పండుగ నిర్వహించడం విశేషం.ఈ అమావాస్య తర్వాతే వర్షాకాలం క్రమంగా తగ్గుముఖం పడుతుందని, పంటల పెరుగుదలకు ఇది కీలక సమయం అని భావిస్తారు.కాళేశ్వరం గ్రామానికి చెందిన రైతులు బండి శ్రీనివాస్, కొండ్ర శ్రీనివాస్, గోర మల్లయ్య, కాటారపు శేఖర్, పెంటి కొండయ్య తదితరులు తమ ఎడ్లను తయారుచేసి ఆలయంలో పూజలు నిర్వహించి గ్రామంలో ఊరేగించారు.

## జిల్లా స్థాయి క్రీడ పోటీలలో కృష్ణవేణి విద్యార్థుల ప్రతిభ



**బెల్లంపల్లి, ఆగస్టు 23, (జనంసాక్షి) :** జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో బెల్లంపల్లి కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటి పతకాలు సాధించారు. 11వ తెలంగాణ జూనియర్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్ మంచిర్యాల జిల్లా స్థాయి క్రీడ పోటీలలో అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రెటరీ ఈగం మారయ్య ఆధ్వర్యంలో మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడామైదానంలో నిర్వహించిన అండర్ -14, అండర్ -16, అండ్- 18, అండర్ -20 విభాగంలో బెల్లంపల్లి కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరచారు. ప్రతిభ కనబరచిన క్రీడా కారులను కృష్ణవేణి టాలెంట్ స్కూల్ జోనల్ అకాడమిక్ మేనేజర్ నాగినేని సంపత్ రావు, పాఠశాల డైరెక్టర్ ఈ రవి ప్రసాద్, ప్రిన్సిపల్ యం రాజా రమేష్ క్రీడాకారులను మెడల్ తో సత్కరించి అభినందించారు. అండర్-14 బాలికల విభాగంలో ఎన్ సహస్య (ఆరవ తరగతి) కిడ్స్ జావలిన్ త్రోలో కాంస్య పథకం, త్రయత్లాన్ సి-గ్రూప్ లో కె దీక్ష (8వ తరగతి) 60 మీటర్స్, లాంగ్ జంప్, 600 మీటర్స్ పరుగు పందెంలో కాంస్య పతకాలు సాధించారని వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు వి మల్లేష్ యాదవ్, సల్పాల సంతోష్ యాదవ్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# వాహనాలపై తగ్గని మైనర్ల జోరు



- వెనకా ముందు చూడకుండా మెరుపు వేగం
- రోడ్డుపై రయ్ రయ్ మంటూ బండి ప్రయాణం
- పోలీసులు ఆంక్షలు విధించిన పట్టించుకోని వైనం

**ఆదిలాబాద్ ప్రతినిధి (జనంసాక్షి) :** ఆదిలాబాద్ జిల్లాలో ప్రస్తుతం ఎటు చూసినా రోడ్డు మార్గంలో ద్విచక్ర వాహనాలపై మైనర్లు మెరుపు వేగంతో వెళ్తూ రోడ్డున పోయే వారిని హడలెత్తిస్తున్నారు. కనీసం 18 సంవత్సరాలు కూడ నిండని మైనర్లు అన్ని రకాల ద్విచక్ర వాహనాలను ఎవరి భయం లేకుండా యదేచ్చగా డ్రైవింగ్ కానిచ్చేస్తున్నారు. ఒకరు కాదు ఇద్దరు కాదు ఒక్కో సమయంలో ముగ్గురు ముగ్గురు మైనర్లు బైక్ పై యమ స్పీడుగా వెళ్తూ అడ్డూ అదుపూ లేకుండా ఇష్టం వచ్చిన రీతిలో ప్రయాణం చేస్తుండడం ఇప్పుడు అందరిని కలవర పెడుతుంది. వీరిలో ఎక్కువగా పాఠశాల, కాలేజీకి వెళ్ళే విద్యార్థులు కావడం విశేషం. రోడ్డుపై వెళ్ళే క్రమంలో వెనకా ముందూ ఎవరు వెళ్తున్నారో ఎవరూ ఎటు నుంచి వస్తున్నారో కూడ చూడకుండా రాంగ్ రూట్లో అతి వేగంగా వాహనాన్ని నడిపిస్తూ వెళ్తుండడంతో రోడ్లపై వెళ్లే పాదచారులు, వాహన దారులు మైనర్ల వేగాన్ని చూసి భయాందోళనలకు గురి అవుతున్నారు. రోడ్లపై ట్రాఫిక్ పోలీసులు ఉన్నప్పటికీ భయపడకుండా ప్రతీరోజూ వాహనాలపై డ్రైవింగ్ చేస్తుండడం గమనార్హం. ఒకరు కాదు ఇద్దరు కాదు ఏకంగా వాహనంపై ముగ్గురు ముగ్గురు కూర్చుని కేకలు పెడుతూ రయ్ రయ్ మంటూ వారి వాహనాలను పోనిస్తున్నారు. దీంతో రోడ్లపై వెళ్లాలంటేనే ప్రజలు భయపడి పోతున్నారు. ముఖ్యంగా ఉదయం, రాత్రి వేళల్లో మైనర్లు ద్విచక్ర వాహనాలపై గంటల గంటలు డ్రైవింగ్ చేస్తున్నారు.వీరిని ఎవరూ అదుపులో పెట్టక పోవడంతో వాహనాలపై మైనర్ల జోరు ఇంకా పెరిగి పోతూ వస్తోంది. పట్టణంలోని అన్ని ప్రధాన కూడళ్ళలో మైనర్లు బైక్ నడిపిస్తూ కనిపించడం ఇప్పుడు సాధారణంగా మారిపోయింది.



### మైనర్ల తల్లిదండ్రులలో ఎస్పీ అవగాహన కార్యక్రమం నిర్వహించినా?

18 సంవత్సరాల వయస్సు నిండని మైనర్లు ద్విచక్ర వాహనాలు నడపడం ద్వారా ఎటువంటి నష్టం జరుగుతుందో విషయాలు తెలిపేందుకు స్వయంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మే మాసంలో జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో జిల్లా వ్యాప్తంగా మైనర్ల తల్లి తండ్రులతో కలిసి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి మైనర్లు వాహనాలను నడిపిస్తే ఎటువంటి అనర్థాలు చోటు చేసుకుంటాయి అనే విషయాలపై స్వయంగా తల్లి తండ్రులకు ఎస్పీ అవగాహన కల్పించారు. ఎస్పీ అవగాహన కార్యక్రమం చేపట్టిన కొద్ది రోజుల వరకు మైనర్లు వాహనాలకు దూరంగా ఉన్నారు.కానీ మళ్ళీ శర మామూలుగా మారిపోయింది.మునుపటి మాదిరిగానే మైనర్లు వాహనాలపై తమ జోరును కొనసాగిస్తున్నారు.

# బడికి రాకుండానే జీతం..



- ఐదు తరగతులకు ఒకే ఉపాధ్యాయుడు
- సొంత టీచర్‌తో విద్యాబోధన
- ప్రైవేట్ టీచర్ కు అనుమతి లేదు
- ప్రధానోపాధ్యాయులకు మెమో
- మండల విద్యాధికారి హరిలాల్

**వికారాబాద్ జిల్లా బ్యూరో, ఆగస్టు 23 (జనం సాక్షి) :** ఉద్యోగం లేక డిగ్రీలు చేత పట్టుకొని రోడ్లమీద తిరుగుతున్న ఈ రోజుల్లో.. ఉన్న ఉద్యోగానికి ఎగనామం పెట్టి నెలసరి జీతం పొందుతున్న ప్రధానోపాధ్యాయుడి బాగోతం బయటపడింది . రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గం లోని బొమ్రాస్పేట్ మండలం గాజులకుంట తాండ సిపిఎస్ పాఠశాలలో ఈ వైనం వెలుగులోకి వచ్చింది. ఆ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్న మోచు వెంకటేశం పాఠశాలకు రాకుండానే నెలసరి జీతం పొందుతున్నట్లు తేలింది. కర్త కర్మ క్రియ అతడే అన్నట్లు ప్రతిరోజు పాఠశాలకు రావలసిన ప్రధానోపాధ్యాయులు పాఠశాలకు రాకుండా విద్యాశాఖ ఉన్నత అధికారుల అనుమతి లేకుండా సొంతగా ఒక ప్రైవేట్ టీచర్ ను ఏర్పాటు చేసుకొని విద్యార్థులకు విద్యాబోధన చేయిస్తున్నారు. ఈ పాఠశాలకు ప్రధానోపాధ్యాయుడు రాని కారణంగా గాజుల కుంట తండా గ్రామస్తులంతా తమ పిల్లలను వేరే పాఠశాలలో చేర్పించడానికి ప్రయత్నించడంతో విధి లేని స్థితిలో ప్రధానోపాధ్యాయుడు వెంకటేష్ సొంతగా ఒక ప్రైవేట్ టీచర్ ను ఏర్పాటు చేసుకొని పాఠశాలకు రాకుండా విద్య బోధన సాగిస్తున్నారు. ప్రజా ప్రతినిధులతో కలిసి మండల అధికారులు పాఠశాల తనిఖీ కోసం వెళ్ళినప్పుడు ప్రధానోపాధ్యాయుడు వెంకటేష్ బాగోతం బయటపడింది. ఎంత కాలంగా పాఠశాలకు ప్రధానోపాధ్యాయులు దుమ్మా కొడుతున్నా డో ఇప్పటివరకు మండల అధికారులకు తెలియదు. పాఠశాల ఆకస్మికంగా తనిఖీకి వెళ్ళినప్పుడు ప్రధానోపాధ్యాయుడు స్థానంలో ఒక ప్రైవేట్ టీచర్ విద్యా బోధన చేయడం అధికారుల దృష్టికి వచ్చింది. ఈ విషయమై ఆ ప్రైవేట్ టీచర్ ను అధికారులు ప్రశ్నిస్తే ప్రధానోపాధ్యాయుడు వెంకటేష్ ఇక్కడ టీచరుగా నియమించుకున్నట్లు తెలియజేశారు. సిపిఎస్ పాఠశాలలో ఐదు తరగతులు ఉన్నాయి. 26 మంది విద్యార్థులు పాఠశాలలో చదువుకుంటున్నారు. ఐదు తరగతులకు ఒకరే ఉపాధ్యాయులు విద్యా బోధన చేయవలసి ఉంది. కానీ ఆ ఉపాధ్యాయుడు కూడా పాఠశాలకు రాకుండా ప్రైవేట్ టీచర్ నే ఏర్పాటు చేసుకొని ఇంటి దగ్గర ఉంటూ జీతం పొందుతున్నాడు. అత్యవసర పరిస్థితి అయితే తప్ప పాఠశాలకు ఉపాధ్యాయుడు రావడంలేదని గ్రామస్తులు తెలియజేశారు. ఈ విషయం తెలుగులోకి రాగానే మండల విద్యాధికారి హరి లాల్ ప్రధానోపాధ్యాయుడు వెంకటేష్ పై చర్యలు తీసుకోవడానికి పూనుకున్నారు. విద్యాశాఖ ఉన్నత అధికారుల అనుమతి లేకుండా పాఠశాలలో ప్రైవేట్ టీచర్ ను ఏర్పాటు చేసుకోవడం. అనుమతి లేకుండా పాఠశాలకు రాకుండా ఉండడం పట్ల చర్య తీసుకుంటామని ప్రధానోపాధ్యాయుడికి సంజాయిషీ నోటీసు జారీ చేశారు. ఇదే విషయమై జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకా దేవికి రిపోర్ట్ చేశారు. ప్రధానోపాధ్యాయుడు నుంచి సంజాయిషీ తీసుకోగానే సంబంధిత ప్రధానోపాధ్యాయుడు పై చర్యలు తీసుకునే అవకాశం ఉంది. కాగా పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన వారిలో వికారాబాద్ జిల్లా గ్రంధాలయ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి ఎంపీడీవో వెంకటేష్ గౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింలు గౌడ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట రాములు గౌడ్ సి ఏ పీ ఎస్ చైర్మన్ జయకృష్ణ కొడంగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లికార్జున్ రామ్ చంద్రారెడ్డి ఏ పీ ఓ ఇలియాస్ పాల్గొన్నారు.

## రాహుల్.. ఎల్లవేళలా నీకు తోడుంటా..

- మానవ దృక్పథం చాటుకున్న మంత్రి కొండా సురేఖ



**హైదరాబాద్, ఆగస్టు 23 (జనంసాక్షి) :** ఇటీవల వరంగల్ జిల్లా గీసుకొండ కు చెందిన గుండేటి రాహుల్ అనే విద్యార్థి రాజస్థాన్ కోటాలో రైలు ప్రమాదంలో తన రెండు కాళ్ళను కోల్పోయాడు. హాస్పటల్లో చేర్పించగా 10 లక్షల వరకు ఖర్చు అవుతుందని ఆసుపత్రి యాజమాన్యం తెలుపగా తన దగ్గర అంత డబ్బు చెల్లించే స్తోమత లేకపోవడంతో రాష్ట్ర మంత్రి శ్రీమతి కొండా సురేఖ దగ్గరికి వెళ్లి సమస్య వివరించగా వెనువెంటనే స్పందించిన మంత్రి కొండా సురేఖ ప్రభుత్వ సహకారం సీఎంఆర్ఎఫ్ స్కీమ్ ద్వారా పది లక్షల రూపాయలు మంజూరు చేసి నిమ్స్ లో ఆధునిక పద్ధతులతో కృత్రిమ కాళ్లు అమర్చారు. ఈ సందర్భంగా శనివారం సచివాలయంలో రాహుల్ తన తల్లిదండ్రులతో కొండా సురేఖను కలుసుకొని మంత్రి సహకారంతోనే తమ అబ్బాయి తిరిగి కాళ్లను పొందాడని ఎల్లవేళలా మంత్రి కొండా సురేఖ... సీఎం రేవంత్ రెడ్డి రుణపడి ఉంటామని తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ బాధపడాల్సిన అవసరం లేదని... రాహుల్ నువ్వు ఎలాంటి డిప్రెషన్ లోకి వెళ్లకుండా చక్కగా చదువుకోవాలని మీ అమ్మానాన్నలతో పాటు ఈ అమ్మ (కొండా సురేఖ) కూడా నీకు ఎల్లవేళలా అండగా ఉంటుందన్న విషయం మరువద్దని మంత్రి సురేఖ భరోసానిచ్చారు.

## వినాయక నిమజ్జన ఏర్పాట్లపై అధికారుల సందర్శన



**రాజేంద్రనగర్, ఆగస్టు 23 (జనం సాక్షి) :** వినాయక చవితి పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకొని పోలీసులకు ప్రజల సహకరించాలని ఎసిపి శ్రీకాంత్ గౌడ్, ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డిలు అన్నారు. ఆగస్టు 27 వినాయక చవితి, మరుసటి మూడు రోజుల నుంచి వినాయక నిమజ్జనం సందర్భంగా శంషాబాద్ మున్సిపల్ కమిషనర్ సుమన్ రావు తో కలిసి మున్సిపాలిటీ పరిధిలోని తొండుపల్లి, పోశెట్టి గూడ చెరువులను అదికారులు సందర్శించి ఏర్పాట్లను పరిశీలించి సమీక్షించారు. ఈ సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో వినాయక ప్రతిమలు పెరుగుతుండడం వల్ల కమీషనర్‌తో తీసుకోవాల్సిన అంశాలపై చర్చించారు.

## వందేళ్ల ప్రణాళికతో హైడ్రా పని చేస్తోంది

- ఒకటి రెండేళ్లకు పరిమితం కాదన్న హైడ్రా కమిషనర్
- మీట్ ది ప్రెస్‌లో హైడ్రా పనితీరును వివరించిన ఏవీ రంగనాథ్





**హైదరాబాద్, ఆగస్టు 23 (జనంసాక్షి) :** "నగర భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని హైడ్రా పని చేస్తోంది. ముందు తరాలకు హైడ్రా ఫలాలు మరింత అందుతాయి. ఒకటి రెండేళ్ళ లక్ష్యంగా కాకుండా.. వంద సంవత్సరాలను దృష్టిలో పెట్టుకొని హైడ్రాపని చేస్తోంది. మొదట్లో హైడ్రాపై కొన్ని అపోహలున్నా.. ఫలితాలను చూస్తున్న నగర ప్రజలకు స్పష్టత వస్తోంది" అని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ చెప్పారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ శనివారం బషీర్‌భాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీట్ ది ప్రెస్ లో కమిషనర్ ఏవీ రంగనాథ్ హైడ్రా పనితీరును వివరించారు. ప్రజల్లో హైడ్రా పట్ల నెలకొన్న అపోహలు, విమర్శలకు సమాధానాలు ఇచ్చారు. ఏడాది కాలంలో సాధించిన ప్రగతి, ఆటంకాల గురించి వివరించారు. హైడ్రా వల్ల నగరానికి మేలు జరిగిందని.. ఇకపై మరింత మరింత మంచి జరుగుతుందన్నారు. రాజకీయ ఉద్దేశంతో హైడ్రా పని చేయడం లేదని స్పష్టం చేశారు. గొలుసుకట్టు చెరువులను కాపాడడం.. వాటిని అభివృద్ధి చేయడం ద్వారా వరదలు నివారించడానికి కృషి చేస్తున్నామని హైడ్రా కమిషనర్ తెలిపారు. దాదాపు 500ల ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడమని దీని విలువ రూ. 30 వేల కోట్లకు పైగా ఉంటుందని చెప్పారు. వందలాది పార్కులను కాపాడమని.. లే ఔట్లను పునరుద్ధరించి అనేకమంది సామాన్యులకు న్యాయం చేశామన్నారు.

## విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు



**రాజోలి, ఆగస్టు 23 (జనంసాక్షి) :** మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన భోజనం అందించాలని రాజోలి తహాసిల్దార్ రామ్మోహన్ అన్నారు. శనివారం రాజోలి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్ వంటగదిని పరిసరాలను మధ్యాహ్నం భోజనాన్ని నిశితంగా పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అల్పాహారం అందుతుందని, హాస్టల్ వసతులు సరిగ్గా ఉన్నాయా, ఉపాధ్యాయులు విద్య బోధన పనితీరు, విద్యాబోధనపై పలు అంశాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందవలసిన పౌష్టిక ఆహారం సరిగ్గా అందించకపోయినా, విద్యార్థుల పట్ల దురుసుగా అసభ్యంగా ప్రవర్తించొద్దని, అలా ఎవరైనా ప్రవర్తిస్తే తమ దృష్టికి తీసుకురావాలని, సిబ్బంది పనితీరుపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తూ వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ చంద్రకాంత్, జూనియర్ అసిస్టెంట్ ఇంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## అర్బన్ రెసిడెన్సియల్ స్కూల్‌ను సందర్శించిన లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్



**గద్వాల నడిగడ్డ, ఆగస్టు 23 (జనం సాక్షి) :** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్, గద్వాల్ అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ ను సందర్శించి, మెను ప్రకారం భోజనం అందిస్తున్నారో లేదో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ మాట్లాడుతూ విద్యార్థులకు న్యాయ సలహాలు, బాలల హక్కుల, చట్టాలు, పోక్సో చట్టం గురించి అవగాహన కల్పించారు. విద్యార్థులు ఈ సందర్భంగా తమ సమస్యలను, భోదన సిబ్బంది కొరత, బాత్రూమ్స్ అందుబాటులోకి రాలేదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ వి. రాజేందర్, బి. శ్రీనివాసులు, డి.లక్ష్మణ స్వామి, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మీసేవ కేంద్రాల నిర్వహకులు అవకతవతలుకు పాల్పడితే కఠిన చర్యలు

- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



**వికారాబాద్ జిల్లా బ్యూరో, ఆగస్టు 23 (జనం సాక్షి) :** మీసేవ కేంద్రాల నిర్వాహకులు అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ హెచ్చరించారు శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మీసేవ కేంద్రాల నిర్వహణ, వివిధ సేవలకు నిర్ధారించిన రుసుము తదితర అంశాలపై మీసేవ నిర్వాహకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ మాట్లాడుతూ... మీసేవ కేంద్రాల్లో రసీదు పై చూపబడిన రుసుము కంటే అధికంగా వసూలు చేస్తున్నట్లుప్రజల నుండి ఫిర్యాదులు వస్తున్నాయని, నిర్వాహకులు ఇలాంటి వాటికి పాల్పడితే మీసేవ కేంద్రం గుర్తింపును రద్దు చేయడం జరుగుతుందన్నారు. మీసేవ నిర్వాహకులు రసీదు పై చూపబడిన రుసుము కంటే అధికంగా రుసుము అడిగినట్లయితే ఏదేని పరిష్కారం కోసం 1100 కాల్ సెంటర్ ను సంప్రదించాల్సిందిగా ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ ప్రజలకు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో ఈ-జిల్లా మేనేజర్ మహమూద్ పాల్గొన్నారు.

## బొడ్డుపల్లి పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



**దేవరకొండ, ఆగస్టు 23 (జనంసాక్షి) :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చికిత్స కోసం వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం మండల పరిధిలోని బొడ్డుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని స్థానిక ఆర్డిఓ ఎస్ రమణారెడ్డి, తాహాసిల్దార్ మధుసూదన్ రెడ్డి లతో కలిసి ఆకస్మికతనికి చేపట్టారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు అందిస్తున్న తీరును కలెక్టర్ ఆరా తీశారు. సిబ్బంది హాజరు పట్టిక, ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలు తదితర విషయాలపై వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు పేషెంట్లతో మాట్లాడి ఏ విధంగా వైద్య సేవలు అందిస్తున్నారు. అన్ని వసతులు సక్రమంగా ఉన్నాయా..? ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా..? అని వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## ప్రమాదాల నివారణకు డిష్ అంతర్జాల వైర్లు తొలగింపు



**రాజేంద్రనగర్, ఆగస్టు 23 (జనం సాక్షి) :** ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రమాదాల నివారణకు విద్యుత్ స్తంభాలపై అనధికారికంగా ఏర్పాటుచేసిన డిష్, అంతర్జాల వైర్లను మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని అల్కాపూర్ లో విద్యుత్ శాఖ అధికారులు తొలగించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సీనియర్ అధికారులు రంగారెడ్డి సిజిఎం జోన్ పాండ్య నాయక్ ఇంచార్జ్ ఎస్సీ సైబర్ సిటీ రామ్ బాబు ,డిఈ రమేష్ చంద్ర, ఎడిఈ అంబేద్కర్, ఎఈ సంతోష్ ,అతర్వా ఫెడరేషన్ ఆఫ్ ఆల్ కాలనీస్ మణికొండ అధ్యక్షుడు వంశీ, ఈసీ సభ్యులు డాక్టర్ పి. అవినాష్, శ్రీనివాస్ రెడ్డి, బాబు రావు, శ్రీధర్ చకిలం, క్రియాశీల సభ్యులు రాజు, మమ్ముల గోవర్ధన్ రెడ్డి లు పాల్గొన్నారు.

## చందానగర్ ఖజానా జ్యువెల్లర్స్ దోపిడీ కేసులో పురోగతి

- ఆరుగురు నిందితుల అరెస్ట్





**శేరిలింగంపల్లి, ఆగస్టు 23 (జనంసాక్షి) :** నగరంలో పెను సంచలనం సృష్టించిన చందానగర్ ఖజానా జ్యువెలర్స్ దోపిడీ కేసు ఘటనలో శనివారం వరకు మొత్తం ఆరుగురు నిందితులను అరెస్టు చేసినట్లు సైబరాబాద్ సిపి అవినాష్ మహంతి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన పలు విషయాలను వెల్లడించారు. ఈనెల 12న ఉదయం పదిన్నర గంటల సమయంలో ఆరుగురు నిందితులు ముంబై జాతీయ రహదారిపై చందానగర్ లో ఉన్న ఖజానా జ్యువెలర్స్ వజ్రాభరణాల షాపులోకి ప్రవేశించి డిప్యూటీ మేనేజర్ సతీష్ కుమార్ పై కాల్పులకు తెగబడి దాదాపు పది కిలోల వెండి ఆభరణాలను దొంగిలించుకొని వెళ్లిన విషయంలో లోతుగా దర్యాప్తును కొనసాగించి చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో క్రైమ్ నెంబర్ 890/2025 గా నమోదు చేయడంతోపాటు ఈనెల 15న పూణేలోని జేజురి ప్రాంతంలో ఆశిష్ కుమార్ సింగ్, దీపక్ కుమార్ సా ను అదుపులోకి తీసుకోగా, ఈనెల 19న మరో ఇద్దరు నిందితులైన అనేష్ కుమార్ సింగ్, ప్రిన్స్ కుమార్ రజాక్ లను పూణేలోని పింపురి ప్రాంతంలో అదుపులోకి తీసుకొని కిలో వెండి ఆభరణాలను, ఒక కంట్రీమేడ్ తుపాకిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. కాగా శుక్రవారం గుజరాత్ రాష్ట్రంలోని అంకిలేశ్వర ప్రాంతంలో దోపిడీలో కీలక పాత్ర పోషించిన ప్రిన్స్ కుమార్ భారతి, రోహిత్ కుమార్ రజాక్ అలియాస్ రోహిత్ భాటియా ను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి ఒక తుపాకిని, దాదాపు 1000 గ్రాముల వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. ప్రిన్స్ కుమార్ భారతి కి గతంలోనే నేరచరిత్ర ఉందని, బీహార్ రాష్ట్రంలో ఆరు మేజర్ కేసులలో నిందితుడుగా ఉన్నట్లు తెలిపారు. దర్యాప్తు ఇంకా కొనసాగుతుందని ఇందులో భూమికను పోషించిన మరో ముగ్గురు వ్యక్తులను త్వరలోనే అదుపులోకి తీసుకొని మిగిలిన వెండి సొత్తును స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నిస్తామని ఈ సందర్భంగా సిపి స్పష్టం చేశారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించిన ఎంపీ



**రామన్నపేట, ఆగస్టు 23 (జనంసాక్షి) :** రామన్నపేట పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన ఆర్ఓ వాటర్ ప్లాంట్ ను శనివారం భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అలసత్వం వల్లనే అభివృద్ధి చెందలేదని, కమిషన్లకు కక్కుర్తి పడి ఈ రాష్ట్రాన్ని దోచుకు తిన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలోనే నేడు అభివృద్ధి వైపుగా దూసుకు వెళు తున్నామని, ప్రతి గ్రామంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు వచ్చాయని పేదవాడి కలలు కాంగ్రెస్ పాలనలోనే సహకారం అవుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు గంగుల వెంకట్ రాజి రెడ్డి,పున్న జగన్మోహన్, గంపల రామచంద్రారెడ్డి,బత్తుల కృష్ణ, తిమ్మాపురం మహేందర్ రెడ్డి,ఎండి రెహన్, మదూరి జ్యోతి,గుత్తా నర్సిరెడ్డి, అప్పం లక్ష్మీ నర్సు,గోదాసు పృధ్వీరాజ్, జెల్లా వెంకటేశం, వనం చంద్రశేఖర్, పెద్దగోని వెంకటేశం,ఎండి జమీరుద్దీన్, రామిని రమేష్, ఎర్ర శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అనుకున్న లక్ష్యసాధనకు అవిశ్రాంతంగా శ్రమించాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట ప్రతినిధి, ఆగస్టు 23 (జనంసాక్షి) :** జీవితంలో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్య సాధనకు ప్రయత్నించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ విద్యార్థినిలకు సూచించారు. శనివారం పట్టణంలోని మహాత్మా జ్యోతి బాపూలే బిసి వెల్ఫేర్ రెసిడెన్సీయల్ పాఠశాల, కళాశాలను సందర్శించి విద్యార్థినిలతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం చేస్తూ చదువు ,ఇతర అంశాలపై అభిప్రాయాలు, తల్లిదండ్రుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. డిగ్రీ రెండవ సంవత్సరం విద్యార్థినిలతో మాట్లాడుతూ జీవితంలో ఏం అవ్వాలనుకుంటున్నారని ప్రశ్నించారు. అవినీతి రహిత సమాజాన్ని రూపొందించేందుకు సివిల్స్, గ్రూప్స్ పరీక్షలు రాసి ప్రభుత్వ అధికారులమవుతామని, డాక్టర్, టీచర్, సిఏ, ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్,జూనియర్ లెక్చరర్, సాఫ్ట్ వేర్ ఇంజనీర్ అవ్వాలని ఉందని కలెక్టర్ కు తెలిపారు. అనంతరం కెరియర్ పై దిశా నిర్దేశం చేస్తూ ఒకసారి జీవితంలో ఏమి అవ్వాలో నిర్ణయించుకున్న తర్వాత మధ్యలో మార్చుకోకూడదని, అన్ని అవకాశాలు సద్వినియోగం చేసుకుంటూ గమ్యాన్ని చేరేంతవరకు కష్టపడి చదువుకోవాలని సూచించారు. ప్రస్తుతం సమాజంలో డిమాండ్ ఏ రంగంలో ఉందో తెలుసుకోని, అనుభవం ఉన్న వారి సలహా తీసుకోని,నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని చెప్పారు. ఐటీ, మెడికల్, సివిల్ సర్వీసెస్, గ్రూప్స్,టీచర్ బిజినెస్, సిఏ వంటి ఏ రంగాల్లో ఇష్టమో, ఏ రంగంలో ప్రతిభ ఉందో గుర్తించి ఆదిశగా అడుగులు వేయాలని అన్నారు. కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి శ్రీనివాస్ నాయక్, ఆర్సిఓ స్వప్న, డిసిఓ లక్ష్మి, ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ముదిగొండ ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

విద్యార్థుల ఆరోగ్యం పరిశుభ్రత అత్యంత కీలకమని నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం స్థానిక ఆర్డిఓ ఎస్ రమణ రెడ్డి, తహసిల్దార్,మధుసూదన్ రెడ్డి లతో కలిసి ముదిగొండ ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేపట్టారు. తనిఖీ సందర్భంగా కలెక్టర్ పాఠశాల పరిసరాలు, తరగతి గదులు, వంటగదులు, స్టోర్స్ మొదలైనవాటిని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందేలా చూడాలని, పాఠశాల ఆవరణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.




# మొన్న ఈడీ.. నేడు సీబీఐ

- చిక్కుల్లో అనిల్ అంబానీ



**న్యూఢిల్లీ,జనంసాక్షి:** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు రూ. 2,000 కోట్లకు పైగా నష్టం కలిగించిన.. బ్యాంకు మోసం కేసులో రిలయన్స్ కమ్యూ నికేషన్స్,దాని ప్రమోటర్ డైరెక్టర్ 'అనిల్ అంబానీ'కి సంబంధించిన స్థలాలపై సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ శనివారం దాడులు నిర్వహించింది. ముంబైలోని ఆర్‌కామ్‌తో సహా ఆయనకు సంబంధం ఉన్న ఆరు ప్రదేశాలలో ఈ సోదాలు జరిగాయి.బ్యాంకు నిధులు ఎలా దుర్వినియోగం అయ్యాయి?.. రుణాలు మళ్లించబడ్డాయో, లేదో నిర్ధారించడానికి కీలకమైన పత్రాలు, డిజిటల్ ఆధారాలను సేకరించడం కోసం సోదాలు జరుగుతున్నట్లు సమాచారం. ఎస్‌బీఐకి రూ. 2,000 కోట్లకు పైగా నష్టం కలిగించినందుకు ఆర్‌కామ్‌పై కూడా ఏజెన్సీ కేసు నమోదు చేసింది. అనీల్ అంబానీ, ఆర్‌కామ్ మోసానికి పాల్పడినట్లు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జూన్ 13న ప్రకటించింది. జూన్ 24న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు ఒక నివేదికను పంపింది. ఆర్‌బీఐ మార్గదర్శకాల ప్రకారం.. ఒక బ్యాంకు ఒక ఖాతాను మోసపూరితంగా వర్గీకరించిన తరువాత.. ఆ విషయాన్ని రుణదాత 21 రోజుల్లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తెలియజేయాలి.ఆర్‌కామ్‌లో ఎస్‌బీఐ క్రెడిట్ ఎక్స్‌పోజర్‌లో ఆగస్టు 26, 2016 నుంచి అమలులోకి వచ్చే వడ్డీ, ఖర్చులతో పాటు రూ. 786.52 కోట్ల నాన్-ఫండ్ బేస్డ్ బ్యాంక్ గ్యారెంటీతో పాటు.. రూ. 2,227.64 కోట్ల ఫండ్ బేస్డ్ ప్రిన్సిపల్ బకాయిలు ఉన్నాయని ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి గత నెలలో లోక్‌సభకు తెలిపారు. కాగా ఇప్పటికే అనిల్ అంబానీ కంపెనీలపై ఈడీ (ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్) సోదాలు నిర్వహించింది.

# రియల్ ఎస్టేట్ మళ్లీ శరవేగంగా..

- గ్రీన్‌ఫీల్డ్ రోడ్లతో కొత్త ప్రాంతాల అభివృద్ధి
- మెట్రో విస్తరణతో మెరుగైన కనెక్టివిటీ
- త్వరలోనే ఫ్యూచర్ సిటీ క్రెడాయ్ చాప్టర్
- ఏటా లక్ష మంది కార్మికులకు నైపుణ్య శిక్షణ



**రాష్ట్రాభివృద్ధి కసం ప్రభుత్వం చేసే పనులు, అవలంభించే విధానాలు ప్రజలకు తెలిస్తేనే మరింత సక్సెస్ అవుతాయి. రాబోయే తరాల భవిష్యత్తును మార్చేసే అలాంటి కీలక ప్రాజెక్టలకే ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. హైటెక్ సిటీ, ఎయిర్ పోర్ట్, ఔటర్ రింగ్‌లతో సుమారు మూడు దశాబ్దాలుగా రాష్ట్ర ముఖచిత్రం ఎలా మారిపోయిందో అంతకు రెట్టింపు స్థాయిలో మూసీ సుందరీకరణ, ఫ్యూచర్ సిటీ, రీజినల్ రింగ్ రోడ్‌లతో తెలంగాణ దశదిశలు మారిపోతాయి. ఎయిర్‌పోర్ట్‌తో హైదరాబాద్ నుంచి ప్రపంచం మొత్తానికి తలుపు తెరిచినట్టే.. ఔటర్‌తో తెలంగాణ మొత్తానికి కనెక్టివిటీ పెరిగింది. ఇప్పుడిదే స్థాయిలో ప్రపంచ దేశాలను ఆకర్షించే ఈ మూడు గేమ్ చేంజర్ ప్రాజెక్టలు రాష్ట్రాభివృద్ధిని మార్చనున్నాయని భారత స్థిరాస్తి డెవలపర్ల సమాఖ్య(క్రెడాయ్) అధికారులు తెలుపుతున్నారు**

**హైదరాబాద్,జనంసాక్షి:** వరుస ఎన్నికలు, కొత్త ప్రభుత్వ విధానాలు వంటి హనీమూన్ పీరియడ్ ముగిసింది. దీంతో స్థిరాస్తి రంగం మళ్లీ పుంజుకుంటోంది. 18 నెలల్లో నగరంలో 2 కోట్ల చ.అ. ఆఫీసు స్పేస్ లావాదేవీలు జరగడమే ఇందుకు ఉదాహరణ. వంద చ.అ.కు ఒక జాబ్ చొప్పున 2 లక్షల కొత్త ఉద్యోగాలు వచ్చాయి. దీంతో గృహాలకు డిమాండ్ ఏర్పడింది. పాత ప్రభుత్వాలు కేవలం పశ్చిమ హైదరాబాద్ మీదనే దృష్టి పెట్టాయి. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం పాతబస్తీలో మెట్రో విస్తరణ, దక్షిణ హైదరాబాద్‌లో ఫ్యూచర్ సిటీ, రీజినల్ రింగ్ రోడ్.. ఇలా ఎక్కడికక్కడ అభివృద్ధి ప్రణాళికలు చేస్తోంది. గ్రీన్‌ఫీల్డ్ రోడ్లు, ఓఆర్ఆర్- ట్రిపుల్ ఆర్ మధ్య కొత్త ప్రాంతాలలో భూములు అందుబాటులోకి వస్తాయి. వ్యాపార అవకాశాలూ పెరుగుతాయి. రోడ్లను వెడల్పు చేస్తే కార్ల సంఖ్య పెరగడమే తప్ప పెద్దగా ప్రయోజనం ఉండదు. మెట్రో విస్తరణ దూరాలు దగ్గరవుతాయి. ప్రజా రవాణా పెంచితేనే సిటీ అభివృద్ధి, దూరం పెరుగుతుంది. దీంతో కస్టమర్లు ఎక్కడికక్కడ ఇళ్లు కొనుగోలు చేయవచ్చు.ప్రస్తుతం దేశంలో సుమారు 1.10 లక్షల మంది బిల్డర్లు ఉన్నారు. నిర్మాణ రంగంలో అసంఘటిత బిజినెస్ ఎక్కువగా ఉంటుంది. నకిలీ బిల్డర్లు, మధ్యవర్తుల మాయమాటలు నమ్మి, తక్కువ ధరకు వస్తుందనే ఆశతో వారి చేతిలో కస్టమర్లు మోసపోతున్నారు. గృహ కొనుగోలుదారులకు భరోసా, వారి పెట్టుబడులకు భద్రత కల్పించే పదునైనా అస్త్రం రెరా. దీన్ని గత ప్రభుత్వం విస్మరించింది. దీంతో ప్రీలాంచ్, సాఫ్ట్‌లాంచ్‌ల పేరుతో అమాయక కస్టమర్ల కష్టార్జితాన్ని కాజేశారు. కస్టమర్లు అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉంది. అనుమతులు లేకుండా, రూపాయి పన్ను చెల్లించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరించే నకిలీ బిల్డర్లను హైడ్రా తరహాలో కఠినంగా వ్యవహరించాలి. ఈమేరకు రెరాను మరింత బలోపేతం చేయాలి. దేశీయ నిర్మాణ రంగంలో వచ్చే పదేళ్లలో 4.5 కోట్ల మంది నైపుణ్య కార్మికులు అవసరం. ఒడిశా, జార?ండ్, బీహార్, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉత్తర్‌ప్రదేశ్, రాజస్థాన్ వంటి రాష్ట్రాల నుంచి సుమారు 18 లక్షల మంది కార్మికులు తెలంగాణ నిర్మాణ రంగంలో పనిచేస్తున్నారు. వీరిలో చాలా మంది నైపుణ్య కార్మికులు నెలకు రూ.40 వేల నుంచి రూ.లక్ష వరకూ సంపాదిస్తున్నారు. కొడంగల్, నిజామాబాద్, పరిగి, కరీంనగర్, వరంగల్ వంటి మన తెలంగాణ నుంచి యువత ముంబై, ఎన్‌సీఆర్-ఢిల్లీ, దుబాయ్, గల్ఫ్ వంటి దేశాలకు వలస వెళ్తున్నారు. నెలకు రూ.25-రూ.30 వేలకు పనిచేస్తున్నారు. ప్రస్తుతం మన రాష్ట్రంలో సుమారు వెయ్యి ఐటీఐ, పాలిటెక్నిక్, ఇంజినీరింగ్ కాలేజీలున్నాయి. ఆయా విద్యా సంస్థలు అకడమిక్ స్థాయిలో బాగానే ఉన్నా ఆన్‌సైట్ ప్రాక్టికల్ శిక్షణలో వెనుకబడి ఉన్నాయి. 12 తరగతిలోపు, ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లకు 180 రోజుల పాటు నైపుణ్య శిక్షణ ఇవ్వాలని నిర్ణయించాం. 90 రోజుల పాటు క్లాస్‌రూమ్ శిక్షణ, 90 రోజులు ఆన్‌సైట్ ట్రెయినింగ్ ఉంటుంది. ఈమేరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాం. త్వరలోనే జరగనున్న క్రెడాయ్ స్టేట్‌కాన్ సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డితో చర్చించనున్నాం. ప్రస్తుతం క్రెడాయ్ తెలంగాణలో 15 చాప్టర్లు, వెయ్యి మంది సభ్యులు ఉన్నారు. వీటిని 25 చాప్టర్లకు విస్తరించాలన్నది లక్ష్యం. త్వరలోనే ఫ్యూచర్ సిటీ క్రెడాయ్ చాప్టర్‌ను ప్రారంభించనున్నాం. కనీసం ఒక్క ఆక్యుపెన్సీ సర్టిఫికెట్(ఓసీ) పొందిన, నాణ్యమైన 30 మంది సభ్యులతో ఈ చాప్టర్‌ను తెరవనున్నాం. కోడ్ ఆఫ్ కండక్ట్ విధిగా పాటించే సభ్యులతో ఆ తర్వాత సంగారెడ్డి, జహీరాబాద్ చాప్టర్లు కూడా రానున్నాయి. ప్రభుత్వం, బిల్డర్లకు మధ్య క్రెడాయ్ వారధిలా పనిచేస్తుంది. ప్రభుత్వ పాలసీలు, పన్నులు తదితరాలపై బిల్డర్లకు అవగాహన కల్పిస్తుంది.

## గుడ్ల ధరలు

హైదరాబాద్ ₹ 4.97

వరంగల్ ₹ 4.99

## బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్

₹ 93,150 (22 క్యారెట్లు)

₹ 1,01,620 (24 క్యారెట్లు)

## వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్

₹ 1,30,000

# ఈసీఐ సేవలకు ఆధార్.. ఇక తప్పనిసరి కాదు..




**న్యూఢిల్లీ,జనంసాక్షి:** ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్ (ఈఎస్ఐ) పథకం సేవలకు ఆధార్.. ఇక తప్పనిసరి కాదు. బీమా చేసిన వ్యక్తులు, వారి కుటుంబాలకు ఆధార్ ఆధారిత ధృవీకరణ ఐచ్ఛికంగానే ఉంటుందని ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఈఎస్ఐసీ) స్పష్టం చేసింది. ఈఎస్ఐ పథకం లబ్ధిదారులు ఆధార్ ద్వారా ధృవీకరించుకోకపోయినా తమ వైద్య, నగదు ప్రయోజనాలను పొందగలరు.కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ కింద చట్టబద్ధమైన సంస్థగా, ఈఎస్ఐసీ సంఘటిత రంగంలోని కార్మికులకు సమగ్ర ఆరోగ్య బీమా, సామాజిక భద్రతను అందిస్తుంది. ఇందులో వైద్య సంరక్షణ, అనారోగ్యం, ప్రసూతి ప్రయోజనాలు, వికలాంగుల పరిహారంతోపాటు సభ్యులపై ఆధారపడిన వారికి పెన్షన్లు ఉన్నాయి.బెనిఫిట్ డెలివరీని సులభతరం చేయడానికి, కాగిత ప్రక్రియను తగ్గించడం కోసం గతంలో ఆధార్ ధృవీకరణను ప్రవేశపెట్టినట్లు కార్మిక మంత్రిత్వ శాఖ వివరించింది. అయితే ఆధార్ వెరిఫికేషన్ లేని కారణంతో లబ్ధిదారులకు సేవలను నిరాకరించబోమని ఈఎస్ఐసీ స్పష్టం చేసింది. ఆధార్ స్థానంలో పాస్ పోర్టులు, పాన్ కార్డులు, డ్రైవింగ్ లైసెన్సులు వంటి ప్రత్యామ్నాయ గుర్తింపు పత్రాలను స్వీకరిస్తున్నట్లు వెల్లడించింది. ఈఎస్ఐసీ సేవలను మరింత మెరుగుపరిచేందుకు పలు కీలక కార్యక్రమాలను లోక్ సభకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో కార్మిక మంత్రిత్వ శాఖ వివరించింది. ద్వితీయ, తృతీయ ఆరోగ్య సేవలను మెరుగుపరచడానికి ఆయుష్మాన్ భారత్-ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన (పిఎంజెఎవై) ఆసుపత్రులతో సహకారం కుదుర్చుకున్నట్లు వెల్లడించింది. శాశ్వత అంగవైకల్యం పొందిన సభ్యులు, వారి మీద ఆధారపడిన కుటుంబ సభ్యులకు పరిహారాన్ని మరింత పెంచినట్లు వివరించింది.బీమా లబ్ధిదారులు, ముఖ్యంగా మహిళలు నగదు ప్రయోజన క్లెయిమ్లను డిజిటల్‌గా సమర్పించడానికి వీలు కల్పించే కొత్త ఆన్‌లైన్ పోర్టల్‌ను కూడా ప్రారంభించినట్లు పేర్కొంది.ఈఎస్ఐ పథకం ఉద్యోగులందరికీ వర్తించదు. ఎవరైతే నెలకు రూ.21 వేలు లేదా అంత కంటే తక్కువ జీతం పొందుతున్నారో వారికే ఈ ఇన్సూరెన్స్ స్కీమ్ వర్తిస్తుంది. అదే దివ్యాంగ ఉద్యోగులు అయితే రూ.25 వేల వరకూ జీతం పొందుతున్నవారు కూడా ఈ పథకానికి అర్హులు.

## ఏడాదికి 50 రాకెట్లు ప్రయోగించాలి

మరింతమంది వ్యోమగాములను తయారుచేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇందులో యువత కూడా భాగం కావాలని పిలుపునిచ్చారు. ఏదీ మనకు చివరి సరిహద్దు కాదనే విషయాన్ని అంతులేని విశ్వం తెలియజేస్తోందని.. అదేవిధంగా భారత్ ఎటువంటి హద్దులు లేనివిధంగా అంతరిక్ష రంగంలో ముందుకువెళ్లాలని ఆశాభావం వ్యక్తంచేశారు. శాస్త్రవేత్తలు చేస్తున్న కృషితో త్వరలో గగన్‌యాన్ మిషన్‌ను ప్రారంభించనున్నామని.. మరికొన్నేళ్లలో సొంత స్పేస్ స్టేషన్ ను కూడా ఏర్పాటుచేసుకుంటామని ప్రధాని పేర్కొన్నారు. అంతరిక్ష రంగాన్ని అభివృద్ధి చేయడంలో ప్రైవేట్ రంగం ముందుకురావాలని కోరారు. 2040 నాటికి చంద్రుడిపై తొలిసారిగా భారత వ్యోమగామిని దించుతామని సంస్థ ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఇటీవల వెల్లడించారు. రోదసి యాత్రల కోసం నలుగురు వ్యోమగామి అభ్యర్థులను ఎంపిక చేశామన్నారు. వీరంతా భారత వైమానిక దళానికి చెందిన టెస్ట్ పైలట్లు అని వివరించారు. గగన్‌యాన్ ప్రాజెక్టు ద్వారా రోదసి అన్వేషణలో తదుపరి అంకాన్ని ఇస్రో చేపట్టనుందని తెలిపారు. దీనికింద ఇద్దరు లేదా ముగ్గురు భారత వ్యోమగాములను దిగువ భూకక్ష్యలోకి పంపుతామన్నారు. మూడు రోజుల తర్వాత వారు భూమికి తిరిగొస్తారని చెప్పారు.


# పార్లమెంట్‌లో ఆ చెట్టుతో భద్రతకు సవాలే..

**ఒకటో నెంబరు భారీ వృక్షాన్ని తొలగించే పనిలో అధికారులు**



**న్యూఢిల్లీ,జనంసాక్షి:** పార్లమెంట్‌లో ఓ చెట్టు.. వీవీఐపీల భద్రతకు సవాల్‌గా మారింది. గజ ద్వారం వద్ద ఉన్న ఆ వృక్షంతో భద్రతా సమస్యలు తలెత్తుతున్నాయి. దీంతో ఆ చెట్టును మరో చోటుకు మార్చేందుకు భద్రతా సిబ్బంది సన్నాహాలు ప్రారంభించారు. వివరాల్లోకి వెళితే.. కొత్త పార్లమెంట్ భవనంలోని ఆరు ప్రవేశ మార్గాల్లో గజ ద్వారం ఒకటి. ప్రధాని నరేంద్రమోదీ తరచూ ఈ మార్గం నుంచే సభకు వెళ్తుంటారు. ఈ గేటు వద్ద ఓ పసుపు పూల చెట్టు ఉంది. 'నంబర్ 1గా పేర్కొన్న ఈ చెట్టు విపరీతంగా పెరిగి ఈ ప్రాంతంలో భద్రతకు అడ్డంకిగా మారింది. వీవీఐపీలు వెళ్లే మార్గంలో ఈ చెట్టు వల్ల భద్రతాపరమైన సమస్యలు ఎదురవుతుండటంతో దీన్ని ఇక్కడి నుంచి మార్చాలని స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్ (ఎస్‌పీజీ) భావించింది. ఇదే విషయాన్ని కేంద్ర ప్రభుత్వానికి చెందిన సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ (సీపీడబ్ల్యూడీకి)కు వివరించింది. పార్లమెంట్ వద్ద భద్రతా ఉల్లంఘన.. గోడ దూకి లోపలికి వెళ్లిన చొరబాటుదారుడు అయితే, ఈ చెట్టును తొలగించాలంటే దిల్లీ అటవీ శాఖ నుంచి అనుమతి తప్పనిసరి. దీంతో ఆ భద్రతా సిబ్బంది ఆ ప్రక్రియను ప్రారంభించారు. ఇందుకోసం ఇప్పటికే అటవీశాఖ వద్ద రూ.57వేల సెక్యూరిటీ డిపాజిట్‌ను జమ చేశారు. వచ్చేవారం పార్లమెంట్ ప్రాంగణంలోని ప్రేరణ స్థల్ వద్దకు దీన్ని మార్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ చెట్టును తరలిస్తున్నందుకు పరిహారంగా సీపీడబ్ల్యూడీ పార్లమెంట్ ప్రాంగణంలోనే మరో 10 మొక్కలు నాటాల్సి ఉంటుందని సంబంధిత అధికారులు వెల్లడించారు.కాగా.. శుక్రవారం ఉదయం పార్లమెంట్ వద్ద భద్రతా ఉల్లంఘన చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. రెడ్ క్రాస్ రోడ్డులోని ఐజీ-2 గేటు వద్ద ఉన్న చెట్టు ఎక్కి ఓ వ్యక్తి పార్లమెంట్ ప్రాంగణంలోకి చొరబడ్డాడు. అప్రమత్తమైన భద్రతా సిబ్బంది వెంటనే అతడిని అరెస్టు చేశారు. నిందితుడి మానసిక పరిస్థితి సరిగా లేదని ప్రాథమికంగా నిర్ధరించారు.

# ఎవరూ తప్పించుకోలేరు.. ఏకంగా 8 కోట్ల ట్రాఫిక్ చలాన్లు!




**న్యూఢిల్లీ,జనంసాక్షి:** ప్రపంచంలో ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న దేశాల జాబితాలో భారత దేశం కూడా ఉంది. దేశంలో రోడ్డు ప్రమాదాల సంఖ్యను తగ్గించడానికి ప్రభుత్వం ట్రాఫిక్ నియమాలను కఠినతరం చేసింది.ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించినవారికి భారీ జరిమానాలు విధిస్తున్నారు. 2024లో మాత్రమే అధికారులు దేశం మొత్తం మీద 8 కోట్ల కంటే ఎక్కువ ట్రాఫిక్ చలాన్లు జారీ చేశారు. ఈ చలాన్ల మొత్తం విలువ సుమారు రూ. 12,000 కోట్లు.దేశ రాజధాని ఢిల్లీలో ఎక్కువ ట్రాఫిక్ రూల్స్ తప్పుతున్నట్లు, జరిమానాలు కూడా ఇక్కడ నుంచే ఎక్కువ వసూలవుతున్నట్లు తెలుస్తోంది. ఇక్కడ ట్రాఫిక్ పోలీసులు ఓవర్ స్పీడ్, రెడ్-లైట్ జంపింగ్, రాంగ్ పార్కింగ్, హెల్మెట్ లేకుండా రైడింగ్ వంటి ఉల్లంఘనలకు ప్రతోరోజూ 5000 కంటే ఎక్కువ ఈ-చలాన్లు జారీ చేస్తున్నారు. ఈ సంఖ్య గురుగ్రామ్‌లో కూడా ఎక్కువగానే ఉంది. మోటారు వాహనాల చట్టం.. ట్రాఫిక్ విభాగాల డేటా ప్రకారం, జరిమానాలు విధించే సాధారణ ఉల్లంఘనలలో హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేయడం, సీటు బెల్ట్ లేకుండా డ్రైవింగ్ చేయడం, ద్విచక్ర వాహనాలపై ముగ్గురు ప్రయాణించడం, ఓవర్ స్పీడ్, డ్రైవింగ్ చేస్తున్నప్పుడు మొబైల్ ఫోన్ ఉపయోగించడం, రెడ్ లైట్లు జంప్ చేయడం, స్టాప్-లైన్ ఉల్లంఘనలు, రాంగ్ లేన్‌లో డ్రైవింగ్ చేయడం వంటివి ఉన్నాయి. హెల్మెట్ ధరించకపోతే.. రూ. 1,000, నిర్దిష్ట వేగం కంటే వేగంగా డ్రైవింగ్ చేస్తే రూ. 2,000 లేదా అంతకంటే ఎక్కువ జరిమానాలు (కొన్ని నగరాల్లో మొదటిసారి ట్రాఫిక్ రూల్ అతిక్రమించినవారికి జరిమానా కొంత తక్కువగా ఉంటుంది) ఉంటాయి. ఒకసారి ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించినవారు.. మళ్లీ మళ్లీ ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తున్నట్లు తెలిస్తే.. వారికి మరింత ఎక్కువ జరిమానా విధించే అవకాశం ఉంది.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ట్రాఫిక్ ఉల్లంఘనలను కనిపెట్టడం చాలా సులభమైపోయింది. ఏఐ కెమెరాలు హై రిజల్యూషన్ ఫోటోలను క్లిక్ చేయడం మాత్రమే కాకుండా.. వీడియో కూడా రికార్డ్ చేస్తాయి. వీటి ఆధారంగానే వాహనదారులకు చలాన్ జారీ చేయడం జరుగుతుంది. ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించి తప్పించుకోవడం అసాధ్యం. దీనిని దృష్టిలో ఉంచుకుని వాహన వినియోగదారులు మసలుకోవాలి. దీనివల్ల రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గుతుంది.

# వాటర్ బాటిల్ రూ.20.. సర్వీస్ ఛార్జీ రూ.100

**హెూటళ్లు, రెస్టారంట్లపై హైకోర్టు ఆగ్రహం**



**న్యూఢిల్లీ(జనంసాక్షి):** హెూటళ్లు, రెస్టారంట్లు ఆహార బిల్లులలో సర్వీస్ ఛార్జీలను కలిపి తీసుకోవడంపై ఢిల్లీ హైకోర్టు మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది.ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధర వసూలు చేస్తున్నప్పుడు.. మళ్లీ కస్టమర్లపై సర్వీసు ఛార్జీల మోత ఎందుకని ప్రశ్నించింది. హెూటళ్లు, రెస్టారంట్లలో సర్వీస్ ఛార్జీలు తప్పనిసరి కాదంటూ ఈ ఏడాది మార్చిలో ఢిల్లీ హైకోర్టు సింగిల్ జడ్జి ధర్మాసనం తీర్పు వెలువరించింది. దీన్ని సవాల్ చేస్తూ నేషనల్ రెస్టారంట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ హెూటల్స్ అండ్ రెస్టారంట్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా పిటిషన్ దాఖలు చేశాయి. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు డివిజన్ బెంచ్.. హెూటళ్లు, రెస్టారంట్ల తీరుపై అసహనం వ్యక్తం చేసింది. "రెస్టారంట్లు తమవద్దకు వచ్చే కస్టమర్లపై మూడు విధాలుగా ఛార్జీలు వసూలుచేస్తున్నాయి. ఆహార పదార్థాలు విక్రయించడం, వాటిని సర్వ్ చేయడం, ఆహ్లాదకర వాతావరణం అందిస్తున్నందుకు ఛార్జీలు విధిస్తున్నాయి. ఇప్పటికే మీరు (రెస్టారంట్లు) ఆహ్లాదకర వాతావరణం అందిస్తున్నామన్న కారణంతో ఎంఆర్‌పీ కంటే ఎక్కువ ధరలు వసూలుచేస్తున్నారు. అలాంటప్పుడు మళ్లీ సేవల కోసం సర్వీస్ ఛార్జీలు ఎలా తీసుకుంటారు? ఉదాహరణకు రూ.20 వాటర్ బాటిల్ ధర రెస్టారంట్లలో రూ.100 వసూలు చేస్తున్నారు. అప్పుడు కస్టమర్ మళ్లీ ఎందుకు సర్వీస్ ఛార్జ్‌ను కట్టాలి? రూ.20 ధర ఉన్న వాటర్ బాటిల్‌ను మెనూలో రూ.100గా పేర్కొన్నప్పుడు అదనంగా వసూలుచేస్తున్న రూ.80 ఎందుకో చెబుతున్నారా?" అని హైకోర్టు డివిజన్ బెంచ్ మండిపడింది. హెూటళ్లు, రెస్టారంట్లు బిల్లులలో సర్వీస్ ఛార్జీలు వసూలుచేయడాన్ని నిషేధిస్తూ వినియోగదారుల రక్షణ ప్రాధికార సంస్థ గతంలో చేసిన మార్గదర్శకాలను సవాలు చేస్తూ పలు రెస్టారంట్ సంస్థలు దాఖలు చేసిన పిటషన్లను మార్చిలో కోర్టు కొట్టేసింది. సర్వీస్ ఛార్జీలను వినియోగదారులు కచ్చితంగా చెల్లించేలా బిల్లులో వాటిని కలిపి ఇవ్వడం వారి హక్కులను ఉల్లంఘించడమే అవుతుందని పేర్కొంది. సర్వీస్ ఛార్జీలు చెల్లించాలా.. వద్దా..? అనే విషయాన్ని కస్టమర్ల విచక్షణకే వదిలేయాలని సూచించింది. ఈవిధంగా వినియోగదారులపై అదనపు ఛార్జీలను విధించే రెస్టారంట్లపై తగిన చర్యలు తీసుకోవాలని వినియోగదారుల రక్షణ ప్రాధికార సంస్థకు సూచించింది.కొన్నిరకాల హెూటళ్లు, రెస్టారంట్లలో వసూలుచేస్తున్న సర్వీస్ ఛార్జీలు.. పన్నుల కిందికి రావని కేంద్ర ప్రభుత్వం 2017లో ప్రకటించింది. వీటిని సేవా పన్నుగా పరిగణించడం పొరపాటేనని తెలిపింది. వాటి చెల్లింపులను వినియోగదారుడి అంగీకారానికే వదిలేస్తున్నట్లు అన్ని హెూటళ్లలో బోర్డు ప్రదర్శించాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. మార్గదర్శకాల ప్రకారం బిల్లులో సేవా రుసుము కాలమ్‌ను ఖాళీగా వదిలేయాలి. అయినప్పటికీ హెూటళ్లు కస్టమర్లపై ఇష్టారాజ్యంగా సర్వీస్ ఛార్జీలు విధిస్తున్నాయి.

# తప్పుదోవ పట్టించేవారిపై కఠిన చర్యలు సుకుంటాం

**ధర్మస్థల కేసు వ్యవహారంపై డిప్యూటీ సీఎం శివకుమార్ ఆగ్రహం**

**బెంగళూరు(జనంసాక్షి):** కర్ణాటకలోని పుణ్యక్షేత్రమైన ధర్మస్థలలో వందల మృతదేహాలను తానే పూడ్చి పెట్టానని ప్రకటించుకున్న పారిశుద్ధ్య కార్మికుడు భీమాను అరెస్టు చేసిన సంగతి తెలిసిందే.తాజాగా దీనిపై రాష్ట్ర ఉపముఖ్య మంత్రి డీ కే శివకుమార్ స్పందించారు. రెండు దశాబ్దాలుగా 'హత్యలు, అత్యాచారాలు, ఖననాలు' జరిగినట్లు తప్పుడు ఫిర్యాదు చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని డిప్యూటీ సీఎం శనివారం వెల్లడించారు.ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ .. ఈ కేసుపై దర్యాప్తు కొనసాగుతోంది. తాజాగా ఈ కేసులో తప్పుడు ఫిర్యాదు చేసిన వ్యక్తిని అరెస్టు చేసిన విషయంపై ప్రశ్నించగా .. తను మాట్లాడిన తర్వాతే భాజపా నేతలు ఈ విషయంపై మాట్లాడుతున్నారని అన్నారు. ధర్మస్థల దేవాలయం, సంస్థలకు నాయకత్వం వహిస్తున్న కుటుంబం సీఎం సిద్ధరామయ్యను కలిసి దర్యాప్తును స్వాగతించినట్లు తెలిపిన విషయాన్ని చెప్పారు.

# 'పశు వ్యవసాయ రంగంలో వ్యూహాత్మక విధానాలు అవసరం'

**(సీఎల్ఎఫ్ఎంఏ) ఛైర్మన్ డాక్టర్ దివ్యకుమార్ గులాట**

**జనంసాక్షి:** భారత పశు వ్యవసాయ రంగాన్ని పరిరక్షించడానికి వ్యూహాత్మక విధానాలు అవసరమని కాంపౌండ్ లైవ్‌స్టాక్ ఫీడ్ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా(సీఎల్ఎఫ్ఎంఏ) ఛైర్మన్ డాక్టర్ దివ్యకుమార్ గులాటీ అన్నారు.సీఎల్ఎఫ్ఎంఏ 58వ వార్షిక సాధారణ సమావేశం, 66వ జాతీయ సింపోజియం హైదరాబాద్‌లో జరుగుతున్న నేపథ్యంలో ఆయన మాట్లాడారు.ప్రస్తుత ఆహారోత్పత్తి ఖర్చుతో మొక్కజొన్న పంటలో సుస్థిరత సాధ్యం కాదు. దిగుబడి పెంచేందుకు చేసే ఫీడ్ ఫార్ములేషన్లు నియంత్రణ, నిబంధనలకు కట్టుబడి ఉంటాయి. ఉన్న పంటలో ఉత్పాదకతను పెంచడానికి ప్రభుత్వ మద్దతుతో ఆర్ అండ్ డీ, మౌలిక సదుపాయాల నవీకరణలు అవసరం. రైతు కేంద్రీకృత విధానాలు రూపొందించాలి. ఈ మేరకు చర్యలు తీసుకోకపోతే దాణాకు సంబంధించి భారత్ నికర దిగుమతిదారుగా మారే ప్రమాదం ఉంది' అని గులాటీ తెలిపారు.పశుపోషణ వ్యవసాయ జీడీపీలో దాదాపు మూడింట ఒక వంతు దోహదం చేస్తుంది. పౌల్ట్రీ, డెయిరీ, ఆక్వాకల్చర్ రైతుల సమ్మిళిత ప్రాతినిధ్యాన్ని సీఎల్ఎఫ్ఎంఏ పిలుపునిచ్చింది.

# మా పెళ్లికి తప్పక రండి..

## కొత్త తరహా సైబర్ క్రైం

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** అమాయక ప్రజల ఖాతాల్లో డబ్బులు కాజేసేందుకు సైబర్ కేటుగాళ్లు ఎప్పుడూ కాచుకొని కూర్చుంటున్నారు. కొత్త మార్గాల్లో బురిడీ కొట్టించి ఖాతా దారుడికి తెలియకుండా సొమ్ము బదిలీ చేసుకుంటున్నారు ఇలాగే మహారాష్ట్రలోని హింగోలీకి చెందిన ప్రభుత్వ ఉద్యోగి మోసపోయారు. జాతీయ మీడియా కథనాల ప్రకారం..ఆగస్టు 30న వివాహం ఉందంటూ వాట్సప్ వేదికగా బాధితుడికి ఆహ్వానం అందింది "పెళ్లికి రండి. ఆనందం అనే గేట్లు తెరిచే కీ ప్రేమ" అని ఒక సందేశాన్ని పంపి.. వెడ్డింగ్ ఇన్విటేషన్ కార్డ్‌ను ఒక ఫైల్ రూపంలో జతచేశారు. అదొక ఆండ్రాయిడ్ అప్లికేషన్ ప్యాకేజీ (ఏపీకే). ఇక సదరు ఉద్యోగి ఆ ఫైల్‌ను క్లిక్ చేయగానే.. సైబర్ నేరగాళ్లు అతడి డేటా మొత్తాన్ని పొందారు. వెంటనే అతడి ఖాతాలోని రూ.1,90,000ను కాజేశారు. తర్వాత అసలు విషయం తెలుసుకున్న బాధితుడు వెంటనే హింగోలీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం సైబర్ క్రైమ్ విభాగం కేసు దర్యాప్తు చేస్తోంది. ఈ వెడ్డింగ్ ఇన్విటేషన్ స్కామ్ గత ఏడాది వెలుగులోకి వచ్చింది. దీనికింద పలువురు తమ డబ్బు పోగొట్టుకున్న ఘటనలు వెలుగుచూశాయి. గుర్తుతెలియని నంబర్లు, ఖాతాల నుంచి వాట్సప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ తదితరాలకు ఆహ్వాన పత్రికలు, డాక్యుమెంట్లు, వీడియోలు, లింకులు, ఫైళ్లు పంపిస్తారు. వీటిని ఎవరు పంపారన్న ఆసక్తితో క్లిక్ చేస్తే మన ప్రమేయం లేకుండానే ఫోన్‌లోకి ఏపీకే ఫైల్ రూపంలో ఉండే యాప్ డౌన్‌లోడ్ అవుతుంది. గ్యాలరీ, యాప్‌లలోని డేటా సహా అన్ని రకాల అనుమతుల్ని ఈ మాల్‌వేర్ దానంతట అదే తీసుకుంటుంది. మనకు తెలిసినవారి ఆహ్వానపత్రిక, వీడియో అని భావించి డౌన్‌లోడ్ చేస్తే ప్రమాదకర సాఫ్ట్‌వేర్‌లతో కూడిన యాప్‌లు ఇన్‌స్టాల్ అయి ఫోన్ హ్యాక్ అవుతుంది. తద్వారా నేరగాళ్లు పూర్తిగా వారి అధీనంలోకి తీసుకుని బ్యాంకు ఖాతాల నుంచి డబ్బు బదిలీ చేసుకుంటారు. ఫోన్, కంప్యూటర్‌లోని వ్యక్తిగత ఫొటోలు, ఇతర సమాచారాన్ని సేకరించి బెదిరింపులకు దిగడం లాంటి నేరాలకు పాల్పడే ప్రమాదముంటుంది. వీటి బారిన పడకుండా అప్రమతంగా వ్యవహరించాలని సైబర్ నిపుణులు సూచనలు చేస్తున్నారు. ఫోన్‌కు ఏదైనా ఫైల్ వచ్చినప్పుడు అది ఏ రకమో చివరి అక్షరాలు తెలియజేస్తాయి. ఉదాహరణకు వెడ్డింగ్ ఇన్విటేషన్ పేరుతో పీడీఎఫ్ ఫైల్ పంపిస్తే 'వెడ్డింగ్ ఇన్విటేషన్.పీడీఎఫ్' అని, ఏపీకే ఫైల్ అయితే 'వెడ్డింగ్ ఇన్విటేషన్.ఏపీకే' అని ఆంగ్ల అక్షరాల్లో ఉంటుంది. ఏపీకే అని ఉంటే డౌన్‌లోడ్ చేయవద్దని తెలిపింది.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
24 ఆగస్ట్ 2025

# ఉద్యోగుల భద్రత ప్రభుత్వాల బాధ్యత

**సిపిఎస్ విధానాన్ని రద్దుచేయాలి**

**తెలంగాణ సిపిఎస్ ఉద్యోగుల సంఘ రాష్ట్ర అధ్యక్షులు దర్శన్ గౌడ్**



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 23 (జనంసాక్షి) :** 2005 సెప్టెంబర్ 1తరువాత నియామకమైన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిన సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి 1980 రివైజ్డ్ పెన్షన్ రూల్స్ ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి 2 లక్షల పై చిలుకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయుల కుటుంబాలలో వెలుగులు నింపాలని కోరుతూ తెలంగాణ సిపిఎస్ ఉద్యోగుల సంఘ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1 సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాద్ లో చేపట్టిన పాత పెన్షన్ సాధనకై సిపిఎస్ ఉద్యోగుల ఆత్మ గౌరవసభకు అధిక సంఖ్యలో ఉద్యోగ, ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ ఆగస్టు 19 నుంచి 31 వరకు చేపట్టిన 33 జిల్లాల్లో సిపిఎస్ ఉద్యోగులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు.రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లోని ప్రభుత్వ కార్యాలయాల్లో శనివారం గోడ పత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు లింగమొల్ల దర్శన్ గౌడ్ మాట్లాడుతూ.. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి ఆర్థిక భద్రత కల్పించి ఉద్యోగ విరమణ అనంతరం ఉద్యోగులు ఆత్మ గౌరవంతో జీవించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.అనంతరం రాష్ట్రప్రధాన కార్యదర్శి నాగవెళ్ళి ఉపేందర్ మాట్లాడుతూ సిపిఎస్ విధానం రద్దు కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే సాధ్యం అని ఉద్యోగులు భావిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి మారం లింగరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ మల్లారం అర్జున్, పురపాలక సంఘం టిఎన్జీవో జిల్లా ప్రధాన కార్యదర్శి సంపత్ రెడ్డి, నాయకులు జ్యోతి, మాలతి,పరశురాం,బాలు వెంకటేష్, మంజుల, అంజమ్మ, దేవేంద్ర, లావణ్య, లక్ష్మీ, రేష్మ తో పాటు 50 మంది ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# ప్రతిపక్ష నేతగా కేసీఆర్, హామీల అమలులో సీఎం రేవంత్ విఫలం

**ప్రభుత్వం మెడలు వంచైనా పింఛన్లను సాధించుకుందాం : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ**



**బోధన్, ఆగస్టు 23 ( జనంసాక్షి ) :** అసెంబ్లీలో ప్రజా సమస్యలు లేవనెత్తడంలో ప్రతిపక్ష నేతగా కేసీఆర్, హామీలను అమలు చేయడంలో సీఎం రేవంత్ రెడ్డి పూర్తిగా విఫలమయ్యారని ఎమ్మార్పీఎస్, వికలాంగుల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మండిపడ్డారు. శనివారం బోధన్ పట్టణంలోని ఆయేషా గార్డెన్ లో నిర్వహించిన వికలాంగుల గర్జన సన్నాహక సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆనాడు రాజశేఖర్ రెడ్డి సిఎంగా ఉన్న సమయంలో 200లు ఉన్న పింఛన్ లను ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఉద్యమించి పెరిగేలా చేసిన ఘనత ఎమ్మార్పీఎస్ దే నని అన్నారు.అలా దశల వారిగా ఉద్యమించి 1000/-, 2000/-, 4000/-ల పింఛన్ లు పెరిగేలా చేశామని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వస్తే పింఛన్ లు పెంచుతామని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి, పార్టీ అధికారంలో వచ్చి 20 నెలలు గడిచిన ఇచ్చిన మాట నెరవేర్చలేదన్నారు. గుండె జబ్బులు ఉన్న నిరుపేద పిల్లలకోసం ఉద్యమించి ఆరోగ్యశ్రీ పథకాన్ని సాధించామని దాంతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నిరుపేద కుటుంబాలు ప్రయివేటు ఆసుపత్రులలో ఉచితంగా వైద్యం పొందుతున్నారని అన్నారు. ఇప్పుడు కూడా అన్ని రకాల పింఛన్ లు పెరగడానికి అందరు సిద్ధం కావాలన్నారు. ప్రభుత్వం మెడలు వంచైనా అన్ని రకాల పింఛన్ లను పెరిగే వరకు విశ్రమించబోనని హెచ్చరించారు. కావున కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు పింఛన్ లను 6000/-లకు పెంచడానికి మరోక్కసారి ఉద్యమించాలని అన్నారు. అందులో భాగంగా సెప్టెంబర్ 9న హైదరాబాద్ లో వికలాంగుల మహా గర్జన సభను నిర్వహిస్తున్నామని, దానిని విజయవంతం చేయడానికి అన్ని రకాల పింఛన్ లు పొందుతున్న వారు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశీ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు భూమయ్య మాదిగ, జిల్లా మహిళా అధ్యక్షురాలు పిల్లనగ్రోవి సావిత్రి, ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రతినిధులతో పాటు నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి వచ్చిన వికలాంగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మాదకద్రవ్యాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**
**అధికారులతో సమీక్ష సమావేశం**



**రాజన్న సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు అన్న 23 (జనంసాక్షి)** మాదకద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి సాగు నివారణకు చర్యలు చేపట్టాలని, మాదకద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఎస్పీ మహేష్ బి గితే, సిరిసిల్ల,వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధా బాయి, వ్యవసాయ శాఖ అధికారి బేగం, డీఈఓ వినోద్ కుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు

**గణేష్ నవరాత్రి ఉత్సవాలు, మిలాద్ ఉల్ నబీ**

**కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 23 (జనంసాక్షి) :** గణేష్ నవరాత్రి ఉత్సవాలు, మిలాద్ ఉల్ నబీ వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కోరారు. రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు, మిలాద్ ఉల్ నబీ పండుగ నేపథ్యంలో శాంతి కమిటీ సభ్యులతో, ఏర్పాట్లపై అధికారులతో కలెక్టరేట్ ఆడిటోరియంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ... మున్సిపల్, విద్యుత్, పోలీస్ సిబ్బంది సమన్వయంతో నగరంలో లో-లెవెల్ లో ఉన్న విద్యుత్ తీగలను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా గణేష్ నిమజ్జనానికి వెళ్లే రూట్లలో విద్యుత్ తీగల విషయంలో ఆ శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, రూట్ క్లియరెన్స్ సమర్పించాలని ఆదేశించారు. వేడుకల కోసం లైటింగ్, శానిటేషన్, బ్లీచింగ్ వంటి పనులను మున్సిపల్ ఆధ్వర్యంలో పక్కాగా చేపట్టాలని ఆదేశించారు. నిమజ్జన ప్రాంతాల్లో వైద్యాధికారులు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని అన్నారు. నిమజ్జన ప్రాంతాల్లో షిఫ్ట్ ల వారీగా ఈతగాళ్లను, బోట్ లను ఏర్పాటు చేయాలన్నారు. కంట్రోల్ రూమ్ ను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. అగ్నిమాపక, మైనింగ్, ఆర్ అండ్ బి తదితర శాఖల అధికారులు తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... గణేష్ నవరాత్రి ఉత్సవాలు, మిలాద్ ఉల్ నబి పండుగలకు ప్రభుత్వం తరపున అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. వినాయక నిమజ్జనం రోజున సాధ్యమైనంత త్వరగా విగ్రహాలను నిమజ్జన ఉత్సవానికి తరలించాలని కోరారు. విగ్రహాలను నిమజ్జనానికి తరలించే రూట్లలో పూర్తిస్థాయి మరమ్మతులు చేయాలని అధికారులను కోరారు.

పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ... ఈసారి నగరంలో సుమారు 3300 గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. నిర్వాహకులు పోలీస్ వెబ్సైట్లో గణేష్ మండపం పూర్తి వివరాలు నమోదు చేయాలని, తద్వారా వారికి తగిన సేవలు అందుతాయని తెలిపారు. నిమజ్జన ప్రాంతాలైన మనకొండూర్, కొత్తపల్లి, చింతకుంట చెరువుల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని, డ్రైవర్లు, మెకానిక్, గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచుతామని తెలిపారు. ప్రత్యేకంగా రాత్రి సమయాల్లో మండపాల నిర్వాహకులు అందుబాటులో ఉండాలని సూచించారు. పండుగలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకొని అధికారులకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, ఆర్డీవో మహేశ్వర్, ఉత్సవ కమిటీ ప్రతినిధులు, శాంతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఎరువులు అందుబాటులో లేక రైతుల ఇబ్బందులు

**రైతులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చిత్తశుద్ధి కరువు**

**బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు**



**మెట్ పల్లి, ఆగస్టు 23,(జనం సాక్షి) :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా యూరియా అందుబాటులో లేకపోవడంతో జిల్లా అన్నదాతలకు యూరియా కష్టాలు ఎదురవుతున్నాయని, రైతులు దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, కోరుట్ల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు విమర్శించారు. శనివారం స్థానిక విలేకరులకు ఆయన పత్రిక ప్రకటనను విడుదల చేశారు. జగిత్యాల జిల్లాలో యూరియా కొరత వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని, సమయానికి యూరియా అందక పంటలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి జూలై, ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో యూరియా వినియోగం అత్యధికంగా ఉంటుందని, ఈ తరుణంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యూరియా సరఫరా చేయకుండా నిర్లక్ష్యం చేయడం తగదని పేర్కొన్నారు. యూరియా కోసం అన్ని పనులు వదిలేసి క్యూలో నిలబడాల్సి వస్తుందని, అయినప్పటికీ యూరియా అందడం లేదని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దీనిపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ఆరుగాలం శ్రమించే రైతులు తమ పంట పొలాలను రక్షించుకునేందుకు సకాలంలో యూరియా లేక ఇబ్బందులను ఎదుర్కొంటున్న విషయాన్ని ప్రభుత్వాలు గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. రైతుల కష్టాలను దృష్టిలో ఉంచుకొని రైతులకు సరిపడంతా యూరియాను ఆయా కేంద్రాల వారిగా అందుబాటులో ఉంచాలని విజ్ఞప్తి చేశారు. అంతే కాకుండా గతంలో ఎన్నడు లేనివిధంగా జిల్లాల్లో యూరియా కొరత కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని, నెలవారీ కేటాయింపుల ప్రకారం రాష్ట్రానికి ఎరువుల సరఫరా చేయాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్రాల ప్రభుత్వాలపై ఉందని హితవు పలికారు. బీఆర్ఎస్ హయంలో పదేళ్ల పాటు రైతుల పక్షపాతిగా తమ నాయకుడు మాజీ సీఎం కేసీఆర్ సారథ్యంలో అన్నదాతల కోసం అనేక సంస్కరణలు తెచ్చినట్లు గుర్తు చేశారు. రైతులను అన్ని విధాలుగా ఆదుకున్నామని గుర్తు చేశారు. సకాలంలో ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచి ఇబ్బందులు లేకుండా చూసుకుందామన్నారు. ప్రస్తుతం ఈ ప్రభుత్వాల హాయంలో రైతులు ఎరువులు, విత్తనాలు పొందడానికి నానా ఇబ్బందులు పడుతుండడం తమను తీవ్ర మనోవేదనకు గురి చేస్తున్నట్లు అవుతుందన్నారు. ఈ ప్రభుత్వాలపై రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలు నిరాశతోనే ఉన్నారన్నారు. రైతులు, ప్రజలు ఆశించిన అంత మేరకు పాలన జరగకపోవడం దురదృష్టకరమన్నారు. వచ్చే ఎన్నికల్లో ఈ ప్రభుత్వాలకు అన్ని వర్గాల ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. కాగా జగిత్యాల జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాల కారణంగా ఇప్పటికే పలుచోట్ల ఆయా పంటలు దెబ్బతింటున్నాయని, యూరియా కూడా సరైన సమయానికి అందకపోతే అన్నదాతల ఆవేదన మరింతగా పెరుగుతుందని వారి బాధను అర్థం చేసుకొని యూరియా కొరత లేకుండా చూడాలని ఆయన డిమాండ్ చేశారు.

# పలిమెల నూతన మండల పరిషత్ కార్యాలయం నిర్మాణానికి రూ.1.50 కోట్లు మంజూరు

**తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**



**మంథని (జనంసాక్షి) :** మంథని నియోజకవర్గంలోని అతిమారుమూల ప్రాంతమైన పలిమెల మండలానికి గౌరవ ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ఈరోజు తెలంగాణ ప్రభుత్వం నుండి పలిమెల నూతన మండల పరిషత్ కార్యాలయానికి కోటి 50 లక్షల రూపాయల నిధులను ప్రభుత్వం మంజూరు చేయడం జరిగింది. మంజూరుకు కృషి చేసిన రాష్ట్ర పంచాయితీ రాజ్ మంత్రి సీతక్కకి శ్రీధర్ బాబు కృతజ్ఞతలు తెలిపారు. పలిమెల మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఉండడం వల్ల మారుమూల ప్రాంతమైన ఈ మండలంలో గ్రామాలైన పంకెన, పలిమెల, దమ్మురు, సర్వాయిపేట, లెంకల గడ్డ, మోదేడు, నీలంపల్లి, ముకునూరు గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలకు అన్ని ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా ఉపయోగపడుతుంది పలిమెల నూతన మండల పరిషత్ నిర్మాణానికి కోటి 50 లక్షలు ప్రభుత్వం నుండి మంజూరు కావడం పై మండలంలోని ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల ప్రజలు మంత్రి శ్రీధర్ బాబు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# సిరిసిల్ల నేతన్నలకు అండగా నిలవండి

**డిప్యూటీ సీఎంకు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల శాసనసభ్యులు కేటీఆర్**

**రాజన్న సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు 23 (జనంసాక్షి) :** సిరిసిల్ల నేతన్నలకు అండగా నిలవాలని కోరుతూ సిరిసిల్ల శాసనసభ్యులు, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు లేక రాసినట్లు శనివారం పత్రిక ప్రకటనలో తెలిపారు. బ్యాక్ బిల్లింగ్ విషయంలో నేతన్న లపై పడుతున్న 35.48 కోట్ల భారాన్ని తగ్గించాలని, 101.77 కోట్ల విద్యుత్ సబ్సిడీని తక్షణం విడుదల చేయాలని, ఆర్థిక, ఇందన వనరుల శాఖ మంత్రి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకు రాసిన లేఖలో తారక రామారావు పేర్కొన్నారు. సిరిసిల్ల నేతన్నల విషయంలో ప్రభుత్వం చొరవ తీసుకోవాలని ఆలేఖలో కోరినట్లు తెలిపారు.

# అడవి పందుల విధ్వంసం



**గాంధారి, ఆగస్టు 23 (జనంసాక్షి) :** గాంధారి మండలం గుడిమెట్ చెందిన రైతులు ఆర్ల నడిపోల్ల బలవంతరావు, ఉమ్మెడ బోజారావుకు చెందిన మొక్కజొన్న పంటను అడవి పందులు ధ్వంసం చేశాయి. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. సుమారు 5నుండి 6ఎకరాల మొక్కజొన్న పంట ధ్వంసమైనట్లు వారు ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 3లక్షల రూపాయల వరకు నష్టం జరిగిందని రైతన్న బాధను ఎవరికీ చెప్పుకోవాలి రైతన్న వాబోతున్నాడు. నష్టపరిహారం అందించి తమను ఆదుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని వేడుకున్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతిని పూజించాలి

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**



**రాజన్న సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు 23(జనంసాక్షి)** పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపతులను పూజించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. శనివారం కలెక్టరేట్ లో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ శాఖ ఆధ్వర్యంలో మట్టి గణపతుల పై అవగాహన కల్పించిందే కు రూపొందించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకొని మట్టి గణపతులను పూజించాలని కోరారు. 2000 మట్టి గణపతి ప్రతిమలను సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల పరిధిలో పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. వేడుకలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అసిస్టెంట్ సైంటిస్ట్ జ్యోతి, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, రామ్ చందర్, ఫారుక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఎండికి 5000 క్యూసెక్కుల నీటి విడుదల



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ఆగస్టు 23 (జనంసాక్షి) :** మధ్య మానేరు ప్రాజెక్టుకు నుంచి నాలుగు గేట్లు ఎత్తి ఎల్ఎండి జలాశయానికి శనివారము 5000 క్యూసెక్కుల నీటిని అధికారులు వదిలారు. ఎస్సారెస్పీ నుంచి 16300, ఎల్లంపల్లి నుంచి 3486 క్యూసెక్కుల వరద కాలువ ద్వారా రావడంతో,ప్యాకేజీ 10 అన్నపూర్ణ జలాశయానికి 7830 క్యూసెక్కుల నీటి తరలింపు చేస్తున్నారు. మిడ్ మానేజ్ జలాశయం పూర్తి సామర్థ్యం 27.5 టీఎంసీలు కాగా ప్రస్తుతం 17.48 టీఎంసీలకు చేరింది.

# యువత, విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా చూడాలి


**కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**




**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 23 (జనంసాక్షి) :** మాదక ద్రవ్యాల నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, యువత, విద్యార్థులు మత్తుపదార్థాల బారిన పడకుండా చూడాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జిల్లాస్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శనివారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... పోలీస్, ఎక్సైజ్, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులు సమన్వయంతో మాదకద్రవ్యాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు జిల్లాలో సత్ఫలితాలను ఇస్తున్నాయని అన్నారు. పోలీస్, ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో డ్రగ్స్ మూలాలను పెకిలించి వేయాలని పేర్కొన్నారు. జిల్లాలోని 221 పాఠశాలల్లో, 70 వసతి గృహాలు, ఇనిస్టిట్యూషన్లో మత్తుపదార్థాల నివారణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి 26వేల 700 మంది విద్యార్థులకు అవగాహన కల్పించామని తెలిపారు. మిగిలిన పాఠశాలలు, హాస్టళ్లు, కళాశాలలను సందర్శించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. షీ టీమ్ లను కూడా అవగాహనలో భాగస్వామ్యం చేయాలన్నారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ.. పోలీసు శాఖ తరపున గత 7 నెలల్లో 75 కార్యక్రమాలు నిర్వహించి 6550 మంది విద్యార్థులకు మత్తు పదార్థాల అనర్థాలపై అవగాహన కల్పించామని తెలిపారు. డాగ్ స్క్వాడ్ ద్వారా ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని అన్నారు. 11 ప్రదేశాల్లో అకస్మాత్తుగా తనిఖీలు చేశామని, 31.360 కేజీల గంజాయిని సీజ్ చేశామని తెలిపారు. 16 కేసులు నమోదు చేసి 39 మందిని అరెస్టు చేశామని వెల్లడించారు. 390 డ్రగ్ డిటక్షన్ కిట్లను తెప్పించామని తెలిపారు. మాదక ద్రవ్యాలు వినియోగిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ పుల్లయ్య, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, విద్యాశాఖ కోఆర్డినేటర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# పనులన్నీ అమ్మ ఆదర్శ కమిటీలదే..


**రాష్ట్ర ఇంటర్ బోర్డు జిల్లా ప్రత్యేక అధికారి దాసరి ఒడ్డెన్న**



**నిజామాబాద్ జిల్లా బ్యూరో, ఆగస్టు 23 (జనంసాక్షి) :** ఇంటర్మీడియట్ విద్య బలోపేతం కోసం ప్రభుత్వం జూనియర్ కళాశాలలకు కేటాయించిన నిధులను ఖర్చు చేయడం అమ్మ ఆదర్శ కమిటీల ఆధ్వర్యంలోనే జరగాలని రాష్ట్ర ఇంటర్ బోర్డు నిజామాబాద్ జిల్లా ప్రత్యేక అధికారి శ్రీ దాసరి ఒడ్డెన్న అన్నారు. శనివారం సాయంత్రం నిజామాబాద్ జిల్లా ఇంటర్ విద్య కార్యాలయంలో జిల్లా ఇంటర్ విద్య అధికారి శ్రీ తిరుమలపుడి రవికుమార్ అధ్యక్షతన జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్ ల సమావేశం జరిగింది. ప్రత్యేక అధికారి శ్రీ దాసరి ఒడ్డెన్న మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో వివిధ మరమ్మత్తు పనులు, అభివృద్ధి పనులు చేపట్టడానికి గాను ఇంటర్ బోర్డు కేటాయించిన నిధులను అమ్మ ఆదర్శ కమిటీ చైర్ పర్సన్, ప్రిన్సిపల్ జాయింట్ అకౌంట్ తెరవాలని అన్నారు. మరమ్మతులు , అభివృద్ధి పనులు అమ్మ ఆదర్శ కమిటీ ఆధ్వర్యంలో చేయాల్సి ఉంటుందని అన్నారు. రాష్ట్ర ఇంటర్ బోర్డు కమిషనర్ ఆదేశాల మేరకు ప్రతి జూనియర్ కళాశాలలో విద్యార్థుల ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం ద్వారా ఆన్లైన్ అటెండెన్స్ విధానం అమలు చేయాలని ఆదేశించారు. కళాశాలలో విద్యార్థులు హాజరు శాతాన్ని పెంచడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. కళాశాలకు రాని విద్యార్థులను రప్పించేందుకు ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో అధ్యాపకులు కళాశాలకు రప్పించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ లను ఆదేశించారు. 2025 - 26 విద్యా సంవత్సరంలో కళాశాలలలో చేరిన విద్యార్థుల డేటాను కంప్యూటర్లలో నిక్షిప్తం చేయడంతో పాటు విద్యార్థుల యు డైస్ పూర్తి చేయాలని అలాగే అపార్, పెన్ నంబర్లను పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే కళాశాలలో ఫిజిక్స్ వాలా ఆన్లైన్ తరగతులను క్రమం తప్పకుండా నిర్వహించాలని రాష్ట్ర ఇంటర్ బోర్డు ప్రత్యేక అధికారి జో ఆదేశించారు. అలాగే అన్ని కళాశాలలలో విద్యార్థుల మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం పెంచేందుకు వారంలో ఒకరోజు కచ్చితంగా క్రీడలను నిర్వహించాలని ప్రిన్సిపాల్ లను ఆదేశించారు. సమావేశంలో జిల్లా ఇంటర్ విద్యా అకడమిక్ సెల్ ప్రతినిధి నర్సయ్య, జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ పాల్గొన్నారు. శనివారం ఉదయం జిల్లా ఇంటర్ విద్య ప్రత్యేక అధికారి శ్రీ దాసరి వడ్డెన్న తో పాటు జిల్లా ఇంటర్ విద్య అధికారి శ్రీ తిరుమలపుడి రవికుమార్ లు డిచ్పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలను, నిజామాబాద్ బాలుర ఖిల్లా జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాలలో విద్యాబోధన జరుగుతున్న తీరు, కళాశాలలో ఇంటర్ బోర్డు సూచించిన మేరకు నిర్వహణ తో పాటు అకడమిక్ అంశాలపై సమీక్ష నిర్వహించారు. సమావేశంలో ఆయా కళాశాల ల ప్రిన్సిపల్ లు, అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అర్చకులు, ఈవోలకు పదోన్నతులు

- ఏళ్లుగా పెండింగ్లో ఉన్నసమస్యకు మంత్రి మంత్రి సురేఖ కృషితో పరిష్కారం
- అర్చకులు మెడికల్, రిటైర్మెంట్ బెనిఫిట్స్



**హైదరాబాద్ ఆగస్ట్ 23, (జనంసాక్షి):** దేవాదాయ శాఖలో ఏండ్ల తరబడి పెండింగ్లో ఉన్న ఆలయాల అర్చకులు, ఈవోలకు మంత్రి కొండా సురేఖ ప్రత్యేక చొరవతో దేవాదాయ శాఖ పదోన్నతులు కల్పించింది. ఈ మేరకు శనివారం సచివాలయంలో మంత్రి సురేఖ పదోన్నతి పొందిన అర్చకులు, ఈవోలకు ఆర్డర్ కాపీల ను అందజేశారు. వివిధ దేవాలయాలలో పనిచేస్తున్న అర్చక, సిబ్బందికి జీవో ఎంఎస్.నం.261 ప్రకారం14 - వేదపరాయణం చేసేవారికి గ్రేడ్-III నుంచి II, గ్రేడ్-II నుంచి I, 2-పోస్టులు మొత్తం 16 మంది అభ్యర్థులను ఎంపికచేశారు. వీరికి మంత్రి ఉత్తర్వులు అందజేశారు. ఈఓ గ్రేడ్-III నుంచి ఈఓగ్రేడ్-II ఇద్దరు, మోఫిసిల్ సీనియర్ అసిస్టెంట్ నుంచి ఈఓ గ్రేడ్-II ఒకటి, దేవస్థానం జూనియర్ అసిస్టెంట్ నుంచి కన్వర్షన్ ఆఫ్ సర్వీసెస్ కింద ముగ్గురు అభ్యర్థు లకు ఈఓ గ్రేడ్-III గా మంత్రి సురేఖ ఉత్తర్వులను అందజేశారు. అసిస్టెంట్ కమిషనర్ క్యాటగిరిలో పదో న్నతులు పొందాల్సిన ఫీడర్ క్యాటగిరీస్ అయిన ఈఓ గ్రేడ్-I, మోఫిసిల్ సూపరిండెంట్స్, ప్రముఖ దేవాల యాల్లోని ఏఈఓల సీనియారిటీలు వివిధ కార ణాలతో ఆగిపోగా.. ప్రభుత్వం సమీక్షించేందకు ఉత్త ర్వులు జారీ చేసింది. డిపార్ట్మెంటల్ పదోన్నతులను త్వరిత గతిన పరిష్కరించడానికి డిపార్టుమెంటు సిబ్బం దితో పాటు... జీఏడీలో పనిచేసిన అనుభవం ఉన్న విశ్రాంత ఉద్యోగులతో కమిటీ వేసేందుకు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంటు డైరెక్టర్ వెంకటరావు, అడిషనల్ కమిషనర్ కృష్ణవేణి, ఏడీసీ శ్రీనివాసరావు, జాయింట్ కమిషనర్ రామకృష్ణరావు, డిప్యూటీ కమి షనర్ వినోద్కుమార్, వెంకటేశ్ పాల్గొన్నారు.

**అర్చకులు మెడికల్, రిటైర్మెంట్ బెనిఫిట్స్**

దేవాదాయ శాఖలోని ఉద్యోగులకు మెరుగైన సౌకర్యా లు కల్పించేందుకు పదవీ వీరమణ చేసిన అర్చక, ఇతర ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.4.00 లక్ష ల నుంచి రూ.8.00 లక్షలకు పెంచడానికి, హౌసి ంగ్ లోన్లో రూ.10 లక్షల వరకు బ్యాంకు వడ్డీ, ఇతర సౌకర్యాలు అర్చక సంక్షేమ ద్వారా లబ్ధి చేకూర్చే ందు కు మంత్రి సురేఖ ప్రత్యేకంగా కృషి చేశారు. దేవాల యాల్లో పని చేస్తున్న అర్చకులు, ఇతర సిబ్బందినలు గు రికి మెడికల్ రీయంబర్స్మెంటు ప్రొసిడింగ్స్ అందజేశారు.

**10 ఆలయాల అభివృద్ధికి చర్యలు**

యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం బం గారు గోపురం మొదలు కొని దేవాదాయశాఖలో పలు అభివృద్ధి కార్యక్రమాల వివరాలను మంత్రి సురేఖ ఎం డోమెంట్ డైరెక్టర్ వెంకటరావు అడిగి తెలుసుకున్నా రు. రాష్ట్రంలోని 10 పెద్ద దేవాలయాల అభివృద్ధి కోస ం భక్తులకు మెరుగైన వసతుల కల్పించేందుకు మాస్ట ర్ ప్లాన్కు సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు.

**మంత్రి సురేఖకి ప్రత్యేక కృతజ్ఞతలు : జ్యోతిచంద్ర శర్మ, అర్చకులు**

చాలా సంవత్సరాలు పెండింగులో ఉన్న మా అర్చ కులు, ఈవోల సమస్యను పరిష్కరించిందుకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు ప్రత్యేకంగా ధన్యవాదాలు. మేము ఈ పదోన్నతుల కోసం ఏండ్లుగా తిరిగినా కాలేదు. కానీ, మంత్రి స్వయంగా ఈ విష యాన్ని ప్రత్యేక చొరవతో ముందుకు తీసుకెళ్ళారు. అం దుకు మాకు సంతోషంగా ఉన్నది. ఇందుకు గానూ మంత్రి సురేఖకి ఆభగవంతుడి ఆశీస్సులుంటాయి.

# అభయారణ్యంలో వైద్య చికిత్సలు

**2 కిలోమీటర్ల కాలినడక వెళ్ళి గుత్తి కోయలకు శిబిరం**



**ములుగు/వెంకటాపూర్,ఆగస్ట్23 (జనంసాక్షి):** శనివారం రోజున వెంకటాపూర్ గ్రామానికి 8 కిలోమీటర్ల దూరంలో రవాణా సౌకర్య ం లేని గుత్తి కోయలు నివాసం ఉంటున్న తొర్రి చింతలపాడు గ్రామా నికి 6 కిలోమీటర్లు మోటార్ వాహనంపై మరి 2 కిలోమీటర్లు కాలిన దకన చేరుకొని ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ శ్రీకాంత్ నేతృ త్వంలో వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ గ్రామంలో ప్రతి ఒక్కరికి మలేరియా డెంగీ వ్యాధి నిర్ధారణకై ఆర్డిటి పరీక్షలు నిర్వహిం చడం జరిగింది. గర్భిణీ స్త్రీలకు టీటీ ఇంజక్షన్ వేయడం జరిగింది. అర్హులైన పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు,అత్యవసరంగా అవస రమయ్యే ఓఆర్ఎస్, ఇతర మందులను అందుబాటులో ఉంచడం జరిగింది.కార్యక్రమంలో భాగంగా డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రజలందరూ కాచి వడబోసిన నీటిని త్రాగాలని శరీరము మొత్తము కప్పి ఉండే విధంగా దుస్తులు ధరించాలని,జ్వరాలు ఇతర జబ్బులు ఉంటే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావాలని కోరారు అదేవిధంగా అత్యవసర సేవలు నిమిత్తమై మొబైల్ నెంబర్లను అందజేయడం జరి గింది. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మాడిశెట్టి శ్రీని వాస్, ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్, ఎమ్ఎల్హెచ్పి నవీన్ ఆరోగ్య కార్యకర్తలు అనురాధ మోతిలాల్ ఆశ కార్యకర్త ఇందిరా పాల్గొన్నారు.

## కామ్రేడ్ సురవరం మరణం ప్రజాస్వామ్య హక్కులకు తీరనిలోటు

**సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**

**హైదరాబాద్ ఆగస్టు 23, (జనంసాక్షి):** సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా, పార్లమెంట్ సభ్యులుగా పనిచేసిన కమ్యూనిస్టు అగ్రనేత కామ్రేడ్ సురవరం సుధాకరరెడ్డి మరణం పట్ల సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్ర దిగ్భ్రాంతిని తెలియజేస్తున్నది. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటిస్తున్నది. కామ్రేడ్ సుధాకరరెడ్డి వామపక్షాల ఐక్యత కోసం కృషి చేసిన నాయకుడు. రెండుసార్లు పార్ల మెంట్ సభ్యులుగా శ్రామికవర్గాల పక్షాన పోరాటం చేసారు. విద్యార్థి దశ నుంచే ప్రజల తరపున, ప్రజాస్వామ్య హక్కుల కోసం, వర్గ పోరా టాలను ముందుకు నడిపేందుకు తీవ్రమైన కృషి చేసారు. ప్రజా స్వామ్య హక్కులను కాలరాస్తూ, పాలకవర్గాలే రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తున్న తరుణంలో, మతోన్మాదం పెచ్చరిల్లిపోతున్న టువం టి ఈ సందర్భంలో ఇటివంటి నాయకున్ని కోల్పోవడం సీపీఐ పార్టీకే కాదు , దేశానికి, వామపక్ష ఉద్యమాలకు, ప్రజాస్వామ్య హక్కులకు తీరని నష్టం. శ్రామిక వర్గాల ప్రయోజనాల కోసం, వారి హక్కుల సాధన కోసం, లౌకిక ఉద్యమాలు, సామాజిక న్యాయం కోసం జరిగే ఉద్య మాలను మరింత ఉధృతంగా ముందుకు తీసుకెళ్ళి, మతోన్మాద రాజకీయాలను ఓడిరచడమే సురవరానికి నిజమైన నివాళి.

# విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

- ఎమ్మెల్యే సత్యనారాయణరావు, కలెక్టర్ రాహుల్ శర్మ
- భూపాలపల్లిలో ఘనంగా క్రీడా దినోత్సవ రన్




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించి, మన జిల్లాకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరు, ప్రఖ్యాతులు తీసుకురావాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కోరారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఆచార్య జయశంకర్ విగ్రహం నుండి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ క్రీడా మైదానం వరకు జాతీయ క్రీడా దినోత్సవ రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుతో పాటు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే పాల్గొని క్రీడా జ్యోతిని వెలిగించి జెండా ఊపి క్రీడా రన్ ను ప్రారంభించారు. ఈ సందర్భ ంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యత నిస్తూ క్రీడా యూనివర్సిటీతో పాటు జిల్లా కేంద్రాలలో క్రీడామైదా నాలను ఏర్పాటు చేస్తూ క్రీడలకు ప్రోత్సాహం ఇస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాతో పాటు సమాంతరంగా క్రీడలకు అత్యున్నత ప్రాధాన్యత కల్పిస్తూ క్రీడా యూనివర్సిటీ ఏర్పాటు చేసిందని తెలి పారు. క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో అన్ని జిల్లా కేం ద్రాలలో క్రీడా మైదానాల ఏర్పాటు మొదలు పెట్టడం జరిగిందని యువత మత్తు పదార్థాలకు ఇతర వ్యసనాలకు బానిసలు కాకుండా క్రీడల్లో పాల్గొని ప్రతిభ కనబరచాలని జిల్లాకు మంచి పేరు తీసుకు రావాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, కలెక్టర్ ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ కిరణ్ ఖరే, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయ లక్ష్మీ, జిల్లా క్రీడల శాఖ అధికారి రఘు, ఖేలో ఇండి యా జిల్లా కబడ్డీ కోచ్ చల్లా శ్రీనివాస్ రెడ్డి, అధికారులు, అనధికా రులు, క్రీడా సంఘాల ప్రతినిధులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# అన్నార్తుల ఆకలి తీరుస్తున్న హెూప్ ఫౌండేషన్

**చైర్మన్ కొండ విజయ్ కుమార్**



**శేరిలింగంపల్లి, ఆగస్టు 23 (జనంసాక్షి) :** శేరిలింగం పల్లి ప్రాంతాల్లో కొన్ని వేలమంది అన్నార్తుల ఆకలి తీరుస్తున్న తన మానస పత్రిక హెూప్ ఫౌండేషన్ దిన దిన ప్రవర్తమానమవుతుండడం సంతోషంగా ఉందని హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్ పేర్కొన్నారు. శనివారంతో 146 వారాలను పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన అన్న వితరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ తమ ఫౌండేషన్ ప్రతి శనివారం 2 వేల నుండి 2 వేల 500 మంది అన్నార్తులకు ఒక పూట కడుపు నింపుతుండడం గర్వంగా ఉందన్నారు. ఆకలి తోవున్న వారికి అన్నం పెట్టడం ఒక గొప్పసేవ అని, దీనిని దృష్టిలో ఉంచుకొని చందానగర్ లో హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిరం తరాయంగా నిర్వహిస్తుండడం జరుగుతుందన్నారు. శనివారం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న దాన కార్యక్రమం 146వ వారాన్ని పూర్తి చేసుకుందని, ప్రతి శనివారం ఒక్కరోజు దాదాపు 2 వేల 5 వందల మంది పేదలు, నిత్యం కష్టపడి బతుకుతున్న కూలీలు కడుపునిండా భోజనం అందుకోవడం జరుగుతుం దన్నారు. ప్రతి శనివారం ఉచిత భోజనం అందజేయడ ంపట్ల స్థానికులు, కూలీలు సంతోషం వ్యక్తం చేస్తున్నా రని, ఇది ఎంతో స్ఫూర్తిని. అయితే భోజనానికి వచ్చిన కొందరు కూలీలు మాట్లాడుతూ తాము రోజంతా కష్టపడితేగానీ పూట గడవదని, కానీ ప్రతి వారం ఇక్కడ ఉచితంగా భోజనం దొరుకుతోందని, ఇది మా కు గొప్ప ఊరట అని భావోద్వేగంతో చెప్పారు. ఆకలి తో అలమటిస్తున్న ఎందరో జీవితాల్లోనో హెూప్ ఫౌం డేషన్ ఒక ఆశను 'నింపిందని, ఇకముందు కూడా దీనిని ఇలాగే నిరాటంకంగా కొనసాగిస్తామని ఫౌండేష న్ చైర్మన్ కొండా విజయ్ కుమార్ స్పష్టంచేశారు. కా గా ఈకార్యక్రమంపై స్థానికులు కూడా ప్రశంసలు వ్యక్తం చేయడం, ఎలాంటి ఆర్భాటాలు లేకుండా నిశ్శ బ్దంగా తమ సేవలను కొనసాగిస్తున్న హెూప్ ఫౌండే షన్ ఛైర్మన్ కొండ విజయ్ కుమార్కు స్థానికులు, అ న్నార్థులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో హెూప్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# 30 నుంచి హైదరాబాద్ శిల్పకళ వేదికలో మాగ్నమ్ ఓపస్ప్లే హమారే రామ్

**ఖైరతాబాద్, ఆగస్ట్ 23 (జనంసాక్షి) :** ప్రముఖ థియేటర్ సంస్థ ఫెలిసిటీ థియేటర్ గర్వంగా 'హమారే రామ్'ను ప్రదర్శిస్తుందని ఫెలిసిటీ థియే టర్ నిర్మాత రాహుల్ భుచర్ తెలిపారు. ఇది పురాణ నిష్పత్తిలో థియేట్రికల్ కోలాహలం అని, గౌరవ్ భార్ద్వాజ్ దర్శకత్వం వహించిన ఈ మాగ్నమ్ ఓపస్ రామాయణం నుండి అపూర్వమైన దృశ్యాలను ప్రదర్శిస్తుందన్నారు. ఇంతకు ముందు ఎప్పుడూ వేదికపై చిత్రీకరించలేదని, ప్రముఖ బాలీవుడ్లు మినరీ అషూటోష్ రావన్ రావన్, ప్రశంసలు పొంది న నటుడు రాహుల్ ఆర్ భువర్ లార్డ్ రామ్, లార్డ్ హనుమాన్ పాత్రలో డానిష్ అక్తర్, లార్డ్ శివునిగా తారూన్ ఖన్నా, మాటా సీటాగా హార్లీన్ కౌర్ రేఖి, సురీ దేవాగా కరణ్ శర్మ, సెలబ్రిటీ నటులు ఇందు లో భాగం అయ్యారన్నారు. భారతదేశం అంతటా నగరాల్లో పూర్తి ప్రదర్శనలు, థియేట్రికల్ హుమారే రామ్ ను ఆదరించినట్టు చెప్పారు. హైదరాబాద్ శిల్పకళా వేదికలో ఆగస్టు 30, 31 తేదీలలో ప్రద ర్శించనున్నట్టు చెప్పారు. శ్రవణ అనుభవాన్ని పెంచుకున్న ప్లేబ్యాక్ మాస్ట్రోస్ కైలాష్ ఖేర్, శంకర్ మహాదేవన్ మరియు సోను నిగమ్ 'హమారే రామ్' కోసం ప్రత్యేకంగా వారి స్వరాలను అసలు కంపోజిషన్ స్కాఫ్టెడ్కు అందిస్తారన్నారు. ఈ గొప్ప థియేట్రికల్ అనుభవం అసాధారణమైన ప్రదర్శనలు, శక్తివంతమైన సంభాషణలు, ఆత్మ-కదిలించే సంగీతం, శక్తివంతమైన కొరియోగ్రఫీ, సున్నితమైన దుస్తులు, అత్యాధునిక లైట్లు లాంటి ఫీచర్లతో వస్తుందన్నారు. 'హమారే రామ్' రామా యణం నుండి చెప్పలేని కథలను ప్రత్యేకంగా వెల్లడించిందన్నారు.

ఈ స్మారక ఉత్పత్తి వేదికపై రామాయణం యొక్క అన్టోల్డ్ అధ్యాయాలను విప్పుతు ందని, లైట్లు, నేపథ్య స్కోర్లు, నేతృత్వం లోని బ్యాక్డ్రాప్లు, ఉత్కంఠ భరితమైన వైమానిక చర్యలు, హైటెక్ విఎఫ్ఎక్స్ మ్యాజిక్ 'హమారే రామ్' సొంతమని, కేవలం వినోదం మాత్రమే కాదని, ఇది సాంస్కృతిక వేడుక, మరపురాని అనుభవాన్ని సృష్టించడానికి చరిత్ర, సంస్కృతిని సజావుగా మిళితం చేస్తుందని వివరించారు.

# శిథిలావస్థకు డిగ్రీ కాలేజీ , నూతన భవనాలు నిర్మించాలి

**- మిట్టపల్లి తిరుపతి యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి**




**మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 23 (జనం సాక్షి):** మంచిర్యాల పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీ , బిసి బాలికల వసతి గృహం నూతన భవనాలు నిర్మించాలని యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి విద్యార్థులతో కలిసి నిరసన తెలి పారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడు తూ ... ప్రభుత్వ డిగ్రీ కాలేజీ పాత భవనం శిథిలా వస్థకు చేరిందని విద్యార్థులు కూడా భయప డుతూ రోజుల విద్యను అభ్యసి స్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నూతన భవనాన్ని నిర్మించాలని, అదే విధంగా ప్రస్తుత బీసీ బాలికల వసతి గృహం అద్దె భవనంలో నిర్వహిస్తున్నారని వసతి గృహం నుండి విద్యార్థులు కాలేజీలకు వెళ్ళడానికి దూరం అవుతుంది. కావున మహిళ డిగ్రీ కాలేజీ కోసం కేటాయించి పనులు ఆగిపో యి ఉన్న భవనాన్ని బీసీ బాలికల వసతి గృహానికి కేటాయించి భవనం నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి విద్యార్థులకు అందిం చాలని, డిమాండ్ చేశారు, జిల్లా వ్యాప్తం గా నెలకొన్న సంక్షేమ వసతిగృహాల సమస్య లను పరి ష్కరించి మౌళిక వసతులు కల్పిం చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాడు.ఈ కార్యక్రమంలో యుఎస్ఎఫ్ఐ జిల్లా నాయకు లు మణి చరణ్,దీప, నగేష్,వంశీకృష్ణ, కార్తికేయ విద్యార్థులు,పాల్గొన్నారు.

# సురవరం మృతితో పోరాట యోధున్ని కోల్పోయాం

- సిపిఐ జిల్లా సమితి సంతాపం



**ఖమ్మం (జనంసాక్షి) :** సిపిఐ అగ్రనేతలో ఒకరు, మా జీ పార్లమెంట్ సభ్యులు సు రవరం సుధాకర్ రెడ్డి మృతితో భారత జాతీ ఒక పోరాట యోధున్ని కోల్పో యిందని సిపిఐ ఖమ్మం జిల్లా సమితితెలిపింది ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. విద్యార్థి దశ నుండి ప్రారంభమైన సుధాకర్రెడ్డి పోరాట జీవితం అనేక దశాబ్దాల పాటు ప్రజా ఉద్యమాలకు ప్రేరణగా నిలిచిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు తెలిపారు. విద్యార్థి జీవితంలో పాఠశాల సమస్యలపై మొదలైన ఆయన పోరాట జీవితం తుది వరకు కొనసాగిందన్నారు. విద్యార్థి నాయకునిగా, యువజన నాయకునిగా అఖిల భారత స్థాయిలో పని చేసిన సు రవరం పార్టీ జాతీయ కార్యద ర్శిగా ఎన్నో ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ విస్తర ణకు కృషి చేశారన్నారు. మూడు దశాబ్దాల కాలంలో భారత పార్లమెంట్లో రూపుదిద్దుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టానికి సంబంధించి డ్రాఫ్ట్ తయారీలో సురవరం కీలక పాత్ర పోషించారని హేమంత రావు తెలిపారు. నిరాడంబర జీవితానికి నిలువెత్తు నిదర్శనంగా చెప్పుకునే సుధా కర్రెడ్డి గొప్ప మార్కిస్టు మేధావి అని, తన కంచు కంఠం తో ప్రజా సమస్యలను వెలుగెత్తి చాటి, పరిష్కారం కోసం పరితపించాడన్నారు. సురవరం మృతి వామ పక్షా ఉద్యమానికి తీరని లోటని ఆయన మృతితో ఓ పేదల గొంతుక మూగబోయిందన్నారు. సురవరం ఆశ య సాధనకు పునర్ అంకితం రావాలని హేమం తరావు కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. సంతాపం తెలిపి న వారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహమ్మద్ మౌలానా, జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు. సురవరం సుధాకర్ రెడ్డికి నివాళులర్పిస్తూ జిల్లావ్యాపితంగా సంతాప సభలను నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రియదర్శిని కళాశా లలో సంతాప సభ జరగగా అన్ని మండల కేంద్రాలలో సభలు నిర్వహించారు. సుధాకర్ రెడ్డి అంత్యక్రియలు అధికారలాంచనాల మధ్య ఆదివారం జరగనున్నాయి. ఆయన మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి అప్పగించనున్నారు.

# అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తా... కూలీలకు గాయాలు





**మంగపేట ఆగస్ట్ 23(జనంసాక్షి):** వ్యవసాయ పనుల నిమిత్తం కూలీలతో వెళ్తున్న ట్రాక్టర్ ప్రమాదశాత్తు అదుపుతప్పి శనిగకుంట రోడ్డులో బోల్తా పడింది. ఈ ఘటనలో సుమారు 15మంది కూలీలు ఉండగా వారిలో 12 మందికి స్వల్ప గాయాలైనట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని నర్సిం హాసాగర్ నుండి ట్రాక్టర్ లో కూలీలను వ్యవసాయ పనుల నిమిత్తం శనిగకుంటకు వెళ్తున్న మంకిడి సురేష్కు చెందిన ట్రాక్టర్ శనిగకు ంట రోడ్డులో ప్రమాదవశాత్తు అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘట నలో ట్రాక్టర్ లో ఉన్న 15 మందిలో సుమారు 12మందికి గాయా లైనట్లు తెలిపారు. గాయాలైన కూలీలను వెంటనే ఆటోలో ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించినట్లు వారు తెలిపారు.

# నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపిన సీపీఎస్ ఉద్యోగులు



**గూడూరు, ఆగస్టు23 (జనంసాక్షి):** తెలంగాణ సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులు రెండవసారి మోసపోయమని అదే ఆగస్టు 23,2014 అని సీపీఎస్ రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు సోన బోయిన రవిచంద్ర,పిఆర్ టియు మండల ప్రధాన కార్యదర్శి మండల వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం గూడూరు మండలం లో వివిధ పాఠశాలల్లో,కార్యాలయాల్లో సీపీఎస్ ఉద్యోగ ఉపాధ్యా యులు నల్ల బ్యాడ్జిలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసం దర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉద్యోగ ఉపాధ్యా యులందరూ 2004 జనవరి 1 నుండి, సిపిఎస్ లోకి పంపగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 2004 సెప్టెంబర్ మొదటి నుంచి సిపిఎస్ విధానాన్ని, కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమును అమలు చేయడం జరిగిందని,సిపిఎస్ విధానం వల్ల జరుగుతున్న టువం టి నష్టాన్ని గుర్తించిన ఉద్యోగ ఉపాధ్యాయులు,2004 నుంచి పోరా టం చేస్తున్నారని,అప్పుడు తెలంగాణలో కూడా సిపిఎస్ పై పోరాటం కొనసాగుతూనే ఉందని,దీనికి తోడుగా తెలంగాణ ఉద్యమం కూడా జరుగుతున్నదని,ఉద్యోగ ఉపాధ్యాయులందరూ తెలంగాణ పోరాటంలోనూ,సిపిఎస్ వ్యతిరేక పోరాటం లోనూ అధికంగా పాల్గొన్నారని,2014 జూన్ 2న,తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం కేంద్ర ప్రభుత్వం పిఎఫ్,ఆర్డిఏ నుండి ఆనా టి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మీ ఉద్యోగులను సిపిఎస్ లో ఉంచుతారా,లేదా పాత పెన్షన్ లోకి మారు తారా అంటూ ఏదో ఒకటి నిర్ణయించుకోవాలని సూచించగా,అప్పుడు ఉన్నటువంటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలం గాణ ఏర్పాటులో తమ వంతు కృషి చేసినటువంటి ఉద్యోగులను వారి సంక్షేమాన్ని దృష్టిలో ఉం చుకోకుండా,తన అంతటి తానుగా నిర్ణయం తీసుకొని ఆగస్టు 23 2014న జీవో నెంబర్ 28ని విడుదల చేసి, తెలంగాణ రాష్ట్ర ఉద్యోగులను మరొక్కసారి సిపిఎస్ విధానాన్ని ఎంచుకు న్నదని,ఈ విధంగా సిపిఎస్ విధానాన్ని రద్దు చేయడానికి దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వానికి రానటువంటి అవకాశం ఆనాటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి రాగా,ఉద్యోగుల గొంతుకోస్తు మళ్లీ సిపిఎస్ ని ఎంచుకోవడం జరిగిందని,ఈ చీకటి జీవోను వ్యతిరేకిస్తూ ప్రతి సంవత్సరం ఆగస్టు 23న చీకటి రోజుగా(బ్లాక్ డే) రాష్ట్రవ్యాప్తంగా నల్ల బ్యాడ్జీల ప్రదర్శనను,జీవో నెంబర్ 28 ప్రతులను దగ్ధం చేసేటువంటి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని వారు అన్నారు.ఈకార్యక్రమంలో లక్ష్మ పతి, బి. సదాశివ,ఎం.శ్రీధర్,హరి శంకర్,మనుగొండ రమేష్,నీలం రమే ష్,కొలువుల రాము,సిహెచ్ కృష్ణమూర్తి, సంధ్యారాణి, ప్రమీ ల,వి.రాముడు, వి.రాజు,ఏహెచ్ఎస్ బాయ్స్ ప్రిన్సిపల్ బాలు నాయక్,జి.బిక్షపతి,వెంకటేశ్వర్లు,పుష్పలీల, పాల్గొన్నారు

## సింగరేణిలో లాభాలు ప్రకటించి 40 శాతం ఇవ్వాలి

- ఏఐటీయూసీ బెల్లంపల్లి రీజియన్ అధ్యక్షుడు బోగే ఉపేందర్



**బెల్లంపల్లి, ఆగష్టు 23, (జనంసాక్షి):** సింగరేణి సంస్థకు వచ్చిన లాభాలను వెం టనే ప్రకటించి 40 శాతం కార్మికులకు చెల్లించాలని ఏఐటీయూసీ బెల్లంపల్లి రీజి యన్ అధ్యక్షుడు బోగే ఉపేందర్ డిమాండ్ చేశారు. శనివారం ఏఐటీ యూసీ ఆధ్వర్యంలో జీఎం కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బోగే ఉపేందర్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ బెల్లంపల్లి ఏరి యాలోని కైరుగూ డా ఓపెన్ కాస్ట్ నుంచి గోలేటి సిహెచ్పికి బొగ్గును రవాణా చేసే లారీ డ్రైవర్లు క్లీనర్ లు సింగరేణి సంస్థకు వేలకోట్ల రూపాయలు లాభాలు రావడం లోను, సింగరేణి సంస్థ అభివృద్ధి చెందడంలో కానీ ట్రాన్స్పోర్ట్ కార్మికులు అత్యం త కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. చాలి చాలని వేతనాలు తీసుకుంటూ గత అనేక సంవత్సరాల నుంచి పని చేస్తున్నా లాభాల వాటా ఇవ్వడం లేదన్నారు. గత సం వత్సరం సింగరేణి యాజమాన్యం లాభాల్లో వాటా కింద స్పెషల్ ఇన్సెంటివ్ గా రూ.5000/- చెల్లించిందని, ఇప్పుడు లాభాల్లో వాటా ప్రకటించి ఉద్యోగు లతో సమానంగా వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కోల్ ట్రాన్స్పోర్ట్ విభాగంలో పని చేస్తున్న కార్మికులకు ఈపీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. కార్మికు లం దరికీ ప్రతి నెల 10వ తేదీలోపు వేతనాలు చెల్లిం చాలన్నారు. కార్మికులం దరికీ హాస్పటల్ బుక్స్ ఇవ్వాలని, కనీస వేతనం రూ 26 వేల చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు తిరుపతి, అశోక్, స్వామి పాల్గొన్నారు.

## మేఘాలయలో డోనర్ ప్రాజెక్టుల పురోగతి భేష్

- కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరుపై కేంద్ర మంత్రి బండి సంజయ్ సమీక్ష



**హైదరాబాద్ ఆగస్టు 23, (జనంసాక్షి):** షిల్లా ంగ్లో ఐఐఎం, ఇంటిగ్రేటెడ్ కమాండ్ కం ట్రోల్ రూం, ఐటీ పార్క్ సందర్శన ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన డోనర్ (డెవలెప్ మెంట్ ఆఫ్ నార్త్ ఈస్టర్న్ రీజియన్) ప్రాజెక్టుల పురోగతి భేష్ అని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అభినందిం చారు. ముఖ్యంగా ఆకాంక్షిత జిల్లాలు, బ్లాక్లలో (ఆస్పిరేషన్ డిస్ట్రిక్ట్స్) కేంద్ర సంక్షేమ పథకాలు విజయవంతంగా ప్రజలకు అందిం చేందుకు అధికారులు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. మేఘాలయ పర్యటనలో భాగం గా కేంద్ర మంత్రి బండి సంజయ్ రాజ్ భవన్ లో గవర్నర్ విజయ్ కుమార్ తో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. అనంతరం షిల్లాంగ్లో పలు అభివృద్ధి కార్యక్రమాలపై సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ప్రధానంగా నార్త్ గారో హిల్స్ జిల్లాలో కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత కార్యక్రమాల పనితీ రుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షిం చారు. జిల్లాతోపాటు ఆకాంక్షిత బ్లాక్ గా ఎంపికైన ప్రాంతాల్లో కేంద్ర ప్రాయోజిత సంక్షేమ పథకాల అమలు తీరును కేంద్ర మంత్రి అడిగి తెలుసుకు న్నారు. నార్త్ గారో హిల్స్ జిల్లాలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై స్థానిక కలెక్టర్ కలెక్టర్ అభిషేక్ షైనీ వీడియో కాన్ఫ రెన్స్ ద్వారా మంత్రికి వివరించారు. మోదీ ప్రభుత్వం వచ్చాక కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పట్ల మేఘాలయ ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని పలువురు అధికారు లు కేంద్రమంత్రికి వివరించారు. పర్వత ప్రాంతాల్లో కూడా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను విజయవంతంగా ప్రజలకు అంది స్తున్న అధికారులను సంజయ్ కుమార్ ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
24 ఆగస్టు 2025

# హాస్టల్ స్టూడెంట్స్‌పై విషప్రయోగం



- భూపాలపల్లిలో దారుణం
- ఉపాధ్యాయుల మధ్య ఘర్షణే కారణం
- ఆసుపత్రి పాలైన 11 మంది స్టూడెంట్స్
- పరిస్థితిని సమీక్షించిన ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో దారుణం చోటుచేసుకుంది.. ఉపాధ్యాయుల మధ్య జరుగుతున్న వార్ హాస్టల్ పిల్లల ప్రాణాల మీదికి తీసుకొచ్చింది.. ఓ ఉపాధ్యాయుడు పురుగుల మందు త్రాగినీటి ట్యాంకులో కలపడంతో ఆ నీటిని త్రాగిన విద్యార్థులు అస్వస్థతకు గురై ఆసుపత్రి పాలైన అత్యంత దారుణమైన సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగింది. భూపాలపల్లి అర్బన్ బాలుర హాస్టల్ లో జరిగిన ఈ సంఘటన తెలుసుకొని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే లు శనివారం హుటాహుటిన స్థానిక వంద పడకల ఆసుపత్రిని, రెసిడెన్షియల్ హాస్టల్ ను సందర్శించి, పరిస్థితిని సమీక్షించారు.. పోలీసులు విచారణ చేపట్టారు.. హాస్టల్ లో సైన్స్ ఉపాధ్యాయుడు, స్థానిక ప్రిన్సిపాల్ మధ్య కొద్దిరోజులుగా వార్ నడుస్తుందని, ఇందులో భాగంగా సైన్స్ టీచర్ కుట్ర పన్ని ప్రిన్సిపాల్ ను బదనాం చేసేందుకు తాగునీటి ట్యాంకులో పురుగులమందు కలుపగా, ఆ నీటిని తాగిన 11మంది స్టూడెంట్స్ శుక్రవారం సాయంత్రం అస్వస్థతకు గురైనట్లు వెలుగులోకి వచ్చింది.

భూపాలపల్లి పట్టణంలోని సుభాష్ కాలనీలో గల అర్బన్ బాలుర రెసిడెన్షియల్ పాఠశాలలో అస్వస్థతకు గురైన 11మంది స్టూడెంట్స్ స్థానిక వంద పడకల ఆసుపత్రిలో చికిత్స పొందతూ కోలుకుంటున్నారు. హాస్టల్ లో 5నుండి 8వ తరగతి వరకు చదువుతున్న మొత్తం 30మంది విద్యార్థుల్లో దేవ రాంచరణ్, జాడి రాంచరణ్, పి శ్రావణ్, కీర్తి నాగచైతన్య, అజయ్, వీరమల్ల రాహుల్, పి.అరవింద్, బానోత్ లక్ష్మణ్, శివకుమార్, జే.మహేష్, మైన రిత్విక్, కీర్తి అజయ్ కుమార్ లు అస్వస్థతకు గురయ్యారు. వాంతులు ఎక్కువవడంతో ఉపాధ్యాయులు జిల్లా కేంద్రంలోని వంద పడకల ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం స్టూడెంట్స్ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

హాస్టల్ పిల్లలకు మంచి విద్యా బుద్ధులు నేర్పి, వారి భవిష్యత్ ను బంగారు బాటగా తీర్చిదిద్దాల్సిన ఉపాధ్యాయులు అమానుషానికి తెగబడ్డారు. హాస్టల్ పిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడారు. అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులు తాగే నీటిలో పురుగులమందు కలిపాడు. ఆ నీళ్లు త్రాగిన స్టూడెంట్స్ అస్వస్థతకు గురై ఆసుపత్రి పాలయ్యారు. అంతకు ముందు యాదృచ్ఛికంగా పిల్లలు కలుషిత నీళ్లు తాగడం తో అస్వస్థతకు గురయ్యారని అందరు భావించారు. కానీ దీని వెనుక ఒక ఉపాధ్యాయుడి కుట్ర కోణం ఉందని బయట పడడం స్థానికంగా సంచలనం రేపింది.

**హాస్టల్‌లో అసలేం జరిగిందంటే..?**

భూపాలపల్లి అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో అసలు ఏం జరిగిందోననే ఉత్కంఠ కొనసాగుతున్న నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, స్థానిక జిల్లా అధికారులు శనివారం హాస్టల్ ను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులు విస్తుపోయే నిజాలు బయటపెట్టారు. ఇదే పాఠశాలలో పని చేసే సైన్స్ టీచరే ఈ దుర్మార్గానికి పాల్పడినట్లు వెల్లడించారు. ఈ పాఠశాలలో పనిచేస్తున్న సైన్స్ టీచర్ గతంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ గా బాధ్యతలు నిర్వహించాడు. అయితే ఇటీవల పాఠశాలకు కొత్త ప్రిన్సిపాల్ రావడంతో ఇంచార్జి బాధ్యతల నుండి తప్పుకున్నాడు. అయితే సైన్స్ టీచర్, ప్రిన్సిపాల్ మధ్య సయోధ్య కుదరక తరుచూ ఘర్షణ పడుతున్నారు. వారిద్దరి మధ్య వార్ నడుస్తున్న క్రమంలో ప్రిన్సిపాల్ పై కుట్ర పెంచుకున్న సైన్స్ టీచర్, ఇప్పుడున్న ప్రిన్సిపల్ పై అపవాదు వచ్చేలా చేసి అతన్ని విధుల నుంచి తొలగించేందుకు వ్యూహరచన చేశాడు. ఈ వ్యూహం సక్సెస్ అయితే తనకు మళ్లీ ప్రిన్సిపాల్ బాధ్యతలు అప్పగించే అవకాశం ఉంటుందని భావించి పిల్లలు తాగే నీళ్లలో పురుగుల మందు కలిపాడు. విద్యార్థుల దుప్పట్లపై కూడా పురుగుల మందు చల్లాడు. ఆ తరువాత పిల్లలకు వాంతులు, విరేచనాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు. ఎవరికి అనుమానం రాకుండా సదరు ఉపాధ్యాయుడు కూడా అనుమానం రాకుండా ఉండేందుకు గాను పిల్లలతో పాటు తాను కూడా ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతుండడం స్థానికంగా ఆశ్చర్యకరనీయాంశమైంది. క్షేత్ర స్థాయిలో పరిశీలించిన ఎమ్మెల్యే, జిల్లా అధికారులు బాధ్యులపై తగు చర్యలు చేపట్టేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు.



## హాస్టల్ పిల్లలపై ప్రయోగాలు చేస్తే కఠిన చర్యలు

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**

విభేదాలతో పిల్లల మీద ప్రయోగాలు చేస్తే కఠిన చర్యలతో పాటు పోలీస్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు హెచ్చరించారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో కలుషిత నీరు త్రాగి 11 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే శనివారం పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. ఘటనపై విద్యార్థులను జరిగిన విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాలలో జరుగుతున్న అనేక విషయాలను వెల్లడించారు. పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు రాజేందర్ మంచినీటిలో పురుగుల మందు కలపడంతో ఆ నీటిని త్రాగి అస్వస్థతకు గురికావడం జరిగిందని తెలిపారు. ఉపాధ్యాయులు తమను నానా రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఇష్టం వచ్చినట్లు కొడుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో ముగ్గురు ఉపాధ్యాయుల మధ్య తరచూ జరుగుతున్న గొడవలే దీనికి కారణమని తెలిపారు. పాఠశాల సైన్స్ టీచర్ రాజేందర్ మంచినీటి ట్యాంకులో పురుగుల మందు కలిపి అనుమానం రాకుండా చేయడం జరిగిందని, అనంతరం దాన్ని విద్యార్థుల దుప్పట్లపై చల్లాడని తెలిపారు. చూసిన విద్యార్థులను బెదిరించి ఈ విషయం బయటికి చెప్తే కొడతానని హెచ్చరించాడని తెలిపారు. రాజేందర్ ఎవరికి అనుమానం రాకుండా అస్వస్థత గురైన విద్యార్థులతో పాటు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో చేరి వైద్య సేవలు పొందుతున్నాడని తెలిపారు. సంబంధిత ఉపాధ్యాయులను,

## ప్రధాని మోడీపై తేజస్వీ
# అభ్యంతరకర పోస్ట్

- మహారాష్ట్ర, యూపిల్లో కేసులు నమోదు

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 23 (జనంసాక్షి) :** బీహార్ మాజీ ఉపముఖ్యమంత్రి తేజస్వి యాదవ్‌పై మహారాష్ట్రలోని గడ్చిరోలీ జిల్లాలో కేసు నమోదైంది. ప్రధాని మోదీపై సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టు పెట్టారంటూ స్థానిక ఎమ్మెల్యే ఫిర్యాదు చేయడంతో పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. గడ్చిరోలీ ఎమ్మెల్యే మిలింద్ నరోటే ఫిర్యాదు చేసినట్టు– సీనియర్ పోలీసు అధికారి ఒకరు పేర్కొన్నారు. ప్రధాని బిహార్ పర్యటన నేపథ్యంలో తేజస్వి యాదవ్ అభ్యంతరకర పోస్టు పెట్టారని నరోటే ఫిర్యాదు చేసినట్టు– తెలిపారు. ఎమ్మెల్యే నరోటే ఫిర్యాదు మేరకు పోలీసులు తేజస్వి యాదవ్‌పై భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ల మేరకు వర్గాల మధ్య శత్రుత్వాన్ని రెచ్చగొట్టడం, పరువుకు భంగం కలిగించడం, శాంతికి విఘాతం కలిగించే ఉద్దేశంతో అవమానించడం కింద కేసు నమోదు చేశారు. ఇదిలా ఉంటే యూపీలో కూడా తేజస్విపై కేసు నమోదైంది. షాజహాన్‌పూర్ బీజేపీ మెట్రోపాలిటన్ అధ్యక్షురాలు శిల్పి గుప్తా ఫిర్యాదు మేరకు ఆయనపై బజార్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. సోషల్ మీడియాలో తేజస్వి అభ్యంతరకర పోస్టు పెట్టారని శిల్పి గుప్తా తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇక బిహార్ పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ.. ఆర్జేడీ, కాంగ్రెస్‌ల పాలనపై మండిపడ్డారు. వారి పాలనను చీకటి యుగంగా అభివర్ణించారు. విద్య, ఉపాధి లేక ఎన్నో తరాలు ఉన్న ఊరిని వదులుకొని పొరుగు ప్రాంతాలకు వలసపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిహార్‌ను ఆర్జేడీ కేవలం తన ఓటు– బ్యాంకుగా మార్చుకుందని మండిపడ్డారు యావత్ రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టారని ప్రధాని అన్నారు. ప్రధాని ఆరోపణలపై తేజస్వి ప్రతి విమర్శలు చేశారు. గయాలో ప్రధాని అసత్యాలు పలికారని అన్నారు. ప్రజలు మాత్రం వీటిని నమ్మరని తేల్చి చెప్పారు. ఎన్డీఏ ప్రభుత్వ పాలన వివరాలను కూడా చెప్పాలని సవాలు విసిరారు.

## ఖజానా కేసులో మరో ఇద్దరి అరెస్ట్

**హైదరాబాద్, ఆగస్ట్23 (జనంసాక్షి) :** చందానగర్‌లోని ఖజానా జ్యువెలరీ దోపిడీ కేసులో మరో ఇద్దరు నిందితులను సైబరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. ప్రిన్స్‌కుమార్ భారతి, రోహిత్‌కుమార్ రజాక్‌లను గుజరాత్‌లో అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 900 గ్రాముల వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. ఖజానా జ్యువెల్లర్స్ డిప్యూటీ– మేనేజర్‌పై కాల్పులు జరిపింది రోహిత్‌కుమార్ రజాక్‌గా గుర్తించారు. ఈ ఇద్దరితో కలిపి ఈ కేసులో ఇప్పటివరకు ఆరుగురిని పోలీసులు అరెస్టు చేశారు. పరారీలో ఉన్న మరో ముగ్గురి కోసం ముమ్మరంగా గాలిస్తున్నట్లు– తెలిపారు.

# స్పీకర్ నోటీసులపై సర్వత్రా ఉత్కంఠ

- ఏం జరుగుతుందో అని రాజకీయంగా చర్చ
- ఉప ఎన్నికలపై ఆశ పెట్టుకున్న బిఆర్ఎస్



**హైదరాబాద్, ఆగస్ట్ 23 (జనంసాక్షి) :** సుప్రీంకోర్టు తీర్పును గౌరవించి బీఆర్ఎస్ ఫిర్యాదులపై విచారణ చేపట్టాలని స్పీకర్ నిర్ణయించుకున్న క్రమంలో ఏం జరగబోతుందన్న చర్చ సాగుతోంది. స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారని అంతా ఉత్కంఠగా చూస్తున్నారు. ముఖ్యంగా విపక్ష బిఆర్ఎస్ ఈ విషయంలో ఆసక్తిగా ఉంది. ఎలాంటి నిర్ణయం రాబోతందున్నది ఇప్పుడు ఆసక్తిగా మారింది. ఉప ఎన్నికలు రావఆలని కూడా బిఆర్ఎస్ కోరుకుంటోంది. సుప్రీం తీర్పు ఆధారంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఐదుగురు ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేశారు. అయితే మిగిలిన మరో ఐదుగురికి కూడా త్వరలో నోటీసులు జారీ అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఫిరాయింపుల కేసు విచారణకు సంబంధించి నిర్దేశిత సమయాన్ని ఆ నోటీసుల్లో పేర్కొనలేదని సమాచారం. ఈ నేపథ్యంలో సుప్రీం కోర్టు నిర్దేశిరచిన గడువు లోపల పది మంది ఎమ్మెల్యేలపై విచారణ పూర్తి చేసి స్పీకర్ ప్రసాద్‌కుమార్ నిర్ణయం ప్రకటిస్తారా..? లేక పెండింగ్‌లో పెడతారా..? అన్నది చర్చనీయాంశంగా మారింది. మరోవైపు, ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటు–న్న పలువురు ఎమ్మెల్యేలు తాము బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నామంటూ పలు సందర్భాల్లో ప్రకటించారు. శాసనసభ రికార్డుల్లోనూ పది మంది ఎమ్మెల్యేలూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలుగానే ఉన్నారు. సుప్రీంకోర్టు గడువు ముగిసేలోపు స్పీకర్ ఏ నిర్ణయం తీసుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నోటీసులు జారీ చేశారు. బీఆర్ఎస్‌లో గెలిచి కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేల్లో ఐదుగురికి శుక్రవారం నోటీసులు పంపించారు. వీరి విచారణ ముగిసిన తర్వాత మరికొందరికి నోటీసులు ఇచ్చే అవకాశం ఉన్నది. వచ్చే వారం నుంచి వీరి విచారణ ప్రారంభమయ్యే అవకాశం ఉన్నది. బీఆర్ఎస్ కు చెందిన 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారని, ఫిరాయింపు నిరోధక చట్టం కింద వారిని అనర్హులుగా ప్రకటించాలని దాఖలైన కేసులో 3 నెలల్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని గత నెల 31న సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో దానిపై అడ్వొకేట్ జనరల్, సీనియర్ న్యాయవాదులతో స్పీకర్ చర్చించారని సమాచారం. ఆ తర్వాతే ఆ ఎమ్మెల్యేలకు నోటీసులు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. పార్టీ ఫిరాయించిన కడియం శ్రీహరి, దానం నాగేందర్, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, సంజయ్‌కుమార్, తెల్లం వెంకట్రావు, అరెకపూడి గాంధీ, కాలె యాదయ్య, ప్రకాశ్‌గౌడ్, కృష్ణమోహన్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డిలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ కోరింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు వారందరికీ నోటీసులు ఇచ్చి, వివరణ తీసుకొన్న తర్వాత స్పీకర్ తుది నిర్ణయం తీసుకొనే అవకాశం ఉంది. స్పీకర్ నోటీసులతో ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఏం చేస్తారనే అంశంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొన్నది. కాగా, తనకు నోటీసులు అందాయని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు.

# 5 లక్షలతో పేదల ఇంటి నిర్మాణం అసాధ్యం

- కనీసం 12 లక్షలకు పథకం పెంచాలి
- మంత్రి పొంగులేటితో ఈటెల రాజేందర్ భేటీ
- మల్కాజిగిరి సమస్యలపై చర్చ



**హైదరాబాద్, ఆగస్ట్23 (జనంసాక్షి) :** బిజెపి ఎంపిలు అయినప్పటికీ.. రాష్ట్ర అభివృద్ధి కోసం అవసరమైన అనుమతులు, నిధులు ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతున్నామని మల్కాజ్‌గిరి ఎంపి ఈటెల రాజేందర్‌అన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు విషయంలో ఆయన శనివారం సచివాలయంలో గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణకు కేంద్రం నుంచి ఎక్కువగా నిధులు రావాలని తాము కోరుకుంటామన అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో తమను సంప్రదించలేదని పేర్కొన్నారు. తమ దృష్టికి వచ్చిన కొందరు పేదల జాబితాను మంత్రికి అందించామని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పథకం కింద ఇంటి నిర్మాణం రూ.5 లక్షలతో పూర్తి కావడం లేదని, కనీసం రూ.12 లక్షలు ఇవ్వాలని కోరారు. నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించకపోవడంతో వాటిలో దొంగలు పడుతున్నారని అన్నారు. జవహర్‌నగర్‌లో మాజీ సైనికోద్యోగులకు సంబంధించిన భూముల్లో 30 ఏళ్ల క్రితం నిర్మించిన ఇళ్లను కూల్చడం సరికాదని ఈటెల స్పష్టం చేశారు. మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు, సమస్యలను పరిష్కరించడానికి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తాజాగా రాష్ట్ర మంత్రితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సెక్రటేరియట్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసిన ఆయన సమస్యలపై వివరణాత్మక చర్చ నిర్వహించారు. మల్కాజిగిరి ఎంపీ పరిధిలో పేదలకు కేటాయించాల్సిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో సమస్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. గతంలో తప్పిపోయిన పేదల జాబితాను మంత్రి పొంగులేటికి అందించినప్పటికీ, ఇప్పటివరకు కేటాయింపులు సక్రమంగా జరిగేవి లేవని, అలాటెమంట్ పక్రియ పూర్తి కాకపోవడంతో భూములు దొంగల పుటకు చేరుతున్నాయని చెప్పారు. అలాగే, ఐదు లక్షల రూపాయలతో పేదవాడు ఇల్లు కట్టే పరిస్థితి కుదరదని, నిజానికి కనీసం 12 లక్షలుగా ఖర్చు ఉంటు–ందని ఈటల రాజేందర్ వివరించారు. జవహర్ నగర్‌లో ఉన్న భూములు ప్రభుత్వానికి సంబంధం లేకుండా, మాజీ డిఫెన్స్ అధికారులకు కేటాయించబడినందుకు విమర్శలు వ్యక్తం చేశారు. 30 ఏళ్లుగా ఉన్న ఇండ్లను కూల్చడం కరెక్ట్ కాదని, 60–80 గజాల భూముల్లో ఇళ్ళు నిర్మించినవారు కటిక పేదలే కాక ధనవంతులైనవారే కాదని అన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబును కలిసే అవకాశం లేకపోవడంతో ఉఈ సమావేశం ఏర్పాటు– చేయలేకపోవడంపై బాధ వ్యక్తం చేశారు. ఇళ్ల నిర్మాణానికి కేంద్రం నేరుగా సహకరించకపోవడం, అవసరమైతే కేంద్రంతో చర్చలు చేస్తామనే వైపు ఆయన వెల్లడించారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వ్యవహారాల్లో నియమాలు, బాధ్యతలపై కూడా ఈటల రాజేందర్ స్పష్టత ఇచ్చారు. ఈటల రాజేందర్ ఉప రాష్ట్రపతి అభ్యర్థి కోసం పార్టీలు ఓట్ల కోసం అభ్యర్థన చేయాలని సూచించారు. ఈ భేటీ–, మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని పేదల ఇళ్ల సమస్యను పరిష్కరించడానికి కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు సరైన చర్యలు తీసుకునే దిశగా ముందడుగు కాగలదనే దృక్పథాన్ని ప్రసారం చేస్తుంది.

# యూరియా కోసం రైతుల అగచాట్లు

- క్యూలైన్లలో పడుతున్న తిప్పలు
- పాలమూరులో సొమ్మసిల్లిన రైతు



**హైదరాబాద్, ఆగస్ట్23 (జనంసాక్షి) :** దుక్కి దున్నినప్పటి నుంచి పంట ఇంటికొచ్చేంత వరకు రైతన్నల పరిస్థితి మరింత దారుణంగా మారుతుంది. ప్రకృతి సహకరిస్తే ప్రభుత్వం సహకరించకపోవడం పట్ల అన్నదాతలు అనేక అవస్థలు పడుతున్నారు. రైతులు పంటను కాపాడుకునేందుకు అవసరమయ్యే ఎరువులకోసం పడిగాపులు కాస్తున్నారు. పలు జిల్లాల్లో రైతులు నానా యాతన పడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందుబాటులో ఉంచకపోవడంతో అనుక్షణం ఎరువుల రాక కోసం పడిగాపులు కాస్తున్నారు. ముఖ్యంగా యూరియా ఎరువుల కోసం రైతులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పంపిణీ కేంద్రాల వద్ద నిద్రాహారాలు మాని క్యూలైన్లో రోజంతా నిలబడుతున్నారు. అయినా యూరియా దొరుకుతుందన్న నమ్మకం రైతులకు కలగడం లేదు. మహిళా రైతుల సైతం పనులన్నీ మానుకొని యూరియా కోసం గంటల తరబడి వేచి చూడడం కాంగ్రెస్ ప్రభుత్వంలోనే చూస్తున్నామని వాపోతున్నారు. ఇకపోతే యూరియాపై కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం రైతుల ప్రాణాల మీదకు తెస్తున్నది. రాత్రనక, పొద్దనక యూరియా సోకం ఆగ్రో సెంటర్ల వద్ద యూరియా కోసం పడిగాపులు కాస్తున్న అన్నదాతలు అనారోగ్యానికి గురవుతున్నారు. శనివారం ఉదయం మహబూబ్‌నగర్ పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో ఉన్న జిల్లా సహకార మార్కెటింగ్ సంఘం వద్దకు యూరియా కోసం పెద్ద సంఖ్యలో రైతులు తరలివచ్చారు. ఈ క్రమంలో ఓ రైతుకు ఫిట్స్ రావడంతో పడిపోయారు. ఆ సమయంలో అక్కడే ఉన్న మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. స్వయంగా ఆ రైతును అంబులోకి ఎక్కించారు.

# ఆదాయం తగ్గి..అప్పులు పెరిగాయి

- ఆందోళన కలిగిస్తున్న కాగ్ నివేదికలు
- ఎక్స్ వేదికగా ఆర్థిక పరిస్థితిపై జగన్ విమర్శలు

**అమరావతి, ఆగస్ట్23 (జనంసాక్షి) :** ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితిపై సోషల్ మీడియా వేదికగా మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఎక్స్ లో స్పందించిన ఆయన.. ఆదాయాలు తగ్గిపోయి, అప్పులు పెరగటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.. కాగ్ నివేదికలపై ఎక్స్ లో ట్వీట్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాలు భారీగా తగ్గి, అప్పులు పెరిగి పోతున్నాయి.. కూటమి ప్రభుత్వ విధానాలతోనే ఈ పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు.. ఆదాయాలు తగ్గి, అప్పులు పెరిగిపోతున్న ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం పునరాలోచన చేయాలని హితవు చెప్పారు.. అన్ని స్థాయిల్లో పెరిగిన అవినీతిని అరికట్టాలని సూచించారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కాగ్ నివేదికలు ఆందోళన కలిగిస్తున్నాయి. 2019–24 మధ్య మా ప్రభుత్వంపై టీ–డీపీ, జనసేన పార్టీలు పదేపదే అబద్ధాలు చెప్పాయి. రాష్ట్రంలో ఆదాయ వృద్ధి తగ్గిందనీ, అభివృద్ధి అనేదే లేదని తప్పుడు ప్రచారం చేశాయి. తాము అధికారంలోకి వస్తే సంపద సృష్టిస్తామంటూ కూటమి నేతలు నమ్మబలికారు. కానీ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ఆదాయాలు భారీగా తగ్గాయని పేర్కొన్నారు జగన్.. 2024–25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వ సొంత ఆదాయాలు కేవలం 3.08 శాతం మాత్రమే పెరిగాయని తెలిపారు జగన్.. కేంద్ర ప్రభుత్వ ఆదాయాల వృద్ధి 12.04 శాతం పెరగగా, ఏపీ ఆదాయం భారీగా తగ్గిపోయిందన్న ఆయన. కూటమి ప్రభుత్వం చెప్పినట్టు నిజంగానే ఏపీ ఆర్థిక వృద్ధి 12.02 శాతం ఉంటే, మరి ఆదాయం పెరుగుదల 3.08 శాతం దగ్గరే ఎందుకు ఆగిపోయింది? అని ప్రశ్నించారు.. గతేడాదితో పోల్చితే ఈఏడాది కొంత ఆశాజనకంగా ఉంటుందనుకుంటే మొదటి నాలుగు నెలల్లో కూడా అదే పరిస్థితి నెలకొంన్న ఆయన.. ప్రజల్లో కొనుగోలు శక్తి కూడా బాగా తగ్గిపోయిందన్నారు.. కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఆదాయాల వృద్ధి పది శాతం ఉండాల్సి ఉండగా, కేవలం 2.39 శాతం మాత్రమే ఉంది. మా హయాంలో అన్ని రకాల అప్పులు కలిపి రూ.3,32,671 కోట్లు– మాత్రమే.. కానీ, టీ–డీపీ కూటమి ప్రభుత్వం ఈ 14 నెలల్లోనే ఏకంగా రూ. 1,86,361 కోట్లు– అప్పు చేసింది.. అంటే మా ఐదేళ్ల హయాంలో చేసిన అప్పుల్లో ఇప్పటికే 56 శాతం చేశారని పేర్కొన్నారు..

# నిత్యపెళ్లి కొడుకు ఆ కానిస్టేబుల్!

- వరుసగా ఐదు పెళ్లిళ్లు చేసుకున్న ఘనుడు
- ఓ బాలిక ఉండడంతో బయటపడ్డ వ్యవహారం
- పోక్సో చట్టం కింద అరెస్ట్ చేసిన పోలీసులు



**సూర్యాపేట, ఆగస్ట్ 23 (జనంసాక్షి) :** సూర్యాపేట జిల్లాలో నిత్య పెళ్లికొడుకుగా చలామణి అవుతున్న కానిస్టేబుల్ కృష్ణంరాజుపై సూర్యాపేట గ్రామీణ పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. నడిగూడెం పీఎస్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న అతడు వరుసగా నాలుగు పెళ్లిళ్లు చేసుకున్నాడని, అందులో మూడో వివాహం ఏడాది క్రితం సూర్యాపేట మండలానికి చెందిన పదోతరగతి బాలికతో జరిగినట్లు– ఇటీ–వల వెలుగు చూసింది. ఈ విషయంపై జిల్లా ఎస్పీ నరసింహ స్పందించి వారం రోజుల క్రితం కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేశారు. అతడి వృత్తి కానిస్టేబుల్ కానీ, మరోవైపు అతడో నిత్య పెళ్లి కొడుకు. ఓ మైనర్ అమ్మాయితో పాటు– నలుగురిని పెళ్లి చేసుకున్న అతను మరో పెళ్లికి సిద్ధమయ్యాడు. దీంతో అతనిపై పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. సూర్యాపేట జిల్లాలోని నడిగూడెం పోలీసు స్టేషన్‌లో పని చేస్తున్న కానిస్టేబుల్ కృష్ణంరాజు (40)ని ఇటీవల సస్పెండ్ చేశారు. ఇప్పటివరకూ అతను ముగ్గురు మహిళలుతో పాటు బాలికను కూడా వివాహం చేసుకున్నాడని.. ఐదో పెళ్లికి సిద్ధమయ్యాడని పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు నమోదైంది. పదో తరగతి చదువుతున్న మైనర్ బాలికను పెళ్లి చేసుకున్నట్లు– విచారణలో తేలింది. దీన్ని తీవ్రంగా పరిగణించిన జిల్లా ఎస్పి నరసింహ వెంటనే కృష్ణంరాజుపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేయాలని పోలీసులను ఆదేశించారు. మైనర్‌ను వివాహం చేసుకున్న ఘటనపై శాఖాపరమైన విచారణకు ఆదేశించారు. కానిస్టేబుల్ వివాహం చేసుకున్న బాలిక వయసు 13ఏళ్లు కావడంతో ఆమె తల్లి నుంచి ఫిర్యాదు తీసుకుని పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు– గ్రామీణ ఎస్సై బాలునాయక్ తెలిపారు. చివ్వెంల మండలానికి చెందిన కృష్ణంరాజు గతంలో తిరుమలగిరి పోలీస్ స్టేషన్‌లో పనిచేసిన సమయంలో ఇసుక వ్యాపారుల నుంచి డబ్బులు వసూలు చేసినట్టు– ఆరోపణలు రావడంతో సస్పెండ్ అయ్యారు. ఆ తర్వాత నడిగూడెం ఠాణాలో నియమించగా ప్రస్తుతం సూర్యాపేట కలెక్టరేట్‌లో డిప్యుటేషన్‌పై విధులు నిర్వహిస్తున్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370